RNI No. APTEL/2008/23088
# తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :122 ఆదివారం , ఆగష్టు 17, 2025, పేజీలు -20 వెల :5/-

## ఉద్యమకారులనుకనే వాళ్లకు
# వేలకోట్లు ఎక్కడివి?



అందెశ్రీ హసిత భాష్పాలు పుస్తకావిష్కరణలో సిఎం రేవంత్

-అసలైన ఉద్యమకారులు తాము ఉద్యమకారులమని చెప్పుకోలే
-కొందరు గాలి ప్రణాళికలతో దేశాన్ని ఏలాలని చూశారు
-వ్యక్తిగత కక్షలకోసం రాజకీయాలు వాడుకునే స్థాయిలో లేను

హైదరాబాద్,ఆగస్టు16:
తెలంగాణ ఉద్యమంలో ఆనాటి నుంచినేటి వరకు ...అసలైన ఉద్యమకారులు ఎవరు కూడా తాము ఉద్యమకారుణ్ణి అని చెప్పుకోలేదని, కొద్ది మంది ఉద్యమకారులని చెప్పుకునే వాళ్లకి టీవీలు, పేపర్లు, వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో తనకు అర్థం కావడం లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొందరు గాలికి అనుకూలంగా ప్రణాళికలు వేసుకుని, దేశానికి నాయకత్వం వహించాలనే దురాశతో తెలంగాణ పేరు, పేగు బంధాన్ని తెంచుకున్నారని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి అన్నారు. తాను ఎవరిని కూడా శత్రువుగా చూడనని, తాను శత్రువుగా చూడాలంటే వాళ్లకు స్థాయి ఉండాలని అన్నారు. 2040 వరకు క్రియాశీలక రాజకీయాల్లో ఉంటానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రముఖ కవి అందెశ్రీ రచించిన హసిత భాష్పాలు పుస్తకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సమాజం కవులకు, పోరాటానికి స్ఫూర్తినిచ్చిన గడ్డ అని అన్నారు. ఉద్యమంలో ప్రజలకు స్ఫూర్తిగా గూడ అంజన్న, దాశరథి, కాళోజీ, అందెశ్రీ, గద్దర్, గోరెటి వెంకన్న లాంటి కవులు నిలిచారని గుర్తు చేశారు. 2లో

## భారీ వర్షాల నేపథ్యంలో
# అప్రమత్తం కండి

-వాగులు వంకలు పొంగే ప్రమాదం ఉంది
-కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారం సేకరించాలి
-సహాయ బృందాలతో సమన్వయం చేసుకోవాలి
-అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశం

హైదరాబాద్,ఆగస్టు16:
భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. 2లో



# కాళేశ్వర..మేడిగడ్డను కూల్చే కుట్రలు

-కేసు నమోదయినా ఎందుకు పురోగతి లేదు
-సిబిఐ విచారణ జరిపిస్తే నిజాలు వెల్లడవుతాయి
-బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్

హైదరాబాద్,ఆగస్టు16:
కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపయోగంగా పెట్టిందని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. కావాలనే అక్కడ రిపేర్లు చేయకుండా, నీటిని ఎత్తిపోయకుండా పడావుపెట్టారని అన్నారు. మేడిగడ్డ ఆనకట్ట వద్ద శబ్దాలు వినిపించాయని ఏఈఈ రవికాంత్ ఫిర్యాదు చేశారని, అక్టోబర్ 2023, 21న సాయంత్రం 6.30 గంటలకు మహదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైందని గుర్తు చేశారు. అసాంఘిక శక్తులు ఉన్నాయని ఏఈఈ ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు- చెప్పారు. అయినప్పటికీ.. ఈ కేసు విచారణపై ఎలాంటి పురోగతి లేదన్నారు. పేలుళ్లు జరిగిన ప్రాంతాన్ని సీజ్ చేసి, - మిగతా2లో

## పాక్ వరద మృతులు
# 321కి చేరిక

లాహోర్,ఆగస్ట్16:
పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌ల్లోని పలు ప్రాంతాల్లో వరదలకు మృతి చెందిన వారి సంఖ్య 321కు చేరుకుంది. ఈ విషయాన్నిఅక్కడి అధికారులు వెల్లడించారు. గల్లంతయిన వారి కోసం గాలిస్తున్నారు. గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆకస్మిక వరదల కారణంగా రెండు రోజుల్లోనే 321 మంది మరణించినట్లు- అధికారులు వెల్లడించారు. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోనే 307 మంది చనిపోయినట్లు- - మిగతా2లో

# చందానగర్ ఖజానా దోపిడీని ఛేదించిన పోలీసులు 2లో

నిందితులను అదుపులోకి తీసుకుని సొత్తు స్వాధీనం
నిందితులను అదుపులోకి తీసుకొని
వారి నుంచి నాటు తుపాకులు,
బులెట్లు- స్వాధీనం చేసుకున్నారు



## రజనీకి చంద్రబాబు, మోడీల
# అభినందనలు

-కృతజ్ఞతలు తెలిపిన తలైవా రజనీ కాంత్

చెన్నై,ఆగస్ట్16:
ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ధన్యవాదాలు తెలిపారు. తలైవా ఇండస్ట్రీక్రి వచ్చి 50 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా రెండు రోజుల నుంచి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కూడా ఆయనకు అభినందనలు తెలిపారు. - మిగతా2లో

# పోలవరంను కూలవరం అనగలరా?

బిజెపి, కాంగ్రెస్‌ల తీరుపై మండిపడ్డ కెటిఆర్

అక్కడో నీతి..ఇక్కడో నీతా
కాళేశ్వరంను ఎందుకు రిపేర్ చేయరు



హైదరాబాద్,ఆగస్ట్15:
కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా? అని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పలు ప్రశ్నలు సంధించారు. ఎన్నికల వేళ అనుమానాస్పదంగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లపై విమర్శలు చేస్తున్నారు. 24 గంటల్లో భాజపా నేతలు ఎన్డీఎస్‌ఏను దించి భారత రాష్ట్ర సమితిపై బురదజల్లారు. కొట్టుకుపోయిన పోలవరం కాఫర్ డ్యామ్‌పై భాజపా నేతలు మౌనంగా ఉన్నారు. పోలవరం కాఫర్ డ్యామ్ రెండోసారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్‌ఏకు కనిపించట్లేదా అని ప్రశ్నించారు. మేడిగడ్డలో 2 పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్, భాజపా నేతలకు పోలవరాన్ని కూలవరం అనే ధైర్యం ఉందా అని కేటీఆర్ ప్రశ్నంచారు.జాతీయ హోదా ఇచ్చి మరీ.. సాక్షాత్తూ ఎన్డీఏ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం కాఫర్ డ్యామ్, రెండో సారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్‌ఏకు కనిపించడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరంలోని మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని కారుకూతలు కూసిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు 'పోలవరంను.. కూలవరం' అనే దమ్ము ధైర్యం ఉందా..? అని అడిగారు.తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా..? అని ప్రశ్నించారు. - మిగతా2లో

## రాహుల్ విమర్శలకు
# స్పందించనున్న ఇసి

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించే ఛాన్స్




న్యూఢిల్లీ,ఆగస్ట్16:
రాహుల్ విమర్శలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్దం అవుతోంది. కర్ణాటక, బిహార్ సహా దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష నేతలు ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విమర్శలకు చెక్ పెట్టేందుకు ఈసీ సిద్ధమైనట్లు- తెలుస్తోంది. ఓట్ల చోరీ ఆరోపణల వేళ.. ఆదివారం సమావేశం నిర్వహించనున్నట్లు- సమాచారం. బిహార్‌లో రాహుల్ గాంధీ 'ఓటు- అధికార యాత్ర'ను ప్రారంభించనున్న రోజే ఈ సమావేశం ఏర్పాటుకు ముందుకు రావడం గమనార్హం. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే సమయంలో తప్ప.. ఇతర అంశాలపై ఎన్నికల సంఘం అధికారికంగా విలేకరుల సమావేశం నిర్వహించడం చాలా అరుదు. ఆదివారం నిర్వహించనున్న మీడియా సమావేశం వెనుక అసలు కారణాన్ని వెల్లడించనప్పటికీ.. 2లో

# వర్ష నష్టాలు జరక్కుండా చూడండి



-కల్వర్టుల, కాజ్‌వేల వద్ద అప్రమత్తం
-ఆర్ అండ్ బి అధికారులకు సూచన
-అధికారులతో సమీక్షించిన మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,ఆగస్టు16:
తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆర్‌అండ్‌బీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించారు. అధిక వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, వంతెనల వివరాలపై ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. వరద ప్రవాహాలకు రాష్ట్ర వ్యాప్తంగా 454 చోట్ల ఆర్ అండ్ బీ రోడ్లు దెబ్బతిన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. 629 కిలో మీటర్ల రోడ్డు దెబ్బతిన్నట్లు- అధికారులు నివేదిక ఇచ్చినట్లు- చెప్పారు. రోడ్ల మరమ్మత్తులపై పనులు ప్రారంభించినట్లు- పేర్కొన్నారు. గత ప్రభుత్వం వేసిన నాణ్యతా రహిత రోడ్ల వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయని ఆరోపించారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన రోడ్ల డ్యామేజీపై అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. - మిగతా2లో



సమీక్షా సమావేశంలో మంత్రులు పొన్నం, తుమ్మల

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి 2లో

హైదరాబాద్,ఆగస్టు16:
జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని, అందుకు తగిన విధంగా పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అభ్యర్థి ముఖ్యం కాదని, అది పార్టీ చూసుకుంటుందని అన్నారు. మనమంతా ఐక్యంగా పోరాడి కాంగ్రెస్ సత్తా చాటాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.

# సెలవులతో శ్రీశైలంలో భక్తుల రద్దీ

భారీగా తరలి వచ్చిన భక్తులు 2లో



# తెలంగాణకు భారీ వర్షసూచన

-వర్షలతో పొంగిపొర్లుతున్న వాగులు వంకలు
-ఆదిలాబాద్ జిల్లాలో దంచికొడుతున్న వానలు
-సింగూరు గేట్లు ఎత్తడంతో మూసుకున్న వనదుర్గామాత ఆలయం 2లో

## శ్రీరాం సాగర్‌కు భారీగా వరదనీరు

జలకళ సంతరించుకున్న ప్రాజెక్ట్



నిజామాబాద్,ఆగస్ట్16:
ఉత్తర తెలంగాణ వరప్రదాయనిగా పేరుగాంచిన శ్రీ రామసాగర్ ప్రాజెక్టు కు భారీగా వరదనీరు చేరుతోంది. ఎగువన గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మహారాష్ట్ర బాబ్లీ, విష్ణుపురి, మాలేగావ్ ప్రాజెక్టుల నుండి ఎస్సారెస్పీ ప్రాజెక్టులోకి 89,466 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. 2లో

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం కండి

-మొదటి పేజీ తరువాయి

నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపడతారని సీఎం తెలిపారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు- ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సీఎం ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని.... పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు- చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటు-వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటు-లో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం,పశునష్టం చోటుచేసు కోకుండా జాగ్రత్తలు వహించాలని సీఎం తెలిపారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## పాక్ వరద మృతులు 321కి చేరిక

-మొదటి పేజీ తరువాయి

ఆ రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం పేర్కొంది. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని లోయర్ దిర్, బజౌర్, అబోటాబాద్, జబ్రారీతో సహా పలు ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో భారీ విధ్వంసం చోటు-చేసుకుంది. వరదల కారణంగా పదుల సంఖ్యలో భవనాలు, పాఠశాలలు దెబ్బతిన్నాయి. పలు వంతెనలు కూడా కొట్టు-కుపోయాయి. అనేక రహదారులు జలదిగ్బంధమయ్యాయి. వరదల్లో అనేక మంది గల్లంతైనట్లు- అధికారులు వెల్లడించారు. వీరికోసం ముమ్మర గాలింపు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికి తీసేందుకు దాదాపు 2వేల మందితో ఆపరేషన్ కొనసాగుతున్నట్లు- అధికారులు వెల్లడించారు. మరోవైపు పాక్‌లోని మరిన్ని ప్రాంతాలకు భారీ వర్ష ముప్పు ఉన్నట్లు- స్థానిక వాతావరణ విభాగం హెచ్చరికలు జారీ చేసింది.

## చందానగర్ ఖజానా దోపిడీని ఛేదించిన పోలీసులు

హైదరాబాద్,ఆగస్ట్16:

హైదరాబాద్ చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీ దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. ప్రత్యేకబృందాలు నిఘా పెట్టి వారిని పట్టుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకొని వారి నుంచి నాటు తుపాకులు, బులెట్లు- స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను మాదాపూర్ డీసీపీ వినీత్ మీడియాకు వెల్లడించారు. నిందితులు ఖజానా జ్యువెలరీ వద్ద 20 రోజులు రెక్కీ నిర్వహించినట్లు- తెలిపారు. దోపిడీకి మొత్తం ఏడుగురు వ్యక్తులు వచ్చినట్లు- పేర్కొన్నారు. బైకులపై వచ్చి దోపిడీ చేసి, మళ్లీ బైకులపైనే పరారయ్యారు. నకిలీ నంబర్ ప్లేట్లతో వచ్చి చోరీకి పాల్పడి.. ఆ తర్వాత వాటిని మార్చుకున్నారు. నగర శివారులో, భద్రతాసిబ్బంది ఎక్కువగా లేని దుకాణాన్ని ఎంచుకొని దోపిడీకి పాల్పడ్డారు. 10 కిలోల వెండి ఆభరణాలు, వస్తువులతో పరారయ్యారు. ఈ ముఠా గతంలో కోల్‌కతా, బిహార్, కర్ణాటకలో దోపిడీలకు పాల్పడినట్లు- గుర్తించాం. రెండేళ్లుగా హైదరాబాద్‌లో ఉంటూ చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ ఉన్నారు. ఈ బిహార్ ముఠా హైదరాబాద్‌లో చేసిన తొలి చోరీ ఇది. ఇతర రాష్ట్రాలకూలీలను నియమించుకునేవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. కూలీలకు ఏమైనా నేర చరిత్ర ఉందా అని ఆరా తీయాలి. లేబర్ సప్లయ్ ఏజెన్సీలు తమ వద్దకు వస్తున్న వారి వివరాలు మాకు ఇస్తే బాగుంటుందని వినీత్ తెలిపారు.

## రాహుల్ విమర్శలకు స్పందించనున్న ఇసి

-మొదటి పేజీ తరువాయి

కొంతకాలంగా ఈసీపై వెల్లువెత్తుతున్న ఆరోపణలకు సంబంధించినదని అధికారులు తెలిపారు. ప్రతిపక్షాలు 'ఓటు- చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని ఈసీ ఇప్పటికే తప్పుపట్టింది. తప్పుడు కథనాలకు కారణమయ్యే ప్రచారాన్ని చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది.బిహార్‌లో ఓట్ల ప్రత్యేక సమగ్ర సవరణ, ఓట్ల చోరీపై ప్రతిపక్షాలు కొంతకాలంగా పెద్దఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్లు- చోరీకి గురయ్యాయని రాహుల్ గాంధీ ఇటీవల ఆరోపించారు. కర్ణాటకలోని ఒక్క మహాదేవపుర నియోజకవర్గంలోనే లక్ష ఓట్ల చోరీ జరిగిందన్నారు. ఈ ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని ఎన్నికల సంఘం కోరింది. లేనిపక్షంలో దేశానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ పరిణామాల నడుమే కీలక సమావేశానికి సిద్ధమైనట్లు- తెలుస్తోంది.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

-మొదటి పేజీ తరువాయి

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ బూత్ ఇన్‌ఛార్జ్‌లు, ముఖ్య నేతలతో మంత్రులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ఎర్రగడ్డ డివిజన్‌లో నేతలంతా ఐక్యంగా పని చేయాలని, అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్ బూత్ కో-ఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు- చేసుకోవాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. బూత్‌ల వారీగా డివిజన్‌లో ఉన్న 46 బూత్‌ల పరిధిలో సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే అది రాష్ట్ర అభివృద్ధికి సంకేతం అవుతుందన్నారు. తామంతా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని మంత్రులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత అజారుద్దీన్ సహా స్థానిక నేతలు పాల్గొన్నారు.

## సెలవులతో శ్రీశైలంలో భక్తుల రద్దీ

నంద్యాల,ఆగస్ట్16:

శ్రీశైలం మల్లన్న దర్శనం కోసం భక్తులు తరలివస్తున్నారు. వారాంతపురు వరుస సెలవులు రావటంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. పవిత్రమైన శ్రావణమాసం... జనాలు గుళ్ల బాట పట్టారు. శ్రావణమాసం చివరి వారం కావడంతో శ్రీశైలం మల్లన్న ఆలయానికి పో-టె-త్తారు. మల్లన్న క్షేత్రంలో భక్తులు రద్దీ భారీగా పెరిగింది. కృష్ణాష్టమి విశేషమైన రోజు కావడంతో భక్తులు తెల్లవారుజామున పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించారు. భక్తుల రద్దీ కారణంగా ఈనెల 18 వరకు శ్రీస్వామివారి గర్భాలయ,అభిషేకాలు సామూహిక అభిషేకాలు.. నిలిపివేశారు. శ్రీమల్లికార్జునస్వామివారి స్పర్శ దర్శనం కూడా రద్దు చేసి భక్తులందరికి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తున్నారు. ఇప్పటికే క్యూ కాంప్లెక్స్‌లు భక్తులతో నిండిపోయాయి. సర్వదర్శనానికి గంటల తరబడి వేచి చూస్తున్నారు. శనివారం, ఆదివారం సెలవు రోజులు కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామి అమ్మవార్ల దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి సుమారు గంట నుండి 2 గంటల సమయం పడుతుంది. భక్తుల రద్దీ పెరగడంతో ఆలయ క్యూలైన్లలో భక్తులు ఇబ్బందులు కలుగకుండా అల్పాహారం... మంచినీరు ...బిస్కెట్స్... పాలు అందిస్తున్నామని ఆలయ ఈవో తెలిపారు.

# ఉద్యమకారులనుకనే వాళ్లకు వేలకోట్లు ఎక్కడివి?

-మొదటి పేజీ తరువాయి

తనపై తనకు సంపూర్ణ నమ్మకం కలిగించి, కార్యోన్ముకిన్ని చేసి యుద్ధ రంగానికి సిద్ధం చేసిన వ్యక్తి శ్రీకృష్ణుడు అని అన్నారు. తాను కొంచెం ఓపెన్‌గా మాట్లాడు తానని, ఎక్కువ టైమ్ రాజకీయ కార్యక్రమాలకు ఇస్తానని, ఎందుకుంటే అక్కడ తాము మాట్లాడేదే ఫైనల్ ఉంటుందని అన్నారు. కానీ ఈ పుస్తకావిష్కరణలకు రావాలంటే పదంపదం ప్రిపేర్ అయ్యి రావాలని అన్నారు. కింది స్థాయి నుంచి ఈ స్థాయికి వచ్చానని, ఇంత గొప్ప అవకాశాన్ని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఇచ్చారని అన్నారు. ఇలాంటి గొప్ప అవకాశాన్ని, తనకు వాళ్ల మీద ప్రయోగిస్తే తనకంటే మూర్ఖుడు మరోకరు ఉండరని అన్నారు. తాను కర్మసిద్ధాంతాన్ని నమ్ముతానని, వాళ్ల పాపాన వాళ్లేపోతారని భావిస్తానన్నారు. తన గెలుపుతో గిట్టని వాళ్లకు దుఃఖం వచ్చిందని, తాను సంతకం పెడుతుంటే వాళ్లకు గుండెల్లో రాసినట్టు అయ్యిందని అన్నారు. అందాల పోటీల్లప్పుడు 109 దేశాల సుందరీమణులతో జయ జయహే తెలంగాణ పాటను పాడించామని, వాళ్లను తెలంగాణ తల్లి ముందు మోకరించామని అన్నారు. కట్టడాలు ఎవరైనా కట్టొచ్చని, అందమైన భవనాలు అభివృద్ధి కాదని, పేదలకు సొంత ఇళ్లు ఇచ్చి ఆత్మగౌరవం నిలబెడుతున్నామని అన్నారు. ఒకనాడు సీఎంను చూడాలంటే గొప్ప సన్నివేశం. కానీ ఇప్పుడు ఎప్పుడైనా, ఎవరైనా కలవచ్చని అన్నారు. తాను జడ్పీటీసీ కాగానే కౌన్సిల్ వచ్చిందని, తర్వాత ఎమ్మెల్సీ అయ్యానని, తెలంగాణకి రెండో సీఎం అయ్యానని అన్నారు. 2040 వరకు క్రియాశీలక రాజకీయాల్లో ఉంటానని సీఎం అన్నారు. తనకు రాజకీయాల్లో శత్రువులెవరూ లేరన్నారు సీఎం రేవంత్ రెడ్డి. తాను శత్రువుగా చూడాలన్నా ఆ వ్యక్తికి అంతటి స్థాయి ఉండాలని చెప్పారు. వ్యక్తిగత పగకోసం తన పదవిని అడ్డం పెట్టుకుంటే తనకన్నా మూర్ఖుడు ఇంకొకరు ఉండరని చెప్పారు. శత్రువులకు తన గెలుపే అసలైన శిక్ష అని అన్నారు. తాను కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతానన్న సీఎం రేవంత్.. ఎవడి పాపాలకు వాడే బలైపోతారని చెప్పారు. .తనకు అన్ని చట్ట సభల్లో పనిచేసిన అనుభవం ఉందన్నారు. అద్దాల మేడలు అభివృద్ధి కాదని.. సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరినప్పుడే అసలైన విజయం అని అన్నారు. నిజమైన ఉద్యమకారులెవరూ ఉద్యమకారుడినని చెప్పుకోరని..సర్వం కోల్పోయినా లక్ష్యం వైపు వెళ్తారని చెప్పారు రేవంత్. ఉద్యమకారులని చెప్పుకునే వాళ్లకు అన్ని వేల కోట్లు- ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తెలంగాణతో పేగు బంధం,పేరు బంధం అన్ని తెంచుకున్నారని విమర్శించారు. దేశానికి నాయకత్వం వహించాలనే దురాశతో అన్నీ కోల్పోయారని అన్నారు.

# కాళేశ్వర..మేడిగడ్డను కూల్చే కుట్రలు

-మొదటి పేజీ తరువాయి

కారణాలపై అన్వేషణ జరగాలి కదా?మొత్తం వ్యవహారంపై సీబీఐ లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చే కుట్ర చేశారని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కుట్ర వెనుక కాంగ్రెస్, బీజేపీ ఉన్నాయని ఆర్ఎస్పీ ఆరోపించారు. తెంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం పట్ల సంచలన ఆధారాలను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బయటపెట్టారు. 2023వ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన సాయంత్రం 6:20 గంటలకు, మేడిగడ్డ పిల్లర్ల వద్ద భారీ శబ్ధాలు వచ్చాయని మేడిగడ్డ అసిస్టెంట్ ఇంజనీర్ రవికాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు 2023 సంవత్సరం అక్టోబర్ 22వ తేదీన మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ ఇంజనీర్ ఫిర్యాదు చేశారు. ఇంతవరకు ఆ ఎఫ్ఐఆర్ పట్ల చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆర్ఎస్పీ నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చే కుట్ర చేశారు. ప్రాజెక్టు పిల్లర్‌కు పగుళ్లు రావు.. క్రస్ట్ గేట్లకు వస్తే రావొచ్చేమో. ఇంటి నిర్మాణానికి సంబంధించిన పిల్లర్లకు కూడా పగుళు రావు.. ఉష్ణోగ్రత తేడాతో గోడలకు పగుళ్లు వస్తాయి కానీ కాళేశ్వరం ప్రాజెక్టులోని ఒక్కటే 20వ నెంబర్ పిల్లర్‌కి క్రాక్ వచ్చిందంటే, కచ్చితంగా బ్లాస్ట్ జరిగిందనే అనుమానాలు ఉన్నాయని ఆర్ఎస్పీ అనుమానం వ్యక్తం చేశారు. అసలు ఏమాత్రం వరద లేని సమయంలో మేడిగడ్డ బ్యారేజీ ఎలా కుంగిపోయింది.. అది కూడా ఒక్క పిల్లరే ఎలా కుంగిపోతుంది. 2022లో రికార్డు స్థాయిలో వరదలు వచ్చినా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీలు తట్టు-కున్నాయి. మేడిగడ్డలో ఒక్క పిల్లర్ మాత్రమే ఎందుకు కుంగిపోయింది. కిషన్ రెడ్డి లేఖ రాయగానే ఎన్‌డీఎస్ఏ వచ్చింది. ఉత్తరాఖండ్‌లో మొత్తం డ్యామ్ కొట్టు-కునిపోతే ఎందుకు ఎన్డీఎస్ఏ అక్కడికు వెళ్ళలేదు. మేడిగడ్డ వద్ద పేలుళ్ల శబ్దాలపై ఎన్డీఎస్ఏ ఎందుకు మాట్లాడటంలేదు. మహదేవ్‌పూర్ పోలీసులు వెంటనే విచారణ చేసి ఉండాలి. అసాంఘిక శక్తులు రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డి ఇంకా ఎవరైనా అనేది తేల్చాలి. ఈ ముగ్గురి మొబైల్ ఫోన్స్ డేటా చెక్ చేస్తే వెంటనే దొరికేవాళ్ళు . భూపాలపల్లి పోలీసులు అప్పుడు వెంటనే పిల్లర్ల శాంపిల్స్, భూమి శాంపిల్, అక్కడ ఉండే మీటర్ రీడింగ్స్, సిస్మిక్ డేటా, కాల్ డీ-టె-యిల్స్ తీసుకొని ఉండాల్సింది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు. పిల్లర్లకు ఎక్కడా క్రాక్ రాదని ఇంజనీరింగ్ నిపుణులు చెప్తున్నారు. దీని వెనుక రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డి ఉన్నారా లేదా అనేది సిట్ ఏర్పాటు- చేసి తేల్చాలి. అసలు అక్కడ చిన్నస్థాయిలో ఏమైనా భూకంపాలు వచ్చాయా లేదా అనేది తేల్చాలి. పేలుళ్ల కోణంలో ఎందుకు విచారణ జరగలేదు. పేలుళ్లపై ఇప్పటివరకు ఎవరి స్టేట్‌మెంట్ రికార్డు చేయలేదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు.

## పోలవరంను కూలవరం అనగలరా?

-మొదటి పేజీ తరువాయి

మేడిగడ్డలో 2 పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్, భాజపా నేతలకు పోలవరాన్ని కూలవరం అనే ధైర్యం ఉందా అని కేటీఆర్ ప్రశ్నంచారు.జాతీయ హోదా ఇచ్చి మరీ.. సాక్షాత్తూ ఎన్డీఏ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం కాఫర్ డ్యామ్, రెండో సారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరంలోని మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని కారుకూతలు కూసిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు 'పోలవరంను.. కూలవరం' అనే దమ్ము ధైర్యం ఉందా..? అని అడిగారు.తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా..? అని ప్రశ్నించారు. ఏకంగా 10 అడుగుల వెడల్పు.. 7 నుంచి 8 అడుగుల లోతుకు కుంగిన పోలవరం కాఫర్ డ్యామ్‌ను గుట్టుచప్పుడు కాకుండా ఏపీలో యుద్ధప్రాతిపదికన రిపేర్ చేస్తుంటే.. తెలంగాణలో మాత్రం 20 నెలలు కావస్తున్నా మేడిగడ్డ బ్యారేజీ వద్ద తట్టెడు సిమెంట్‌కు దిక్కులేకపోవడానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి మూర్ఖత్వమే అని కేటీఆర్ మండిపడ్డారు. 2020లో పోలవరం డయాఫ్రం వాల్ రెండేండ్లకే కొట్టుకుపోయినా ఇప్పటికీ ఉలుకు లేదు, పలుకూ లేదు. మరోసారి ఏపీలో పోలవరం కాఫర్ డ్యామ్ గోదావరిపాలైనా, ఇటు- తెలంగాణలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి 8 మంది మరణించినా ఇప్పటికీ ఎన్డీఎస్ఏ అడ్రస్ లేదు. పంజాబ్‌నే తలదన్నే స్థాయిలో తెలంగాణలో వ్యవసాయ విప్లవాన్ని సృష్టించి, దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రైతును తీర్చిదిద్దిన కేసీఆర్‌పై కక్షతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సాగిస్తున్న మూకుమ్మడి కుట్రలను కాలరాస్తాం.. తెలంగాణకు జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టును కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. జై తెలంగాణ.. జై కాళేశ్వరం.. అని కేటీఆర్ నినదించారు.

## వర్ష నష్టాలు జరక్కుండా చూడండి

-మొదటి పేజీ తరువాయి

భారీ వర్షాల కారణంగా 22 చోట్ల రోడ్లు తెగిపోతే వెంటనే 4 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేసినట్లు- మంత్రి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు. 171 చోట్లలో ఇంకా కాజ్ వే, కల్వర్టులు వద్ద వరద ప్రవాహం ఉన్నట్లు- పేర్కొన్నారు. 108 రాకపోకలకు ఇబ్బంది ఉన్న ప్రాంతాలను గుర్తించినట్లు- చెప్పారు. 71 చోట్ల క్లియర్ చేయగా.. మిగతా చోట్ల సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు- వివరించారు. వాగుల వెంట 58 కి.మీ రోడ్డు కోతకు గురైందని, అందులో 378 మీటర్లు రోడ్డును ప్రభుత్వం మూసివేసిందని తెలిపారు. మొత్తంగా 147 చోట్లలో కాజ్ వే, మైనర్ బ్రిడ్జిలు, కల్వర్టులు తాత్కాలికంగా, శాశ్వతంగా పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు- వెల్లడించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అవసరమైతే తప్ప రావొద్దని మంత్రి సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు కల్వర్టులు, లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల వద్ద ఇంజినీర్లు విధిగా తరచూ క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలన్నారు. ప్రాణనష్టం జరగకుండా ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలన్నారు. అందుకు పోలీస్, విద్యుత్, రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీ రాజ్ శాఖల విభాగాలతో ఆర్ అండ్ బీ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రజా రవాణాకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తెగిన రోడ్లు, కల్వర్టులు వద్ద తాత్కాలిక పునరుద్ధరణ చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. అధికారులు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండాలని, క్షేత్ర స్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు.

# తెలంగాణకు భారీ వర్షసూచన

హైదరాబాద్,ఆగస్ట్16:

తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు జిల్లాలకు భారత వాతావరణ విభాగం ఐఎండీ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణలో భారీవర్షాలు కురుస్తున్నాయి. వారం రోజులుగా కురిసిన వర్షాలకు వాగులు.. వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో ఉద్యోగస్తులు వర్క్ ఫ్రం హోం చేస్తున్నారు. అవపరమైతే తప్ప జనాలను బయటకు రావద్దని హెచ్చరిస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు ఐఎండీ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. మరో పదకొండు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. మిగతా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసి.. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో 3రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇదిలావుంటే ఆదిలాబాద్ జిల్లాలో కుండపోతగా వర్షం కురుస్తున్నది. జిల్లాలోని పలు జిల్లాల్లో శనివారం తెల్లవారుజాము నుంచి ఎడతెరపిలేకుండా వాన పడుతున్నది. దీంతో వాగులు ఉధృతంగా ప్రవహిస్తు న్నాయి. సిరికొండ మండలం లో చికమాగన్ వాగు ఉప్పొంగింది. దీంతో పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. నార్నూర్, గాదిగూడ మండలాల్లో లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలలో వర్షపునీరు చేరి జలమయమయ్యాయి. గాదిగూడ మండలంలోని ఖడ్కి, లోకారికే, అర్జుని, దాబా, మేడిగూడ, చిత్తగూడ, నార్నూర్‌లోని బాబేఝరి ప్రధాన రహదారులపై లో లేవల్ కల్వర్టులపై వరద నీరు ప్రవహించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ వర్షానికి ఉమ్మడి మండలంలోని జనం ఇండ్లకే పరిమితమయ్యారు. అత్యవసర సమయంలోనే బయటికి రావాలని, సమస్యలుంటే నేరుగా సంబంధిత శాఖ లేదా డయల్ 100కి సమాచారం అందించాలని నార్నూర్ సీఐ పేందూర్ ప్రభాకర్ తెలిపారు. ఉట్నూరు మండలం దంతనపల్లి వద్ద రోడ్డుపై చెట్లు- కూలిపడిపోయింది. దీంతో ఉట్నూరు నుంచి జన్నారం వైపు రాకపోకలు నిలిచిపోయాయి. ఇదిలా ఉండగా మెదక్ జిల్లాలో సింగూరు ప్రాజెక్ట్ కు భారీగా వరద చేరడంతో గేట్లు- ఎత్తారు. వరద తాకిడితో ఏడుపాయల వనదుర్గా అమ్మవారి దేవాలయాన్ని మూసేశారు. మెదక్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గా మాత ఆలయాన్ని పూజారులు, అధికారులు మూసివేశారు. సింగూరు ప్రాజెక్టు గేట్లు- ఎత్తడంతో అమ్మవారి ఆలయం వద్ద మంజీరా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద ఉధృతి తగ్గిన తర్వాత ఆలయాన్ని తెరుస్తామని అధికారులు తెలిపారు. అప్పటి వరకూ రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజలు కొనసాగుతాయని వెల్లడించారు. ఏటా భారీ వరద పో-టె-త్తడంతో అమ్మవారి ఆలయాన్ని ఇలా మూసివేస్తారు.

## శ్రీరాం సాగర్‌కు భారీగా వరదనీరు

-మొదటి పేజీ తరువాయి

ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు 80.501 టిఎంసిలు ఉండగా శనివారం మధ్యాహ్నం వరకు 1082.30 అడుగులు 51.659 టిఎంసిలుగా ఉందని ప్రాజెక్టు ఎ.ఇ.ఇ.రవి తెలిపారు. ప్రధాన కాలువ కాకతీయ ద్వారా 4,625 వేల క్యూసెక్కులు, మంచి నీటి అవసరాలకు మిషన్ భగీరథ ద్వారా 231 క్యూసెక్కులు, అలీ సాగర్ ఎత్తిపోతల పథకానికి 180 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 541 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నామన్నారు. గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్టు నీటిమట్టం 1081.10 అడుగులు 48.071 టిఎంసిలుగా ఉందని.. జూన్ 1 నుండి ఇప్పటివరకు 46.930 టిఎంసిల నీరు వచ్చి చేరిందని వివరించారు. జూన్ 1 నుండి ఇప్పటివరకు 8.937 టిఎంసీ ల నీరు విడుదల చేశామని అధికారులు తెలిపారు.గోదావరి నదిలో భారీగా వరద నీరు పెరిగే అవకాశం ఉన్నందున గోదావరి నదీ పరిసర ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే పశువుల కాపర్లు, గొర్ల కాపరులు, చేపలు పట్టేవారు, రైతులు మరియు సామాన్య జనం గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.చక్రపాణి తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# శరవేగంగా మారుతున్న భిక్కనూర్ పట్టణ రాజకీయాలు








**-అధికారులు చేయలేని అభివృద్ధిని చేసి చూపెడుతున్న సామాన్యుడు**
**-కొత్త నాయకున్ని కోరుకుంటున్న యువతరం**
**-ఫౌండేషన్ ద్వారా పలు సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న వ్యక్తి**

బిక్నూర్ టౌన్, ఆగస్ట్ 16 (తెలంగాణ పత్రిక)

అన్ని రకాల వసతులు ఉండి కూడా మండల కేంద్రం అభివృద్ధికి నోచుకోకుండా ఆమడ దూరం నిలిచింది ఎన్నో ప్రాముఖ్యతను ఉన్న మండల కేంద్రానికి అటు స్వయంభు సిద్ధ రామేశ్వర ఆలయం చుట్టూ కంపెనీలు కూతవేటు దూరంలో రైల్వే స్టేషన్ నేషనల్ హైవేకు ఆనుకొని ఉన్న పట్టణం చుట్టూ కంపెనీలు అన్నీ ఉన్నా కానీ అభివృద్ధి మాత్రం అంతంత మాత్రమే ఇప్పటికీ అన్ని రకాల బస్సుల సర్వీసులు లేక పట్టణం వెలవెలబోతుంది వీటిని అన్నింటిని గమనించిన ప్రవాస భారతీయుడు తన మాతృమూర్తి పేరుమీద ఫౌండేషన్ స్థాపించి పలు రకాల అభివృద్ధి పనులు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. తన గ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చి యువతరాన్ని కలుపుకుంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఎన్నో ఏళ్లుగా అందుబాటులో లేనటువంటి బిక్కనూర్ బస్టాండ్ ని ఆదర్శంగా తీర్చిదిద్ది రంగులు వేయించి ప్రయాణికులు కూర్చోవడానికి బల్లలు వేయించి అన్ని రకాల వసతులు కల్పించి బిక్కనూర్ బస్టాండ్ ని అందరికీ అవసరమయ్యే రీతిలో తీర్చిదిద్దాడు. సమస్య ఎక్కడ ఉన్న తను ఉన్నానంటూ తనకు తోచిన రీతిలో సహాయం చేస్తూ ముందుకు వెళుతున్నాడు. అందర్నీ కలుపుకుంటూ తన ఫౌండేషన్( కౌసల్య దేవి ఫౌండేషన్ ) ద్వారా జనాలకు కావాల్సిన అవసరాలను తీరుస్తున్నాడు తన అభివృద్ధి కార్యక్రమాలలో ఇటు యువతరాన్ని అందర్నీ మెప్పిస్తూ పేరు తెచ్చుకుంటున్నారు. పాత హరిజనవాడలో కౌసల్య దేవి ఫౌండేషన్ ద్వారా అక్కడ ఉన్న ప్రజలకు గణపతి షెడ్డు నిర్మించి ఇవ్వడం జరిగింది. పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నటువంటి భిక్కనూర్ బస్టాండ్ని రంగులు వేయించడం ప్లాట్ఫారం మరమ్మతులు చేయించడం మొక్కలు నాటడం బస్టాండ్లో మొరం పోయించడం చేసి ప్రస్తుతం బస్టాండును అందుబాటులోకి తెచ్చారు. గిద్ద హరిజనవాడ వెళ్లే దారిలో రాత్రిపూట వెళ్లడానికి బ్రిడ్జి మార్గంలో లైట్ వసతి లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడటానికి గమనించిన అతను బ్రిడ్జి దగ్గర లైట్ ఫౌండేషన్ ద్వారా ఇచ్చి ప్రజలకు రాత్రిపూట తిరగడానికి స్వేచ్ఛ కల్పించారు. మరి ముఖ్యంగా బిక్కనూర్ కి తలమానికంగా ఉన్నటువంటి స్వయంభూషిద్ధరామేశ్వర ఆలయానికి బైపాస్ రోడ్డు నుంచి మట్టి రోడ్డు సరైన విధంగా లేకపోవడంతో ఎక్కువగా వాడకంలో లేదు ఇట్టి విషయాన్ని గమనించిన ఇతను దాదాపు 230 ట్రాక్టర్ల మొరంతో రోడ్డును వేయించి భక్తులు వెళ్లడానికి మార్గాన్ని సుగమం చేశారు. అటు ఎల్లమ్మ గుడి పెద్దమ్మ గుడి సిద్దరామేశ్వర గుడికి ఈ రోడ్డు అందుబాటులోకి వచ్చింది అన్ని రకాల సేవలు చేస్తూ ముందుకు వెళుతూ ఆదర్శంగా నిలుస్తూ ఉన్నారు. కౌసల్య దేవి ఫౌండేషన్ ద్వారా కేవలం సమాజసేవే కాకుండా యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులుగా పదవి చేపట్టి డివిజన్ పరిధిలో ఉన్నటువంటి ప్రజల సమస్యలను రాష్ట్రస్థాయిలో అధికారుల వద్దకు తీసుకెళ్తానని ముందుకు వచ్చారు. ఇన్ని రకాల సేవలు చేస్తున్న ప్రవాస భారతీయుణ్ణి తమ నాయకునిగా ఊహించుకుంటూ ప్రజలు వచ్చే ఎన్నికల్లో తమ ప్రతినిధిగా ముందుకు పంపాలని ఆలోచన చేస్తున్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజలకు కావాల్సింది ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వాటిని తీరుస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన వ్యక్తిని ప్రజలు ఎల్లప్పుడూ కూడా ప్రేమిస్తారు. భిక్కనూర్ ప్రజలకు ఇంతగా సహాయ సహకారాలు అందిస్తున్న జ్ఞాన ప్రకాష్ రెడ్డిని కౌసల్యాదేవి ఫౌండేషన్ పేరుతో కేవలం సోషల్ సర్వీస్ చేస్తూ ముందుకు వెళ్తారా లేక ప్రత్యక్ష ఎన్నికల్లో ముందుకు వచ్చి ప్రజలకు ప్రాతినిథ్యం వహిస్తారా వేచి చూడాలి. కొందరు ప్రజల అభిప్రాయాల మేరకు తెలంగాణ పత్రిక సర్వే నిర్వహించింది ఆ సర్వేలో జ్ఞానప్రకాశరెడ్డిని ప్రత్యక్ష రాజకీయాల్లో ముందుకు తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నామని ఇలాంటి నాయకుడు కచ్చితంగా ఉండాలని కొందరు ప్రజలు కోరుకున్నారు. మరి వారికి కోరిక మేరకు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తారా లేక సేవా భావంతో ఇలాగే ముందుకు సాగుతారా తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా బికనూర్ మండల కేంద్రం ఎన్నికలు ఈసారి నువ్వా నేనా అన్నట్టుగా సాగేలా ఉన్నాయి. అటు రాజకీయ ఉద్దండులు అనుభవం ఉన్నటువంటి నాయకులు ఉన్నారు అలాగే ఈసారి ఎన్నికలలో పోటీ చేయడానికి యువకులు ఎంతో ఇష్టంతో ముందుకు కదులుతున్నారు అలాంటి సమయంలో జ్ఞాన ప్రకాశ రెడ్డి లాంటి ప్రవాస భారతీయులు ముందుకు రావడం అభివృద్ధి పనులు చేస్తూ ముందుకు వెళ్లడం అందరితో కలిసి పోవడం ఈ ఎలక్షన్లను మరింత రసవత్తరంగా మార్చనుంది అని విశ్లేషిస్తున్నారు.

# విన్నర్స్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు








కొడిమ్యాల ఆగస్టు 15.. (తెలంగాణ పత్రిక)

జగిత్యాల జిల్లా,కొడిమ్యాల మండల కేంద్రంలోని విన్నర్స్ ఇంగ్లీష్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు కారస్పాండెంట్ చిలివేరి అరవింద్ ఆధ్వర్యంలో వేడుకగా సాగాయి.విద్యార్థినీ విద్యార్థులు భరతమాత, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో దర్శనమివ్వగా, వారి ఉపన్యాసాలు, పాటలు, నాటికలు, ఆటపాటలతో అందరినీ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు పాల్గొని పిల్లల ప్రతిభను అభినందించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కారస్పాండెంట్ చిలివేరి అరవింద్ హాజరై, స్వాతంత్ర్య ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తూ ప్రేరణ కలిగించారు.




# ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే తమ ధ్యేయం

**- అంత్యక్రియలకు రూ.10వేలు అందించిన ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ గాధగోని చక్రధర్ గౌడ్**

చిన్నకోడూరు/సిద్దిపేట, ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక):



ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం తమ ధ్యేయమని ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ గాధగోని చక్రధర్ గౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం ఎలాయిపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రామంచ రాజవ్వ అనారోగ్యంతో మరణించింది. గ్రామస్తుల ద్వారా బుధవారం వారి పరిస్థితి తెలుసుకుని అంత్యక్రియల నిమిత్తం రూ.10వేలు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ గాధగోని చక్రధర్ గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకోవడంలో తాను ముందు వరుసులో ఉంటానని, ఆపద సమయంలో ఆపద్బంధువునిగా నిలిచి ఆదుకుంటానని, పేద నిరుపేద కుటుంబాలకు చెందిన ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ ముందుకు సాగేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

# శ్రీ మల్లికార్జున స్వామి కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయునికి సన్మానం

తెలంగాణ ఆగస్టు15



సదాశివపేట లో శ్రీ మల్లికార్జున స్వామి కురుమ సంఘం సదాశివపేట వారి ఆధ్వర్యంలో పెద్ద గొల్ల శివ శంకర్ కురుమ ఉపాధ్యాయునికి వారి సేవారంగంలో మరియు కురుమ సంఘంలో వారి క్రమశిక్షణ సేవ కార్యక్రమాలను గుర్తించి నగదు పురస్కారాన్ని అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. కురుమ సంఘం జిల్లా నాయకులు బండారి పాండు కురుమ మాట్లాడుతూ శివశంకర్ కురుమ ఉపాధ్యాయ రంగంలోనే కాకుండా , కురుమ సంఘానికి చేసిన సేవలను కొనియాడారు. వారు ఆయురారోగ్యాలతో ఉండాలని సంఘానికి చేసిన సేవలను మర్చిపోలేని వన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు జి. రామ్ చందర్ కురుమ , సంఘం ప్రధాన కార్యదర్శి జోగిపేట అనంతయ్య కురుమ, ఉపాధ్యక్షులు జి. నరసింహులు కురుమ, వెల్ చాలా అంజయ్య కురుమ, కోశాధికారి చిట్కుల మల్లేశం కురుమ, సహాయ కార్యదర్శి నాస్తిపురం శివరాజ్ కురుమ, ఉప కోశాధికారులు ఎర్ర రాములు కురుమ, జి. శంకర్ కురుమ కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీటీసీ గంజి విట్టల్ కురుమ, కురుమ సంఘం సభ్యులు మాజీ సర్పంచ్ జి. చంద్రన్న కురుమ, జి శ్రీనివాస్ కురుమ, వెంకటేశం కురుమ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా నిలుస్తా

**-యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు బచ్చుగారి జ్ఞాన ప్రకాష్ రెడ్డి**



కామారెడ్డి టౌన్ , ఆగస్ట్ 16 ( తెలంగాణ పత్రిక )

అన్యాయానికి గురవుతున్న పేద ప్రజలకు అండగా నిలిచేందుకే యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ సంస్థలో చేరానని భిక్కనూరుకు చెందిన పెద్ద బచ్చుగారి జ్ఞాన ప్రకాష్ రెడ్డి తెలిపారు. కామారెడ్డి పట్టణంలోని ఆర్అండ్?బీ గెస్ట్ హౌస్?లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భిక్కనూరు గ్రామానికి చెందిన తాను అమెరికాలో స్థిరపడి ఇక్కడికి సమాజ సేవ కోసం వచ్చినట్లు తెలిపారు. గ్రామంలో పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నానని వివరించారు. ఇంకా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అనుకుంటున్నానని తెలిపారు. జిల్లాలో అనేక మంది న్యాయపరమైన సమస్యల్లో చిక్కుకుంటున్నారని, ఎలా బయటపడాలో తెలియక ఇబ్బంది పడుతున్నారన్నారు. అలాంటి వారికి అండగా నిలిచేందుకు యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ సంస్థలో చేరినట్లు చెప్పారు. తాను చేస్తున్న సేవా కార్యక్రమాలపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవి కల్పించిన రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన శక్తి మేరకు అన్యాయం జరుగుతున్న ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని పేర్కొన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శంకర్, నాయకులు రవి, సుధాకర్ పాల్గొన్నరు.

# అల్లాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శుభనయన్ జాతీయ జెండాను ఎగరవేశారు

**-నేటి మన ఈ స్వాతంత్ర సంబరం ఎందరో త్యాగ వీరులు త్యాగఫలం అని భరతమాత దాస్య సుఖాలకు విమోచనం శుభదినం అమరవీరుల త్యాగఫలాన్ని అనుభవిస్తూ**

తెలంగాణ పత్రిక ఆగస్టు16



రాయికోడ్ మండల పరిధిలోని అల్లాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శుభనయన్ జాతీయ జెండాను ఎగరవేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయులు త్యాగులను గుర్తు చేసుకున్నారు .నేటి మన ఈ స్వాతంత్ర సంబరం ఎందరో త్యాగ వీరులు త్యాగఫలం అని భరతమాత దాస్య సుఖాలకు విమోచనం శుభదినం అమరవీరుల త్యాగఫలాన్ని అనుభవిస్తూ వారి ఆత్మకు శాంతి అర్పించే నివాళి దినం స్వాతంత్ర దినోత్సవం అని వారన్నారు.ఎంతో త్యాగధనుల త్యాగమూర్తుల కృషి ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలిపారు ఈ ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి హనుమంతు ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హనుమాన్ మందిరంలో శ్రీకిస్టాష్టమి వేడుకలు మరియు హనుమాన్ చాలీసా పారాయణం

తెలంగాణ పత్రిక ఆగస్టు16





మునిపల్లి మండల్ కంకోల్ గ్రామంలో హనుమాన్ మందిరంలో శ్రీకిస్టాష్టమి వేడుకలు మరియు హనుమాన్ చాలీసా పారాయణం చేయడం జరిగినది ఓంకారం గణపతి మంత్రం గౌరీ మంత్రం సరస్వతి మంత్రం గాయత్రి మంత్రం మహా మృత్యుంజయ మంత్రం తో పాటు హనుమాన్ చాలీసా పారాయణం ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రం అష్టాదశ పీఠ స్తోత్రం హనుమాన్ చాలీసా పారాయణం భజన హిందూ ధర్మం విశిష్టత కార్యక్రమంలో భాగంగా శ్రీకృష్ణుని జననం చెప్పడం జరిగినది కార్యక్రమానికి శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు జైరాబాద్ మండల శివశక్తి అధ్యక్షులు వై సంగమేశ్వర్ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి మహేశ్వర్ తెలుగు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది తదుపరి మహా హారతి ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగినదిద.

# ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహణ

కొడిమ్యాల ఆగస్టు 15. (తెలంగాణ పత్రిక)



జగిత్యాల జిల్లా,కొడిమ్యాల మండల కేంద్రంలోని విన్నర్స్ ఇంగ్లీష్ పాఠశాలలో, కారస్పాండెంట్ చిలివేరి అరవింద్ ఆధ్వర్యంలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ సందర్భంగా ఆనందంగా విద్యార్థులు గోపికలూ, బాలకృష్ణుడి వేషాల్లో అలరించారు.అణిగుమణిగా ఉన్న విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కారస్పాండెంట్ చిలివేరి అరవింద్ ని అభినందనలు వెల్లువెత్తాయి.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# గూడు చెదిరే గుండెలవిసే



గుండాల, తెలంగాణ పత్రిక :

నిలువ నీడలేని అభాగ్యుని పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. వివరాల్లోకి వెళితే యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం తుర్కలశాపురం గ్రామానికి చెందిన తొగరి శ్రీశైలం ఉంటున్న గూడు కాస్త ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలకు ధ్వంసమై పోయింది. దీంతో తనకున్న ఏకైక ఆదేరువు కరువైపోయింది. నిలువ నీడలేని తనను ఆదుకోవాలంటూ స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ను వేడుకుంటున్నాడు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: పంచాయతీ సెక్రెటరీ

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక)



భారీ వర్షాల నేపథ్యంలో కవ్వాల్ గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పంచాయతీ సెక్రెటరీ విశ్వ సూచించారు.మూడు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు . వాగులు, చెరువులు, లోతట్టు ప్రాంతాలు వెళ్లకూడదని ఆయన తెలిపారు. రైతులు పంట పొలాల వద్ద విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని, పిల్లలను కూలర్లు మరియు ఫ్రిజ్ లకు దూరంగా ఉంచాలన్నారు. అత్యవసర సేవలకు గ్రామపంచాయతీ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.ం

## న్యాల్ కల్ మండలం లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి



తెలంగాణ పత్రిక ఆగస్టు 16

న్యాల్ కల్ మండలంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా న్యాల్ కల్ మండలం కుర్మ సంఘం అధ్యక్షులు గొల్ల నర్సింలు గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులు గా జహీరాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ జక్కుల హనుమంత్ సార్ హద్నూర్ గారు రావడం జరిగింది గోపికలు శ్రీకృష్ణ వేశాధారణ తో చిన్నారులతో కృష్ణ భగవానునికి పూజలు నిర్వహించడం జరిగింది అనంతరం ఉట్టి కొట్టు కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం శ్రీకృష్ణ భగవానుని జీవిత చరిత్ర గురించి విశ్వాహిందు పరిషత్ మండలం అధ్యక్షులు రాంచందర్ పవార్ మాట్లాడం జరిగింది ఈ కార్యక్రమం లో మల్గి మాజీ సర్పంచ్ జట్టుగొండ మారుతీ ఓంకార్ యాదవ్ మల్గి ఎంపీటీసీ శివానంద శ్రీపతి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివరాజ్ మాజీ ఎస్. ఎం.సీ. చేర్మెన్ నర్సప్ప అశోక్ చల్కి దత్తు గొల్ల దిలీప్ కుమార్ యాదవ్ శ్రీనివాస్ పెద్దగొల్లా శ్రీనివాస్ గొల్ల రాములు మారుతీ మహేష్ సిద్దు సునీల్ మొగుళప్ప రాకేష్ ఆకాష్ విట్టల్ గొల్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## వరద ఉధృతిని పరిశీలించిన కలెక్టర్ సత్య శారద

నల్లబెల్లి ఆగస్టు 16 తెలంగాణపత్రిక



నల్లబెల్లి మండలం లెంకాలపల్లి నందిగామ గ్రామాల మధ్య రాత్రి కురిసిన భారీ వర్షాలకు గాను వెంకటపాలెం చెరువుకు సంబంధించిన ముద్దునూరు లో లెవెల్ కాజ్వే పై వరద ఉధృతి పెరగడంతో సుమారు 8 ఫీట్ల ఎత్తు వర్షపు నీరు ప్రవహించడాన్ని గమనించిన స్థానిక ఎస్సై వి గోవర్ధన్ సిబ్బంది ఆ రహదారి గుండా ఎవరు వెళ్లకూడదని మండల ప్రజలను కోరడంతో పాటు సిబ్బందిని కాజ్వే వద్ద ఉంచారు.విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సత్య శారద లో లెవెల్ కాజువైపై ప్రవహిస్తున్న వరద ఉధృతిని ఆకస్మికంగా సందర్శించి వివిధ శాఖల అధికారులకు పలు సూచనలు చేయడంతో పాటు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండి అధికారులకు సహకరించాలని ఆమె కోరారు వరద ఉధృతిపై మండలంలో కురిసిన వర్షం పై సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులతో పాటు వివిధశాఖల అధికారులతో చర్చించారు. వీరి వెంట స్థానిక తహసిల్దార్ ముప్పుకృష్ణ ఎంపీడీవో రవి వివిధ శాఖల అధికారులు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం

వాంకిడి .ఆగస్టు 16(తెలంగాణ పత్రిక):-

79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని క్రైస్తవ ప్రార్థన మందిరం లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన సమావేశం లో వాంకిడి ఉపాధ్యాయుడు వడ్లూరి రాజేష్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భం గా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు పొన్నాల నారాయణ మాట్లాడుతూ.. ఇటీవల బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటు కల్పించడంతో పాటు మ్యాజిక్ యూనివర్సిటీ ఫరీదబాద్ హర్యనా వారు ఆయనకు డాక్టరేట్ ప్రకటించడం చాలా హర్షించ దగ్గ విషయం అని, రాజేష్ చిన్నప్పుడు చాలా ఒడి దొడుగులు ఎదుర్కున్నాడు అని ,ఇంటి పరిస్థితి బాగులేక హాస్టళ్లలో ఉండి, కష్టపడి కసితో చదివి ఉపాధ్యాయుని కొలువు సాధించి ఉన్నత స్థాయి కి ఎదిగాడు అని ప్రశంసించాడు. ఓ మాదిగ జాతిలో పుట్టిన బిడ్డ జాతికి ఇంత గొప్ప పేరు తెచ్చినందుకు చాలా గర్వంగా ఉందని,మాదిగ సమాజానికి చెందిన



చదువుతున్నా విద్యార్థులు ,యువకుల తో పాటు మండలం లోని అన్ని వర్గాల యువకులు రాజేష్ ను ఆదర్శం గా తీసుకొని ముందుకు సాగాలని ఆయన సూచించారు. అదే విధంగా భవిష్యత్తులో జాతికి ఎన్నో సేవలు అందించి కృషి చేయాలని , జాతికి ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. అనంతరం మండల ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు అన్ని వర్గానికి చెందిన నాయకులు కార్యకర్తలు వడ్లూరి రాజేష్ ను శాలువాతో సన్మానించి సత్కరించారు. ప్రస్తుతం రాజేష్ కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్ ఎల్మండలం జనకా పూర్ గ్రామం లో జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. వినూత్న పద్ధతిలో అందరికి భిన్నం గా విద్యార్థులను ఆకర్షించేటట్లు శాస్త్రీయం గా బోధన చేస్తున్నారు.జీవ శాస్త్రానికి "జీవం"పోస్తున్నారు. ఆగస్టు 15 తేదీన జిల్లా పాలనాధికారి కార్యాలయం లో జరిగిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన (సైన్స్ ఎగ్జిబిషన్) లో ఉపాధ్యాయుడు రాజేష్ ఆధ్వర్యం లో మానవుని యొక్క అవయవాలు పని చేయు విధానాన్ని జనకా పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కళ్ళకు కట్టినట్లు వర్ణించిన తీరు అందరిని మంత్ర ముగ్ధులను చేసింది.

# ఆరుగురుని సురక్షితంగా రక్షించిన జిల్లా యంత్రాంగం

-సురక్షితంగా బాధితులని రక్షించిన డిడిఆర్ఎఫ్ బృందం.

-జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐఏఎస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 16 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం గుడిహత్నూర్ మండలం లోని సీతగొంది గ్రామం జాతీయ రహదారి వద్ద జిల్లా వ్యాప్తంగా ఉదయం నుండి ఎడతెరిపి



లేకుండా భారీ వర్షం కారణంగా ఓ ఇంటిలో గాయక్వాడ్ గణేష్ కుటుంబంలోని సభ్యులు ఆరుగురు(ముగ్గురు ఆడవారు, ఇద్దరు మగవారు, ఒక పిల్లవాడు) చిక్కుకోవడంతో,

జిల్లా కలెక్టర్ రాజర్షి షా అలాగే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఘటన స్థలానికి చేరుకొని డిడిఆర్ఎఫ్ బృందాలను పిలిపి రెస్క్యూ బృందంచే చిక్కుకున్న బాధితులను సురక్షితంగా బయటకు తీశారు. వారిని వారి కుటుంబ సభ్యులకు ఆదిలాబాద్ కి సురక్షితంగా తరలించే ఏర్పాటు చేయడం జరిగింది.

## వర్షపు నీటిలో మునిగిన బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన బోథ్ ఎమ్మెల్యే



-బోథ్ నియోజకవర్గం ప్రజలందరినీ కడుపులో పెట్టి చేసుకుంటా అధ్యర్య పడొద్దు

-ఎమ్మెల్యే అనిల్ జాధవ్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 16 :-

ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్ష కారణంగా బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండల కేంద్రంలో గల



బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో వర్షపు నీరు వచ్చిందని అలాగే మండలంలోని పలు కాలనీలలో వర్షపు నీరు చేరి ఇండ్లు నీటమట్టం అయ్యాయని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి రాగానే భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా తక్షణమే పాఠశాలకు చేరి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా



విద్యార్థినీలకు, పలు కాలనీ ప్రజలకు ధైర్యం చెప్పారు. నియోజకవర్గంలో ఎక్కడ ఇబ్బందులు ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు పరిస్థితులను తనకు అందజేయాలని పిలుపునిచ్చారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మంజీర డ్యామ్ ను ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రత్యక్షంగా సందర్శించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు

తెలంగాణ పత్రిక /ప్రతినిధి బాబు రావు ఆగస్టు 16

/సంగారెడ్డి జిల్లా మంజీర డ్యామ్ కొండాపూర్ మండలం అలుగు సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెర్వులను సందర్శించిన జిల్లా ఎస్పీ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా, అప్రమత్తత అవసరం ప్రజలు పోలీసు వారి సూచనలు పాటించవలసిందిగా జిల్లా ప్రజలకు విజ్ఞప్తి అత్యవసర సమయంలోడైల్ 100 చేయండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ఎగువ ప్రాంతాల నుండి వచ్చి చేరుతున్న వరద ప్రవాహం వలన సింగూర్ ప్రాజెక్టు కు వరద తాకిడి ఎక్కువ అయిందని, తద్వారా దిగువ ప్రాంతాలకు నీటిని వాదులుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మంజీర డ్యామ్ ను సందర్శించి, డ్యామ్ సామర్థ్యం, నీటి మట్టాన్ని పరిశీలించి, డ్యామ్ నుండి నీటిని దిగువకు అదిలితే ఎదురయ్యే సమస్యలు



తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంగారెడ్డి మహబూబ్ సాగర్ కొండాపూర్ మండలంలోని తెర్పోల్ గ్రామం చెరువు వద్ద ప్రవహించే అలుగు ను ఎస్పీ ప్రత్యక్షంగా సందర్శించి, ముందస్తు చర్యలు తీసుకోవలసిందిగా అధికారులకు సూచించడం జరిగింది. అలుగు పై నుండి నీరు ప్రవహించేటప్పుడు ప్రజలెవరూ రోడ్డు దాటకుండా చూడాలని అన్నారుజలాశయాలకు సమీపంలో, లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వీలైతే సురక్షిత



ప్రాంతాలకు చేరుకోవాలని, అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739 ను సంప్రదించవలసిందిగా సూచించారు ఈ విజిటింగ్ లో ఎస్పీ వెంబడి సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్, టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్, రూరల్ ఎస్ఐ రవీందర్, కొండాపూర్ సిఐ సుమన్ కుమార్,కొండాపూర్ ఎస్ఐ సోమేశ్వరి ఎం.ఆర్.ఓ, ఇరిగేషన్ అధికారులు తదితరులు ఉన్నారు

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవలు విజయవంతం చేయండి

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఆగస్టు 16:

పెబ్బేరు పట్టణ కేంద్రం తెలంగాణ బహుజన మొదటి మహారాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని ఆగస్టు 18 నాడు ఉదయం 8 గంటలకు పెబ్బేరు సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో కార్యక్రమనీ నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమాన్ని పెబ్బేరు మండలం అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక గౌడ ఫంక్షన్ హాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రివర్యులు పున్నం ప్రభాకర్ గౌడ్



ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని నిర్ణంచడం హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహణ కోసం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం నర్సయి పల్లి గ్రామానికి చెందిన రేవతి గౌడ్ ను సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి ఉత్సవాలు కమిటీ రాష్ట్ర కన్వినర్ గా ప్రభుత్వం నియమిచడం హర్షించదగిన విషయము. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మాచర్ల శ్రీనివాస్ గౌడ్, వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, గీత కార్మిక సహకార సంఘం అధ్యక్షుడు ఎస్ రామన్ గౌడ్, తర్వాత మాజీ ఎంపిటిసి శివశంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, గౌడ సంఘం ఉపాధ్యక్షుడు ఉమేష్ గౌడ్, రమేష్ గౌడ్, శ్యామ్ సుందర్ గౌడ్, సలహాదార్, రాజా గౌడ్ జి భాస్కర్ గౌడ్, ఎన్ వెంకటేష్ గౌడ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కోదాడ సీఎంఆర్ఎఫ్ చెక్కుల స్కాం లో ఆరుగురు నిందితుల అరెస్ట్

-మొత్తం 44 చెక్కుల గాను 38 చెక్కులను విత్ డ్రా చేసిన గ్యాంగ్ -
-6 చెక్కులను విత్ డ్రా చేసేందుకు ప్లాన్ చేస్తుండగా పట్టుకున్న పోలీసులు -
-9, లక్షల 30 వేల నగదు, 6 మొబైల్ ఫోన్స్ సీజ్
-విత్ డ్రా చెయ్యని 8 చెక్కులు స్వాధీనం -





సూర్యాపేట : ఆగస్టు 16 ( తెలంగాణ పత్రిక )

నిందితుల వివరములు.చెడపంగు నరేష్ (30), మర్ల వీరబాబు (34) ఉప్పుల మధు(35 ),సురగాని రాంబాబు (34), గుంటుక సందీప్(34 ), రంగిశెట్టి వెంకట రావు(30), శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్. స్వాధీనము చేసుకున్న ఆస్తి వివరములురూ. 9,30,000/- నగదు, 5 సెల్ ఫోన్లు , 6 వాడని చెక్కులు, 44 చెక్కుల మొత్తం విలువ : రూ. 15,83,500/- అందులో విత్ డ్రా కానీ 8 చెక్కుల విలువ రూ. 2,20,500/- విత్ డ్రా చేసిన 36 చెక్కుల విలువ రూ. 13,63,000/- మొత్తం ఫేక్ లబ్దిదారులకు కమిషన్ రూపంలో ఇచ్చినవి రూ. 1,18,000/- నేరస్థుల నుండి రికవరి చేసిన నగదు రూ. 9,30,000/- ఏ-1 వద్ద నుండి రూ.1,40,000/- , ఏ-2 వద్ద నుండి రూ.90,000/- ఏ-3 వద్ద నుండి రూ.2,50,000/- ఏ-4 వద్ద నుండి రూ.2,50,000/- ఏ-5 వద్ద నుండి రూ.2,00,000/-. నేరం వివరాలు కోదాడ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ క్యాంప్ ఆఫీసు నందు సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా పని చేసే చెడపంగు నరేష్, మరియు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ వద్ద ప్రైవేట్ పిఏ లు గా పని చేసిన మర్ల వీరబాబు, ఉప్పల మధు లు సీఎం రిలీఫ్ ఫండ్ సహాయ నిధి సంబంధించిన చెక్కులను కలిగి మర్ల వీరబాబు, ఉప్పల మధు లు పర్యవేక్షించేవారు. 2023 సంవత్సరంలో నవంబర్ నెలలో జనరల్ ఎలెక్షన్ కోడ్ వస్తున్నది చూసి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నందు పని చేసిన నరేష్, వీరబాబు, మధు, వారి వెంట తిరిగే సూరగని రాంబాబు దురుద్దేశంతో కొన్ని వివిధ పేర్లతో ఉన్న 44 సీఎంఆర్ఎఫ్ చెక్ లను ప్రక్కన పెట్టి అట్టి చెక్కులను వారు రీవాలిడేషన్ చేయించుకొని అదే పేర్లతో ఉన్నవేరే వ్యక్తులను చూసుకొని వారి అకౌంట్ లో డబ్బులు జమ చేయించి తీసుకోవాలని పథకం పన్నినారు, అట్టి పథకం లో బాగంగా 44 చెక్కులను వారికి తెలిసిన శాసనమండలి లో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న గుంటుక సందీప్ అనే వ్యక్తి ద్వారా రివాలిడేషన్ చేయించి అదే పేర్లతో ఉన్నవారిని చూసుకొని వారి యొక్క అక్కౌంట్స్లో చెక్కులు జమ చేయించి అట్టి డబ్బులను లబ్ది దారులకు చెందకుండా నకిలీ అక్కౌంట్స్ ద్వారా డబ్బులు డ్రా చేయగా వచ్చిన డబ్బులు అందరు కలిసి పంచుకున్నారు. చెడపంగు నరేష్ తన స్నేహితుడు అయిన రంగిశెట్టి వెంకట రావు అక్కౌంట్ ద్వారా డబ్బులు డ్రా చేసే వాడు, గుంటుక సందీప్ నుండి డ్రా చెయ్యని 6 చెక్కులు, వారు నేరానికి వాడిన సెల్ ఫోన్లు 5, నకిలీ అక్కౌంట్స్ ద్వారా ఖర్చులు పోగా మిగిలిన రూ. 9,30,000/- నగదు స్వాదీన0 చేసుకోవడం జరిగినది, మోసం చేసి బ్యాంక్ ల నుండి డ్రా చేసిన డబ్బులు రూ. 13,63,000/-రూపాయల విలువ ఉండును, అరెస్ట్ చేసిన నిందితులను రిమాండ్ కు తరలించడం జరుగుతుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే అధ్వర్యంలో లబ్దిదారులు ధరకాస్తు చేసుకున్నారు, క్యాంప్ కార్యాలయం నందు పని చేసే ప్రవేట్ వ్యక్తులు వారి స్వలాభం కోసం వ్యక్తుల పేర్లు మార్చి మాజీ ఎమ్మెల్యే కి తెలియకుండా అక్రమంగా వేరే వ్యక్తుల పేర్లు మీద చెక్కులు డ్రా చేసి ఈ నేరానికి పాల్పడ్డారు,ఇట్టి సీఎంఆర్ఎఫ్ చెక్కుల కేసును త్వరితగతంగా ఛేదించడంలో పర్యవేక్షణ చేసిన డిఎస్పీ శ్రీధర్ రెడ్డి, చాకచక్యత ప్రదర్శించన కోదాడ టౌన్ సీఐ శివ శంకర్ నాయక్, ఎస్సై హనుమ నాయక్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సిసిఎస్ హరికృష్ణ, హెడ్ కానిస్టేబుల్ కర్ణాకర్, శ్రీనివాస్, సైదులు, ఆనంద్, మల్లేష్, సతీష్, శివ కృష్ణ, ప్రభాకర్, హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీనివాస్, కానిస్టేబుల్ లు యల్లా రెడ్డి, సతీశ్ నాయుడు, రాంబాబు లను సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఈ సందర్భంగా అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కేసులను ఛేదించిన సిబ్బందికి ఎస్పీ రివార్డ్స్ అందించారు.

## చామకూరి గాయత్రి కి ప్రోత్సాహక బహుమతులు అందించిన పిండిప్రోలు గ్రామవాసులు

-పదవ తరగతిలో పాఠశాల ప్రథమ స్థానం మండల స్థాయిలో ద్వితీయ స్థానం సాధించింది నందు గాను ప్రోత్సాహకం.....



(తెలంగాణ పత్రిక ఆగస్టు 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024... 2025 లో పదవ తరగతి ఉత్తీర్ణతలో ప్రథమ స్థానాలలో వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరిగింది ప్రథమ స్థాయి మార్కులు సాధించిన చామకూరి గాయత్రి గత సంవత్సరం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షలలో మండలంలో రెండవ స్థానం పిండిప్రోలు హైస్కూల్లో మొదటి స్థానం వచ్చినందుకు గాను పాఠశాల హెడ్మాస్టర్ ఎంబీఎన్ జ్యోతి, పాఠశాల సిబ్బంది చామకూరి గాయత్రిని అభినందించినారు. పట్టుదలతో ప్రభుత్వ పాఠశాలలో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించినందుకు మండలంలో రెండో స్థానం సాధించినందుకు పిండిప్రోలు గ్రామ వాసులు స్వాతంత్ర్య సమరయోధులు తాతా కృష్ణమయ్య కమలమ్మ దంపతులు 5000 రూపాయలు, మాజీ పట్వారి కీర్తిశేషులు మా రావూరి జితేందర్ పుష్ప దంపతులు ఐదువేల రూపాయలు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం బిఎన్ జ్యోతి, టీ తులసి, వి వేణు, ఎస్ సుజాత, పి లలిత, టి సునీత, వలి, ఉమారాణి లక్ష్మణ్, గ్రామ పెద్దలు తాతా రవీందర్, రావూరి యాకోబ్ రావు, అడ్వకేట్ కల్లూరు శరత్, మాజీ ఎంపీటీసీ పులిగుజ్జు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగుల పెట్రోల్ బంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి:కలెక్టర్ సందీప్ కుమార్

-డిస్టిక్ అడ్మినిస్ట్రేషన్ ఫిల్లింగ్ స్టేషన్ తనిఖీ





రాజన్న సిరిసిల్ల ఆగష్టు 16(తెలంగాణ పత్రిక)

దివ్యాంగుల పెట్రోల్ బంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని బై పాస్ రోడ్ లో ఉన్న డిస్టిక్ అడ్మినిస్ట్రేషన్ ఫిల్లింగ్ స్టేషన్ ను కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న దివ్యాంగుల తో మాట్లాడి,వారికి ఎదురవుతున్న సాధక బాధలను అడిగి తెలుసుకున్నారు.అలాగే మరింత ముందుకు తీసుకొని వెళ్లడానికి టర్నోవర్ పెంచడానికి అన్ని ప్రభుత్వ వాహనాలను ఇక్కడే డీజిల్ పెట్రోల్ పోయించుకోవాలని అందరికీ సూచించాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం ను ఆదేశించారు.అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలు, వ్యక్తిగత వాహనాలు ఇక్కడ లభించే నాణ్యమైన, డీజిల్ పెట్రోల్ని తీసుకొని దివ్యాంగులకు ఆర్థిక పునరావాసంలో అందరూ భాగస్వాములు అవ్వాలని పిలుపు ఇచ్చారు.అలాగే ఇక్కడ ఉన్న పరిస్థితులను పరిశీలించి వ్యాపార దృక్పథంతో మరింత ముందుకు వెళ్లడానికి తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో కంట్రోల్ రూం ఏర్పాటు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

-24/7అందుబాటులో..వివిధ శాఖల అధికారులు
-వరద, వర్షం ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

రాజన్న సిరిసిల్ల ఆగష్టు 16(తెలంగాణ పత్రిక)

రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సంబంధిత అన్ని శాఖలను అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.లోతట్టు ప్రాంతాలలో లో లెవెల్ కాజ్ వే ల వద్ద అప్రమత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.రెవెన్యూ,పోలీస్,విద్యుత్, వ్యవసాయ,హెల్త్, పి.ఆర్, మిషన్ భగీరథ ఇతర శాఖల అధికారులు కంట్రోల్ రూంలో సేవలు అందిస్తున్నారని తెలిపారు.ఈ నెల 16వ తేదీ నుంచి 18వ తేదీ వరకు అధికారులు అందుబాటులో ఉండి,వర్షాలు,వరదలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు తగిన సమాచారం అందిస్తారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని, వరద ప్రభావిత ప్రజలకు సహాయం చేసేలా సేవలు అందిస్తారు.24 గంటలు ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని,ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు టోల్ ఫ్రీ నెంబర్ 1800 233 1495, వాట్సాప్ సెల్ నెంబర్ 9398684240 లను వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజలకు సూచించారు.జిల్లా, మండల స్థాయి అధికారులు తమ, తమ హెడ్ క్వార్టర్స్ , క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని,ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.



## భారీ వర్షాల నేపథ్యంలో సంగారెడ్డి జిల్లాలో హై అలర్ట్,ఎస్పీ ఆదేశాలు

సంగారెడ్డి ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం.

సంగారెడ్డి జిల్లా ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపిన సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతుష్ పంకజ్. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ప్రకటించారు. అధికారులు, సిబ్బంది 24/7 హెడ్క్వార్టర్లు అందుబాటులో ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని ప్రజలకు సూచించారు. ప్రమాదకరంగా మారిన చెరువులు, వాగుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అత్యవసర సాయం కోసం 100 లేదా 8712656739 నెంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.



## శ్రీకృష్ణాష్టమి పురస్కరించుకొని బాల బాలికలు శ్రీకృష్ణ గొల్లభామలు వేషధారణలో



తెలంగాణ పత్రిక ఆగస్టు 16

మునిపల్లి మండల్ కంకోల్ గ్రామంలో శ్రీకృష్ణాష్టమి పురస్కరించుకొని బాల బాలికలు శ్రీకృష్ణ గొల్లభామలు వేషధారణలో ఉట్టి కొట్టడం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శివశక్తి జిల్లా టీం కు ఆహ్వానం మేరకు వెళ్లడం జరిగినది శ్రీకృష్ణుని జననం గురించి మహేశ్వర్ తెలుగు ఉపాధ్యాయులు అందరికీ అర్థమయ్యేటట్లు ఉపన్యసించినారు కార్యక్రమంలో శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు మరియు జహీరాబాద్ శివశక్తి మండల అధ్యక్షులు వై సంగమేశ్వర్ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి హనుమాన్ మందిరంలో హనుమాన్ చాలీసా పారాయణం కూడా చేయడం జరిగినది కార్యక్రమంలో ఎక్కువ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## బొజ్జగూడెం తండా రైస్ మిల్లుల వద్ద భారీగా రోడ్డుపై వరద నీరు

-రైస్ మిల్లుల కాలువ అస్తవ్యస్తం, రోడ్డుపై నిలిచిన వరద నీరు -
-ప్రమాదకరంగా వాహనదారుల ప్రయాణం -

కోదాడ : ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక )



అనంతగిరి మండల పరిధిలోని బొజ్జ గూడెం తండా గ్రామ శివారులోనీ ఖమ్మం కోదాడ జాతీయ రహదారి రోడ్డు మార్గాన ఉన్న రైస్ మిల్లుల వద్ద రోడ్డుపై భారీ వర్షపు నీరు ప్రవహిస్తూ ఉండడం ఆ వరద నీరు కాస్త పోవటానికి రైస్ మిల్లులకు సంబంధించి సరైన డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో ఆ వరద కాస్త ఎటు పోలేని స్థితిలో రోడ్డుపై నిలిచి ప్రవహిస్తూ ఉండడంతో రోడ్డుపై వాహనాలు ఒకే వైపుగా ప్రమాదంగా ప్రయాణిస్తున్న వాహనాలు, తరచు రద్దీగా వాహనాలు తిరిగే రోడ్డు మార్గం, అదేవిధంగా తరచు ప్రమాదాలు జరుగు స్థలంలోనే ఈ విధంగా ఉండటం వలన ఎటువంటి ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు ఇప్పటికైనా ఈ రైస్ మిల్లుల డ్రైనేజీ వ్యవస్థపై అధికారులు ప్రత్యేక దృష్టి సాధించి చర్యలు తీసుకోవాలని వాహనదారులు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

గుండాల, తెలంగాణ పత్రిక:



ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం వద్ద జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎండి ఖలీల్, మాజీ జడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి, మాజీమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గిరి కత్తుల శ్రీనివాస్, చెన్నారెడ్డి నాగరాజు మచ్చ గిరి సాయి తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట మండల ప్రజల సూపు బీజేపీ వైపు

## బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట ఆగస్టు 16 తెలంగాణపత్రిక



చెన్నారావుపేట మండలం పత్తి నాయక్ తండా గ్రామా 210వ బూత్ అధ్యక్షులు బానోత్ వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన బానోత్ రవీందర్,బానోత్ గద్దర్(కిషన్),బానోత్ తిరుపతి,బానోత్ శ్రీనివాస్ ,బీజేవైఎం పార్టీకి చెందిన బానోత్ వినోద్,ధారావత్ గణేష్,బానోత్ వినోద్ భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్ష్యంలో బిజెపి పార్టీలో చేరిక %ొ%ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మన రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో నడవాలంటే బీజేపీతోనే సాధ్యమని పార్టీలో చేరుతున్న వారందరికీ ధన్యవాదాలు అలాగే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో ఎక్కువ స్థానాల్లో యువకులకే అవకాశం కల్పించి వారిని ప్రజాప్రతినిధులను చేస్తానని అన్నారు%ొ%ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్ ,సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య ,ప్రదాన కార్యదర్శులు మురహరి విజయ్ , కీసరి సాంబరాజు ,జిల్లా బీజేవైఎం కార్యదర్శి ఎర్ర రాజు ,ఉపాధ్యక్షులు కందాల చంద్రమౌళి , భుక్య లచ్చ నాయక్ , సదర్ లాల్ ,కాటి హరీష్,పడిదం హరి కృష్ణ, బానోతు నరేష్, మురహరి రంజిత్ సీనియర్ నాయకులు మండల ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు,మండల కమిటీ సభ్యులు,వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## వరద తాకిడికి చెరువు మత్తడి వల తెగి 10 లక్షల రూపాయల చేపల నష్టం



కోదాడ : ఆగస్టు 16(తెలంగాణ పత్రిక)

ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కోదాడ మండలం రెడ్లకుంట గ్రామంలోని సత్యనారాయణ చేపల వ్యాపారికి భారీ నష్టాన్ని మిగిల్చింది. అకాల వర్షాలకు చెరువుకు భారీగా వరదనీరు వచ్చి చేరడంతో వరద తాకిడికి చెరువు కట్ట అలుగుకు ఏర్పాటు చేసిన ఇనుప జాలీలు వరద తాకిడికి కొట్టుకుపోయాయి. చెరువులోని చేపల రక్షణకు ఏర్పాటు చేసిన ఇనుప జాలీలకు పెద్దఎత్తున వరద వచ్చి తాకడంతో పూర్తి గా జాలీలు, వలలు కొట్టుకుపోయ్యాయి.దీనితో. ఆ వ్యాపారికి సుమారు 10 లక్షలు విలువైన చేపలు వరదల్లో కొట్టుకుపోయాయి కన్నీటి పరియంతం అయ్యాడు.తనకు జరిగిన నష్టాన్ని అంచన వేసి ప్రభుత్వం స్పందించి వెంటనే ఆదుకోవాలని చేపల వ్యాపారి సత్యనారాయణ కోరారు.

## మందమర్రిలో భారీ వర్షం

మందమర్రి టౌన్ ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక)



గత మూడు సంవత్సరాల నుండి ఇదే పరిస్థితి పట్టించుకోని సింగరేణి సివిల్ అధికారులు మందమర్రి రెండవ జోన్ గర్ల్స్ హై స్కూల్ రోడ్డులోని సింగరేణి కార్మికుల ఇండ్ల లోకి చేరిన వరద నీరు, తడిసి ముద్ద అయిన వంట సమాగ్రీ, చిన్నారులతో అరచేతి లో ప్రాణాలతో కుటుంబ సభ్యులు గతంలో పలు మార్లు కంప్లైంట్ ఇచ్చిన పట్టించుకోని సింగరేణి సివిల్ అధికారులు.

## పంచముఖి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన

తుర్కపల్లి, ఆగస్టు 16( తెలంగాణ పత్రిక)



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ఈనెల 21న పంచముఖి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విగ్రహ దాత కోల సుగుణమ్మ ఆంజనేయులు తెలిపారు..ఈనెల 21న ఉదయం స్థాపిత దేవత హవనం ,మూల మంత్ర జపం ,కుంబాభిషేకం ,గర్త సంస్కారం అనంతరం శ్రీ పాండురంగ ఆశ్రమ వేద పండితులచే యంత్ర ప్రతిష్టా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు .అనంతరం దృక్పలి, పూర్ణాహుతి, బృత్విక్ సన్మానం, బ్రాహ్మణ ఆశీర్వచనం ,అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 25 అడుగుల పంచముఖి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హనుమాన్ దీక్ష పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ హాజరవుతున్నారని తెలిపారు.ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్రస్థాయి అధికారులు



బిక్నూర్ టౌన్, ఆగస్ట్ 16 (తెలంగాణ పత్రిక)

బిక్నూర్ పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్రస్థాయి అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. రాష్ట్రస్థాయిలోని అధికారులైన డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, డి, ఎం ఈ నరేంద్ర కుమార్, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ తనిఖీలు నిర్వహించారు. ఆరోగ్య కేంద్రంలోని మందుల నిలువ గదులను, రక్త పరీక్షలు చేసే కేంద్రమును, వార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రాథమిక కేంద్ర వైద్యురాలైన డాక్టర్ హేమిమాను ఏప్రిల్ నుండి ఈరోజు వరకు వచ్చిన డెంగ్యూ కేసుల వివరాలను ప్రతిరోజు చేసే రక్త పరీక్ష వివరాలను మందుల నిల్వలను ఏ వ్యాధితో బాధపడుతూ అడ్మిట్ అవుతున్న పేషెంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో ముఖ్యంగా ఈ వారం రోజులు తీవ్రమైన వర్షాలు ఉన్న నేపథ్యంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఈ పది రోజుల్లో ప్రసవమునకు ఉన్న గర్భిణీ స్త్రీల వివరాలను అడిగి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. మందుల నిల్వలను తగినంత నిల్వ ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి డాక్టర్ని ప్రశంసించి వెళ్ళినారు.

# పరవళ్ళు తొక్కుతున్న గూడూరు పాకాల వాగు

-కురుస్తున్న భారీ వర్షాలకు పాకాల వాగు కు పోటెత్తుతున్న వరద ఉధృతి

-ప్రమాదాలు జరగకుండా పోలీసు వారి ఆధ్వర్యంలో పాకాల వాగుకు ఇరువైపులా ముళ్ళ కంచెలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 16. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-





మహబూబాబాద్ జిల్లా, గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలలో నాలుగైదు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పాకాల చెరువుకు పోటెత్తుతున్న వరద ఉధృతితో, ఇంతకు ముందు నుండే పాకాల చెరువు అలుగు పోస్తున్న కారణం చేత, అదేవిధంగా పాకాల నుండి గూడూరు మధ్యగల చెరువులు కుంటలన్ని అలుగులు పోస్తున్న కారణం చేత, గూడూరు మీదుగా పారుతున్న పాకాల వాగు బ్రిడ్జి పై మీదుగా భారీ నీటి ప్రవాహం ఉద్రితితో, పొంగి పొర్లుతూ ప్రవహిస్తుండడంతో, గూడూరు మండల కేంద్రానికి పలు గ్రామ పంచాయతీలకు తాత్కాలికంగా రాకపోకలు నిలిచిపోయాయి. దీనితో అప్రమత్తమైన పోలీస్ అధికారులు ప్రమాదాలను నివారించే ఉద్దేశంతో, గూడూరు పాకాల వాగుకు ఇరువైపులా ట్రాక్టర్లను, కంపను అడ్డుగా వేసి, బ్రిడ్జి పై భాగం నుండి ప్రవహిస్తున్న నీటి ప్రవాహం మీదుగా ప్రజలు తాటుతూ ప్రమాదాల బారిన పడకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పోలీసు వారి ఆధ్వర్యంలో, పలు గ్రామ పంచాయతీల సిబ్బంది సహాయ సహకారాలతో, కట్టుదిట్టంగా బందోబస్తును ఏర్పాటు చేశారు. బ్రిడ్జిపై నుండి పాకాల వాగు ప్రవహిస్తున్న కారణం చేత, రాకపోకలు నిలిచిపోవడంతో నానావస్థలు పడుతున్న ప్రజలు. ఈ భారీ వర్షాలు తగ్గుముఖం పడితే సరే సరి, ఇదే విధంగా ఎడతెరుపు లేకుండా కురుస్తే, మరో రెండు, మూడు రోజులు మండల కేంద్రానికి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉంది. పాకాల వాగు పై నుండి నీటి ప్రవాహం తగ్గేంత వరకు, ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని, చాపల వేటకు గాని, పాకాల వాగు పై నుండి దాటే ప్రయత్నాలను ప్రజలు విరమించుకోవాలని, పోలీసు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# వర్షాల వల్ల దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవాలి

-సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి.

నేరేడుచర్ల ఆగస్టు 16 తెలంగాణ పత్రిక



ఇటీవల కురిసిన వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను స్థానిక అధికారులు సందర్శించి నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు ఆయన నేరేడుచర్ల మండలంలోని గంట వారి గూడెం గ్రామంలో దెబ్బతిన్న వరి పొలాలను సందర్శించిన అనంతరం మాట్లాడుతూ..... గ్రామానికి చెందిన రావుల సత్యం అనే రైతుకు సంబంధించిన నాటు వేసిన పొలం పూర్తిగా ధ్వంసం అయిపోయిందని, కల్వర్టు తెగిపోయి సుమారు నాలుగు నుంచి ఐదు లారీల కంకర పొలం నిండా కమ్మి వేసిందని అలాగే ఇసుక మేట వేసిందని, కల్వర్టుకు కింది బాగానవున్న అనేక పొలాలు ధ్వంసం కావడం విచారకరామని అందువల్ల వ్యవసాయ అధికారులు నష్ట అంచనావేసి తగిన పరిహారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి సంవత్సరం ఆ కల్వర్టు వల్ల రైతాగానికి నష్టం వాటిల్లుతుంది తక్షణమే వంతెనకు ఖానాలు నిర్మించాలని ప్రస్తుతం ఉన్నగూనల వల్ల నష్టం జరిగిందని, పొలంలో పేరుకుపోయిన కంకర మరియు ఇసుక తీసివేస్తానికి వేలాది రూపాయలు ఖర్చవుతుందని ఈ సంవత్సరం పంట పూర్తిగా పోయినట్లేనని అందుకు పెట్టుబడి తో పాటు పంట నష్టాల్ని అంచనా వేయాలని, నేరేడుచర్లకు కల్వలదీన్న గ్రామానికి రోడ్డు తెగిపోవడం వల్ల రాకపోకలు మూసుకుపోయాయి అని తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టి రాకపోకలు యధావిధిగా జరిగేటట్లు చూడాలని రైతులు వ్యవసాయం చేసుకొనేందుకు ట్రాక్టర్ కూడా వెళ్ళే పరిస్థితి లేదని సుమారు పది కిలోమీటర్ల చుట్టూ తిరిగి రావాల్సి వస్తుందని వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేసి రాకపోకలను పునరుద్ధరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పొలాలను పరిశీలించిన వారిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను సామాజిక కార్యకర్త శీలం వీరేంద్ర నాయుడు ఉన్నారు.

## ఇచ్చోడ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ శ్యామల దేవి

-జిల్లా వైద్యాధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 16 :-





ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండలంలోని స్థానిక పిహెచ్సి ఆసుపత్రిని శనివారం రోజునా జిల్లా అదనపు కలెక్టర్ శ్యామల దేవి అలాగే జిల్లా వైద్యాధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పర్యవేక్షించారు. శు క్రవారం రోజు రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వరద నీరు చేరడం వలన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పర్యవేక్షించి తగు జాగ్రత్తలు తెలియజేశారు. మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ ముందస్తు జాగ్రత్తగా ముగ్గురు డెలివరీ అయిన గర్భవతులను గుడిహత్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించడం జరిగింది. అలాగే మరొక గర్భవతి డెలివరీ కోసం రిమ్స్ కి పంపించడం జరిగింది. తెలియజేశారు.

## సోనాల మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క జన్మదిన వేడుకలు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 16 :-



ఆదిలాబాద్ జిల్లా ఆదివాసి ముద్దుబిడ్డ ప్రజల మనిషి అనునిత్యం ప్రజల కోసం ముందుండి హక్కులకై పోరాడే నాయకురాలు టి పి సి సి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క గారి జన్మదినం సందర్భంగా నేడు సోనాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి జన్మదినాన్ని ఘనంగా పురస్కరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు గాజుల పోతన్న, రమేష్ బత్తుల , మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తినినుండి, నేడు టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ఎదగడం చాలా గర్వకారణం అని, ఎన్నో ఆదివాసి ఉద్యమాలు చేసి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారని వారు రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చెట్ల పెల్లి అనిల్ సీనియర్ నాయకులు గాజుల పోతన్న, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, సీనియర్ నాయకులు, రామాయ్ రాము, కసిరే పోతన్న, అమృత్ రావు పాటిల్, కొల్లూరి అనిల్, నారాయణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ నాయకుడికి అంతిమ వీడ్కోలు పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నర్సంపేట ఆగస్టు 16 తెలంగాణపత్రిక






నర్సంపేట పట్టణం 18వ వార్డుకి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు షేక్. మక్బూల్ నిన్న రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా నేడు ఆయన మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన టి పి సి సి సభ్యులు పెండెం రామానంద్ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేస్తూ ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు .ఈ యొక్క కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ , నర్సంపేట పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మాజి కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవి,పంబి వంశీ కృష్ణ , ఉపాధ్యక్షుడు దేవాండ్ల రాంబాబు,పట్టణ ప్రధాన కార్యదర్శి బైరీ మురళి , నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్,కార్యదర్శి గిరగాని రమేష్, ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, 20వ వార్డు అధ్యక్షుడు రామగోని శ్రీనివాస్,నర్సంపేట పట్టణ జమ మస్జీద్ అధ్యక్షుడు మీర్జా మసూద్ అలిబెగ్, నియోజక వర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు డిష్ బాబా,సీనియర్ నాయకులు లక్కర్సు రమేష్, నాగెల్లి సారంగ గౌడ్,రామగోని సుధాకర్ ,కందికట్ల వీరేశ్,మనోజ్ కుమార్ , ముప్పరపు రాజేందర్, హరీఫ్, శివ,నర్సంపేట సోషల్ మీడియా ఇంచార్జ్ వరంగల్ విక్రమ్ సాయి తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాలలో ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసిన రూరల్ పోలీసులు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 16





వారి నుంచి 12 తులాల బంగారం, ఒక కారు, రూ.15 వేల నగదు, 3 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు.మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించిన జగిత్యాల డీఎస్పీ రఘు చందర్.నేరస్థులు వనం పాపయ్య, వనం రాము దాసరి రవిని అరెస్ట్ చేసిన పోలీసులు.జగన్నాథం కృష్ణ అనే నిందితుడు పరారీ లో ఉండగా వెతుకుతున్నాం అని విలేకరుల సమావేశంలో వెల్లడించిన పోలీసులు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల్లో వేగంగా అభివృద్ధి పనులు

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి
-ఆరుట్లలో మహారాజ్ యువజన సంఘం
భవనానికి స్లాబ్ నిర్మాణం

మంచాల ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక ):-



ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాలలో అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం ఆరుట్ల గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో మంజురైన రూ. 5 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న మహారాజ్ యూత్ యువజన సంఘం భవనానికి స్లాబ్ వేయడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా అధిక నిధులు తెచ్చి అభివృద్ధిలో ముందంజలో ఉంచుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్,కాంగ్రెస్ పార్టీనాయకులు మార సురేష్,బుట్టి కృష్ణ,కంబాలపల్లి బుగ్గరాములు,పంబాల శివకుమార్,నూకం మల్లేష్,బైకని ఐలయ్య,నూకం జంగయ్య,నూకం రాయుడు,నూకం యాదయ్య,ఆవ,శ్రీశైలం,నూకం రాజు,ఆవ విగ్నేష్,తలారి నాగరాజు,నూకం రమేష్,తలారి శంకరయ్య,నూకం భాస్కర్,చీమర్ల లింగం,చీమర్ల శ్రామిక్,బోయిని పవన్ వెంకట్ రెడ్డి,బోయిని ప్రశాంత్,నూకం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంలో సైతం విధులు నిర్వహిస్తున్న విద్యుత్ అధికారి

-అసిస్టెంట్ లైన్ మెన్ సబ్బని గోపి

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 16 :-



ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలో మర్లపేల్లి పట్నాపూర్,ఫీడర్లకు అసిస్టెంట్ లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న సబ్బని గోపి విధుల పట్ల తనదైన శైలితో ముద్ర వేసుకుంటున్నారు. మర్లపల్లి పట్నాపూర్ ఫీడర్లకు సంబంధించిన చుట్టుపక్కల 18 గ్రామాలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ విద్యుత్ అంతరాయం కలగకుండా గిరిజన గ్రామాలకు సైతం రాత్రి,పగలు తేడా లేకుండా సేవలందిస్తున్నారు.వివరాలకు వెళ్తే శనివారం అధిక వర్షం ప్రభావం వల్ల మార్లపెల్లి గ్రామనికి సమీపంలో వాగు వరద ఉధృతి అధిక అధికంగా కావడంతో,వాగు పొంగిపొర్లు ఉండటంతో వాగులో ఉన్న 11 కెవి విద్యుత్ లైన్ వైర్ తెగి పడిపోవడం తో చుట్టు ప్రక్కల ఎనిమిది గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న విద్యుత్ అధికారి అట్టి వానలో సైతం విధులపట్ల నిబద్దత తో విధులు నిర్వహించి.తెగి పడిపోయాన లైన్ ను రిపేర్ చేసి తిరిగి పునరుద్దరణ చేసి ఎనిమిది గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయడం జరిగింది. ఎటువంటి అపాయం జరగకుండ తక్షణమే స్పందించి లైన్ క్లియర్ చేసి న విద్యుత్ అధికారి గోపి కి ఎనిమిది గ్రామాల ప్రజలు అభినందనలు తెలిపారు.అంతే కాకుండా 15ఆగస్టు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా టిజీ ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ వరంగల్ చేతులమీదుగా ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్నందున పలువురు అభినందించారు వీరి సేవలను కొనియాడారు.

# మహిళలు వ్యాపారంలో రాణించాలి స్వయం సమృద్ధి సాధించాలి

-మండల కేంద్రంలో విజయలక్ష్మి గ్రామ సమైక్య మహిళ శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు
-హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 16





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజున విజయలక్ష్మి గ్రామైఖ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల విక్రయ కేంద్రమును జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా. ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు చేసుకునే అవకాశం పొందిన మహిళలు వ్యాపారంలోనూ రాణించాలని, స్వయం సమృద్ధి సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమమని వెల్లడించారు. మహిళా సంఘాల బాధ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని కోరారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని స్పష్టం చేశారు. అనవసర ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని సూచించారు. జిల్లాకు సరిపడా యూరియా నిలువలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టివిజయ, డిఆర్ డిఓ శేషాద్రి తహశీల్దార్ మారుతి రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రా వాళ్లు కాదు..ఇక మార్వాడీ గో బ్యాక్..

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్16తెలంగాణ పత్రిక :



తెలంగాణలో ఇప్పుడు ఆంధ్ర వ్యతిరేకత ఉద్యమం అంతగా క్లిక్ కావడం లేదని అనుకుంటున్నారేమో కానీ ఇప్పుడు కొత్తగా మార్వాడీ గో బ్యాక్ అనే నినాదాన్ని అందుకుంటున్నారు. మెల్లగా సోషల్ మీడియాతో ప్రారంభించి రోడ్ల మీదకు తెచ్చేలా ప్లాన్లు ప్రారంభమయ్యాయి. తెలంగాణలో ఎక్కడ చూసినా మార్వాడీలు ఉంటారు. అన్ని వ్యాపారాలూ వారే చేస్తూంటారు. వారిపై ప్రజల్లో అసహనం కలిగిస్తే చాలు ఓట్ల వర్షం కురుస్తోందని ప్లాన్ చేసుకునే రాజకీయాలు ప్రారంభమవుతున్నాయి. ఆంధ్రా వాళ్ల కన్నా ఇప్పుడు మార్వాడీలపై అసహనం పెంచడం సులువు అనుకుంటున్నారు. హైదరాబాద్ శివారులో ఒక దుకాణం వద్ద మార్వాడీ వ్యాపారులు ఒక స్థానిక వ్యక్తిపై వాహనం పార్కింగ్ విషయంలోజరిగిన వివాదంలో దాడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ సంఘటన సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది, దీనితో "మార్వాడీ గో బ్యాక్" అనే నినాదం ప్రారంభమయింది. మెల్లగా ఇది అన్ని ప్రాంతాలకు విస్తరిస్తోంది. స్థానిక వ్యాపారులు మార్వాడీలు తమ చిన్న వ్యాపారాలను ఆక్రమిస్తూ, స్థానికుల జీవనోపాధిని దెబ్బతీస్తున్నారని ఆరోపిస్తూ నిరసనలు చేపట్టారు. కొన్ని ప్రాంతాల్లో ఈనెల 18న స్వచ్ఛంద బంద్‌కు పిలుపునిచ్చారు.

-తెలంగాణలో ఎక్కడ చూసినా మార్వాడీల వ్యాపారులు... వీరుతో చాలా ముప్పు..

తెలంగాణలో మార్వాడీ వ్యాపారులు ప్రతి చిన్న సందులోనూ ఉన్నారు. ఇప్పుడు కిరాణా దుకాణాలు నిర్వహించేది కూడా మార్వాడీలే. ఇక నిర్మాణ సామాగ్రి దగ్గర నుంచి హోటళ్ల వరకూ అన్నింటిలోనూ వారు కనిపిస్తున్నారు. వీరి వల్ల స్థానిక తెలంగాణ వ్యాపారులు, ముఖ్యంగా చిన్న వ్యాపారులు, మార్వాడీలు తమ వ్యాపార అవకాశాలను ఆక్రమిస్తున్నారని, తద్వారా తమ జీవనోపాధి దెబ్బతింటోందన్న అసంతృప్తిలో ఉన్నారు. అయితే ఇప్పటి వరకూ గో బ్యాక్ మార్వాడీ అనే నినాదం ఊపందుకోలేదు. కానీ ఓ పార్కింగ్ వివాదంతో ఇది సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇప్పుడు రాజకీయ వేదిక మీదకు వస్తోంది..

-మార్వాడీలు దేశ ప్రజలేనంటున్న బిజేపీ..

ఈ తరహా ప్రచారంపై బీజేపీ అసహనం వ్యక్తం చేస్తోంది. మార్వాడీలను లక్ష్యంగా చేయడం కంటే, అక్రమ బంగ్లాదేశీలు , రోహింగ్యాలపై దృష్టి పెట్టాలని, ప్రతి భారతీయుడికి దేశంలో ఎక్కడైనా వ్యాపారం చేసే రాజ్యాంగబద్ధమైన హక్కు ఉందని బీజేపీ నేతలు అంటున్నారు. ఈ ప్రచారాన్ని రాజకీయంగా ప్రేరేపితమైనదిగా చిత్రీకరిస్తూ, హిందూ ఐక్యతను దెబ్బతీసే కుట్రగా పేర్కొంటున్నారు. బీజేపీ మార్వాడీలకు మద్దతు ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ ఇతరుల్ని రెచ్చగొడుతోందని అంటున్నారు. అయితే ఇప్పటి వరకూ నేరుగా కాంగ్రెస్ ఈ వివాదంపై స్పందించలేదు. మార్వాడీ గో బ్యాక్ నినాదం ఊపందుకునే అవకాశాలే ఉన్నాయి. ఇలాంటి అవకాశం వస్తే రాజకీయ పార్టీలు వదిలి పెట్టవు. ఆంధ్రాపై ఉన్న వ్యతిరేకతను పెంచి సునామీలా మార్చి రాష్ట్ర విభజన చేయగలిగారు. ఇప్పుడు అది పెద్దగా వర్కవుట్ అవలేదు. వీధివీధినా వ్యాపారాలను కైవసం చేసుకున్న మార్వాడీల పై చాలా కాలంగా జరుగుతున్న చర్చను ఇప్పుడు రాజకీయ వివాదంగా మార్చు కోవడం ఖాయమని అనుకోవచ్చు..

# కారుణ్య జ్యోతి పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

నల్లబెల్లి ఆగస్టు 16 తెలంగాణపత్రిక

నల్లబెల్లి మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి ఉన్నత పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. బాలికలు గోపికలుగా, చిన్నారి బాలురు కృష్ణుని వేషధారణలో అలరించారు. అందరం ఉట్టి కొట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చప్పట్లతో వారిని ఉత్సాపరచారు. కేరింతలు కొట్టారు. విద్యార్థులంతా నృత్యాలు చేశారు. ముఖ్య అతిథులుగా ఆర్ ఎస్ ఎస్ మండల సంయోజక్ మార్త మార్కండేయ , బాధ్యులు సుదగాని ప్రమోద్ గౌడ్, మురికి మనోహర్, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ కందుల కుమారస్వామి, ఉపాధ్యాయులు రాజేందర్, రాజా సాహెబ్, శంకర్, మోహన్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# యాదవ భవన్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొన్న జంపన ప్రతాప్

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్16తెలంగాణ పత్రిక :





దుష్ట శిక్షన శిష్ట రక్షణ కు శ్రీ కృష్ణుడు అవతరించిన రోజని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ పేర్కొన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా న్యూ బోయినపల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో నేతాజీనగర్ యాదవ భవన్ లో వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ గో పూజ,శ్రీ కృష్ణ పతాకవిష్కరణ,హెూమం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ భగవద్గీత లో శ్రీ కృష్ణుడు బోధించినట్లుగా ప్రశాంతమైన మనస్సుతో ధైర్యం తో కష్టాలు ఎదురుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల మల్లేష్ యాదవ్, ఆలూరి వెంకటేష్ యాదవ్, ముకేశ్ యాదవ్, మహేందర్ యాదవ్,అరుణ్ యాదవ్,శశి రాజ్ యాదవ్,దయానంద్ యాదవ్,సిహేచ్. వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.ు

# శ్రీకృష్ణ పరమాత్ముడి ఆశీస్సులు అందరిపై ఉండాని జక్కుల మహేశ్వర రెడ్డి

-యాదవ భవన్ లో భక్తి శ్రద్ధలతో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు..

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్16తెలంగాణ పత్రిక :





కృష్ణుని బాల్య క్రీడలను గుర్తు చేసుకుంటూ,దేశవ్యాప్తంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు అన్ని బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర రెడ్డి అన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా న్యూ బోయినపల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో నేతాజీనగర్ పెద్దతోకట్ట యాదవ భవన్ లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జక్కుల మహేశ్వర రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు,హెూమంకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ యశోదా శ్రీకృష్ణుని ఆశీర్వాదం ఎల్లవేళలా మనందరిపైన ఉండాలని కోరుకుంటూ,ప్రజలందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శు భాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా యాదవ్ సంఘ నాయకులు మహేశ్వర్ రెడ్డికి శాలువా కప్పిసన్మానించారు. ఈ కార్యక్రమం లో శ్రీరాములు యాదవ్, అరుణ్ యాదవ్, ముఖేష్ యాదవ్,విష్ణు యాదవ్,శశి యాదవ్,శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

# మన గాన కోకిల రాష్ట్రస్థాయి పాటల పోటీలో ప్రధమ బహుమతి

-రాష్ట్రస్థాయి పాటల పోటీలో ప్రథమ బహుమతి పొందిన పెద్దపంగా నవ్య

నేరేడుచర్ల ఆగస్టు 16 తెలంగాణ పత్రిక



శనివారం హైదరాబాదులో ని చిరంజీవి పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి పాటల పోటీలో భాగంగా సెమీఫైనల్ లో పాటల పోటీ కార్యక్రమంలో మొదటి విజేతగా ఎంపికైన మన సూర్యపేట జిల్లా వాసి పెద్దపంగ నవ్య సోమవారం గ్రామం నేరేడుచర్ల మండలం సూర్యాపేట జిల్లా రాష్ట్రస్థాయి పాటల పోటీలో ప్రథమ బహుమతి పొందినందుకు గాను కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు.

# జలదిగ్బంధంలో ఓటాయి రేణ్యా తండ

-కొత్తగూడ మండల ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 16. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబబాద్ జిల్లా, కొత్తగూడ మండలం లో నిర్విరామంగా కురిసిన భారీ వర్షాలకు పొంగి ప్రవహిస్తున్న గుంజేడు వాగు, రాళ్ల తెట్టేవాగు, చింత వాగు,గాదేవాగు, కొత్తపల్లి వాగులు, పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు. జలదిగ్బంధంలో ఓటాయి రేణ్యా తండాలో ఇళ్ల లోకి చేరిన వరద నీరు. రాళ్లతోటే వాగు వద్ద నిలిచిపోయిన ఆర్టిసి బస్సు. పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో నానావస్థలు పడుతున్న కొత్తగూడ మండల ప్రజలు. చేపల వేటకు ఎవరు వెళ్ళవద్దని, వాగులుదాటడానికి ఎవరు కనీసం ప్రయత్నించవద్దని, ఎలాంటి సాహసాలు చేయవద్దని, అవసరమైతే తప్ప బయటికి కూడా రాకూడదని, ఎంత అత్యవసరమైన పనులు ఉన్న తప్పనిసరిగా వాయిదా వేసుకోవాలని, కొత్తగూడ సబ్ - ఇన్ స్పెక్టర్ రాజ్ కుమార్ కొత్తగూడ మండల ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. అంతేకాకుండా వాగుల వద్ద కట్టుదిట్టంగా సిబ్బందిని కూడా ఏర్పాటు చేశారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# స్వాతంత్ర వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు దత్తుపటేల్

తెలంగాణ పత్రిక : ఆగస్టు16



రాయికోడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని హులగేరా గ్రామంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో గ్రామస్తులతో, విద్యార్థులతో కలిసి పాలు పంచుకోవడం జరిగింది.

## పెయింటర్లకు అవగాహన సదస్సు

ముస్తాబాద్ ఆగష్టు 16(తెలంగాణ పత్రిక)



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో సిరి ట్రేడర్స్ యజమాని ఆది లక్ష్మణ్ ఆధ్వర్యంలో జె ఎస్ డబ్ల్యూ పెయింట్స్ వారిచే మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పెయింటర్స్ కు స్థానిక దత్త సాయి గార్డెన్స్ లో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జె ఎస్ డబ్ల్యు పెయింట్స్ ప్రతినిధి ప్రణీత్ మాట్లాడుతూ పెయింటర్లకు మరియు కాంట్రాక్టర్లకు పెయింట్స్ వాడకంలో మెలుకువలను వివరించారు.కంపెనీ ద్వారా పెయింటర్లకు వచ్చే స్కీములను, వివిధ రకాల రంగుల నాణ్యతకు, మన్నిక,దీర్ఘ కాలికత కు సంబంధించిన విషయాలను గురించి చెప్పారు. వినియోగదారులతో రంగుల ఎంపిక, నాణ్యత వంటి విషయాలను ఎలా వివరించాలో తెలియచెప్పారు.జె ఎస్ డబ్ల్యు పెయింట్స్ ద్వారా నెల,త్రైమాసిక,వార్షిక పథకాలను చెప్పారు.అనంతరం సిరి ట్రేడర్స్ ప్రొప్రైటర్ ఆది లక్ష్మణ్ మాట్లాడుతూ జెఎస్ డబ్ల్యూ పెయింట్స్ కంపెనీ పెయింటర్లకు మరియు కాంట్రాక్టర్లకు పాయింట్స్ రూపంలో మంచి బహుమతులను పొందే అవకాశం ఉందని,పెయింటర్ తనకు రోజువారి కూలీ ద్వారానే వచ్చే డబ్బులు కాకుండా ఈ పాయింట్స్ ను ఉపయోగించుకొని ఇంకా ఎక్కువ డబ్బులు పొందవచ్చునని ఈ అవకాశాన్ని పెయింటర్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెయింటర్స్ ఈ పెయింట్స్ ను వినియోగించడంలో తమ అనుభవాలను వివరించారు.కార్యక్రమం అనంతరం పెయింటర్స్ కి గొడుగుల వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో జె ఎస్ డబ్ల్యూ పెయింట్స్ కంపెనీ ప్రతినిధి ప్రణీత్, ముస్తాబాద్ జెఎస్డబ్ల్యూ డీలర్ ఆదిలక్ష్మి సురేష్, తాటకర్ల వేణు, అనమేని నవీన్ మరియు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పెయింటర్లు పాల్గొన్నారు.

# వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినికి నగదు పురస్కారం



వేములవాడ, ఆగస్టు,16, తెలంగాణ పత్రిక.



ఈరోజు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ చెరకు శరత్ కుమార్ గారు .. గత విద్యా సంవత్సరంలో కళాశాల లో అత్యధిక మార్పులు సాధించిన కుమారి జోగం రేణు శ్రీ విద్యార్థినినీ నగదు పురస్కారంతో సత్కరించారు. ఈ విద్యార్థిని ఎంపీసీలో 1000 మార్కులకు గాను 980 మార్కులు అత్యధికంగా సాధించారు. తెలంగాణ ఈఏపిసిఈటి లో మంచి ర్యాంకు సాధించి సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో ప్రస్తుతం ఇంజనీరింగ్ చదువుతుంది. తెలంగాణ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ జాయింట్ సెక్రెటరీ(అకాడమిక్స్), శ్రీమతి వసుంధర గారు ప్రత్యేకంగా రూపాయలు1116 లు పురస్కారాన్ని అందించారు. కళాశాల అధ్యాపక బృందం అందరూ ప్రోత్సాహంగా 4000 రూపాయలు ప్రోత్సాహకంగా అందించారు.ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల డిఐఈఓ శ్రీనివాస్ గారు మరియు వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శేఖర్, అంజయ్య, దేవయ్య, మహేందర్, రవీందర్, జై భారత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, గోపి, సంతోష్, అశోక్, వెంకటేశ్వర్లు, నరసింహమూర్తి మహిళా అధ్యాపకులు స్వప్న, అరుణ, లతా, మంగ, జ్యోతి మరియు కార్యాలయ సిబ్బంది సంధ్య, రాజు, లక్ష్మి తదితరులు అభినందించారు.

# పాత్రికేయ రిపోర్టర్ల ను అవమాన పరిస్తే సహించేది లేదు

- కమలాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఆగస్టు 16)



పాత్రికేయ మీడియా, విలేకర్లపై అసభ్యపదజాలం తో సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న జంగిలి రాజేష్ అనే వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో సీఐ ఈ హరికృష్ణ కి కంప్లైంట్ చేసిన అనంతరం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కమలాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్ మాట్లాడుతూ సమాజం లో కీలక పాత్ర పోషించే పాత్రికేయ మీడియా విలేకరులను కించపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదని ఆయన అన్నారు. నేటి సమాజం లో పాత్రికేయులది కీలకమైన పాత్ర అని పాత్రికేయ మీడియా విలేకరులను దూషిస్తూ అవమానపరుస్తూ సోషల్ మీడియాలో గాని వాట్సాప్ గ్రూపులలో గాని పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలకు అర్హులవుతారని ఆయన అన్నారు. కమలాపూర్ కి చెందిన జంగిలి రాజేష్ అనే వ్యక్తి పాత్రికేయులను , పాత్రికేయ వృత్తిని అవమాన పరుస్తూ విలేకరులకు ఉండే భావ ప్రకటన స్వేచ్ఛ హక్కును భంగం కలిగించే విధంగా అసభ్య పదజాలంతో పాత్రికేయ మిత్రులను జంతువులతో పోలుస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ శునకానందం పొందుతున్నాడని అతనిపై పోలీసులు తగు చర్యలు తీసుకుని చట్టపరమైన జర్నలిస్ట్ అట్రాసిటీ కేసు నమోదు చేసి శిక్ష పడేలా చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. విలేకరులని ఏ వ్యక్తి గాని అవమానపరిచే విధంగా మాట్లాడితే ఇకనుండి సహించేది లేదని వారికి చట్ట పరంగా తగు బుద్ధి చెబుతామని ఆయన అన్నారు.

# సిపిఎం పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

-సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బోల్లం అశోక్

పాలకుర్తి, తొర్రూరు (తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య :



ఆగస్టు 22,23 తేదీలలో తొర్రూరు మండల కేంద్రంలో తిరుమల ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఎం పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. శనివారం సిపిఎం పార్టీ మండల కార్యాలయంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మార్క సాంబయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బోల్లం అశోక్ మాట్లాడుతూ, తొర్రూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా స్థాయి శాఖ కార్యదర్శిల శిక్షణ తరగతులను జిల్లాలో అన్ని మండలాలలో ఉన్నటువంటి జిల్లా నాయకత్వం, శాఖ కార్యదర్శిలు అందరూ హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. బిజెపి ప్రభుత్వం మతం, మత విశ్వాసాల పేరుతో పరిపాలన కొనసాగిస్తుందని వారు అన్నారు. దేశంలో ఇప్పటికే అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుందని, బీహార్ లో 65 లక్షల ఓట్లను అక్రమంగా ఎలాంటి ఆధారాలు లేకుండా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఉపయోగించుకొని ఓట్లను తీసివేసి ప్రజల హక్కులను, ప్రజాస్వామ్య విలువలను అవహేళన చేస్తున్నారని వారు ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీ లోఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపిస్తే కేంద్ర ప్రభుత్వం మాత్రం బీసీ రిజర్వేషన్లను ఒప్పుకుంటానికి సిద్ధంగా లేకపోవడం చాలా విడ్డూరమని వారు అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక న్యాయం, మిగతా రాష్ట్రాలలో ఒక న్యాయమా అని వారు ప్రశ్నించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికే బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం జరిగింది. బీసీ రిజర్వేషన్లు ముస్లిం లు కూడా ఉన్నారు కాబట్టి మేము ఒప్పుకోవడం లేదు అని అనడం ఎంతవరకు సమంజసం అని వారు ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. బిజెపి పార్టీ మత విశ్వాసాలను, మూఢవిశ్వాసాలను తిప్పికొట్టాలంటే నాయకులకు తరఫీదు అవసరమని ఇలాంటి రాజకీయ శిక్షణ తరగతులు నాయకత్వాన్ని చైతన్యం కావడానికి ఉపయోగించుకోవాలి వారు అన్నారు. ఆగస్టు 22 23 తేదీల్లో తొర్రూరు పట్టణ కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్ లో జరిగే జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎం డి యాకుబ్, మండల నాయకులు డొనక దర్గయ్య, జమ్ముల శ్రీను, నాగన్న, సోమిరెడ్డి, తాళ్ల వెంకటేశ్వర్లు, సాయిమల్లు, ఉమగాని యాకయ్య, ధరావత్ యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# సెంటిమెంట్ రాజకీయాలతో ప్రజా సమస్యలను విస్మరిస్తున్న ప్రభుత్వాలు

-వరంగల్ సమగ్ర అభివృద్ధికి ప్రజా పోరాటాలే శరణ్యం

-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

వరంగల్ జిల్లా ఆగస్టు 16 తెలంగాణపత్రిక



ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెంటిమెంట్ రాజకీయాలతో ప్రజా సమస్యలను విస్మరించి పాలన కొనసాగించడం సిగ్గుచేటని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఎంసిపిఐ(యు) కిలా వరంగల్ ఏరియా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ నల్లెల రాజేందర్ అధ్యక్షతన తూర్పు కోటలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను భంగం కలిగించే విధంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో పాల్గొనకుండా బ్రిటిష్ పాలకులకు వంత పాడిన ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థలను పొగడటం మోడీ దివాలా కోరు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. ట్రంపు విధానాలకు అండగా నిలబడుతూ దేశ ప్రజలపై 50 శాతం సుంకాలు విధించిన కనీసం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని, దేశంలో రోజురోజుకీ ఆకలి నిరుద్యోగం దారిద్రం ఆత్మహత్యలు పెరుగుతున్న అందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోవడం, కనీసం ఎన్నికల్లో ఇచ్చిన హామీలనైనా సరిగా అమలు చేయకపోవడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. బీహార్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మాత్రం ఎన్నికల కమిషన్ తో కుమ్మక్కై 65 లక్షల మంది ఓటర్లను తొలగించి మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు కుట్ర పన్నిందని ప్రతిపక్షాల పోరాటాలతో సుప్రీంకోర్టు సైతం మొట్టికాయ వేయడం మోడీ చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిదర్శనం అన్నారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిన ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా వరంగల్ జిల్లా అభివృద్ధిని పూర్తిగా విస్మరించి గత ప్రభుత్వ దారిలోనే పయనిస్తుందన్నారు. సమస్యల పరిష్కారానికి వరంగల్ సమగ్ర అభివృద్ధికి ప్రజా ఉద్యమాలే ఏకైక ప్రత్యామ్నాయమని ఆ దిశలో పోరాటాలను నిర్మించాలని పిలుపునిచ్చారు.

**ఎంసిపిఐ(యు)లో చేరిన రచయిత దర్శకుడు చిర్ర రాజేష్ ఖన్నా**

ఖిలా వరంగల్ ఏరియా ఎంసిపిఐ(యు) కార్యదర్శిగా సుంచు జగదీశ్వర్ ,వరంగల్ నగరంలోని 35వ డివిజన్ కు చెందిన రచయిత దర్శకుడు చిర్ర రాజేష్ ఖన్నా శనివారం రోజు పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ సమక్షంలో ఎంసిపిఐ(యు) చేరారని పార్టీ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ తెలిపారు. అలాగే ఖిలా వరంగల్ ఏరియా కార్యదర్శిగా చుంచు జగదీశ్వర్ సహాయ కార్యదర్శి రాజేష్ ఖన్నా ఏరియా కమిటీ సభ్యులుగా నల్లెల రాజేందర్ రాయినేని ఐలయ్య నలివెల రవి ఇట్టినేని మధు కొమ్ము లావణ్య ఎన్నికైనట్లు తెలిపారు. ఈ ఏరియా పరిధిలోని 34 35 36 37 38 డివిజన్లోని సమస్యలపై సర్వే నిర్వహించి పోరాటాల నిర్వహించాలని కోరారు.

ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి వర్గ సభ్యులు యగ్గేని మల్లికార్జున్ ఐతం నాగేష్ నగర నాయకులు బాబు రామస్వామి నరహరి బంగారి రామ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ఆర్సి తుడుం జితేందర్ ఆగస్టు 16:



వాతావరణ శాఖ సూచన, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజారక్షణ విషయంగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండలంలో గల శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టులో నీటిమట్టం వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న 24 నుండి 36 గంటలు భారీ నుండి అతి భారీ వర్ష సూచన ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ప్రజల తక్షణ సహాయం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736- 250501 ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని తెలిపారు. జిల్లాలో 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలు, రక్షణ పరికరాలతో తక్షణ సహాయం కోసం సిద్ధంగా ఉన్నామని తెలిపారు. శనివారం మంచిర్యాల జిల్లాలో రెడ్ అలర్ట్, ఆదివారం ఆరెంజ్ అలర్ట్ ఉందని, ప్రజారక్షణ దిశగా అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో చర్యలు చేపడుతుందని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న భవనాలలో నివసించే వారిని వెంటనే తరలించాలని, వాగులు, నదులు ఉధృతంగా ప్రవహించే సమయంలో ప్రజలను, వాహనదారులను అటువైపుగా వెళ్లకుండా సిబ్బందితో కొండగట్టు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. రహదారులు, కల్వర్టులు దెబ్బతింటే ఆ ప్రాంతంలో ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, వైద్య సిబ్బంది వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం జరగకుండా జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో ప్రస్తుతం 15.6 టి.ఎం.సి. నీరు ఉందని, ఎస్.ఆర్.ఎస్.పి., కడెం ప్రాజెక్టుల నుండి నీటిని విడుదల చేయడంతో ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి ఇన్ఫ్లో పెరుగుతుందని, ప్రాజెక్టులో 17 టి.ఎం.సి. నీటిమట్టం దాటితే ప్రజలకు ప్రమాద హెచ్చరికలు జారీ చేసి నీటిని విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. టామ్ టామ్ ద్వారా నది పరివాహక ప్రాంతాల వద్దకు వెళ్లకుండా, వాగు, నది దాటకూడదని ప్రజలకు తెలియపరచడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లో లెవెల్ కాజ్ వేల వద్ద ప్రజలు వెళ్లకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి అప్రమత్తత చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# వ్యాపార అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-ఇందిరా మహిళ శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు
-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
-బొల్లారం లో ఫర్టిలైజర్ దుకాణాలు ప్రారంభం
-హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

వేములవాడ రూరల్, ఆగస్టు,16, తెలంగాణ పత్రిక.





ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా రాణించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఇందిరా మహిళా కింద వేములవాడ రూరల్ మండలం బొల్లారంలో శ్రీ శివరామ గ్రామ సమైక్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు %ఉ% విత్తనాలు దుకాణాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. మహిళలు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతులు ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని కోరారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ లోకేశ్వరం పోలీస్

- చైన్ స్నాచింగ్ జరిగిన 24 గంటల్లోనే నిందితుడిని పట్టుకున్న లోకేశ్వరం పోలీసులు
- ఎస్సై అశోక్ మరియు టీం ను అభినందించిన జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ అవినాష్ కుమార్

నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఆగస్టు 16 తెలంగాణ పత్రిక):



చైన్ స్నాచింగ్ జరిగిన 24 గంటల్లోనే నిందితుడిని పట్టుకొని రిమాండ్కు పంపి లోకేశ్వరం పోలీసులు శభాష్ అనిపించుకున్నారు. భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, ముధోల్ సిఐ మల్లేష్ లు శనివారం భైంసాలోని ఏఎస్పీ కార్యాలయం నందు విలేకరులకు వివరాలను వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఆగస్టు 14న మండలంలోని వాస్తాపూర్ గ్రామానికి చెందిన మేకల జమున(42) మధ్యాహ్నం అబ్దుల్లాపూర్ గ్రామ సమీపంలో పశువులు మేపుతుండగా తన దగ్గరకు వచ్చిన దుండగుడు మాటల్లో పెట్టి తన మెడలోని రెండు తులాల బంగారు గొలుసును లాక్కొని ద్విచక్ర వాహనంపై పరారయ్యాడని గురువారం బాధితురాలు మేకల జమున లోకేశ్వరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు అందుకున్న వెంటనే రంగంలోకి దిగిన ఎస్ఐ అశోక్ తన టీం తో నిందితుడు పరారైన మార్గంలోని సీసీ కెమెరాలను పరిశీలించగా వట్టోలి లోని ఒక సీసీ కెమెరాలో నిందితుడు బైక్ పై పరారైనట్లు గుర్తించడం జరిగింది. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు నిందితుడు ముధోల్ మండలంలోని ఆష్ట గ్రామానికి చెందిన పిప్పెర విజయ్ గా గుర్తించారు. వెంటనే అతన్ని అరెస్టు చేసి నిందతుడి వద్ద నుండి రెండు తులాల బంగారు పుస్తెలతాడు మరియు దొంగతనానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని నిందితున్ని రిమాండుకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కేసులో ఎంతో చాకచక్యంగా వ్యవహరించి 24 గంటల్లోనే నేరస్తుడిని పట్టుకున్న లోకేశ్వరం ఎస్ఐ జి.అశోక్ ను అదేవిధంగా కానిస్టేబుల్స్ శ్రీనివాస్, సాయి ప్రశాంత్ మరియు లక్ష్మణ్ లను నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిళ, భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ మరియు ముధోల్ సీఐ మల్లేష్ లు అభినందించారు.

# తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన
# రామ సహాయం రఘురామరెడ్డి మిలిమి దినేష్ నాయుడు కర్రి మనోహర్

(తెలంగాణ పత్రిక ఆగస్టు 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



స్వాతంత్ర దినోత్సవం మన స్వాభిమానం, మన గౌరవం ప్రతి సంవత్సరం ఆగస్టు 16న మన దేశం ఎంతో గౌరవంగా, గర్వంగా స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటుంది. ఇది మన దేశ చరిత్రలో అత్యంత ముఖ్యమైన రోజు. ఎందుకంటే ఈ రోజు మనం బ్రిటిష్ వలస పాలన నుండి విముక్తి పొందిన రోజు. 200 సంవత్సరాల పైగా విదేశీయుల గట్టిపట్టి పాలనను తట్టుకొని, ఎంతో పోరాటాల తరువాత, అనేక మంది మహానీయుల త్యాగఫలితంగా భారతదేశం 1947 ఆగస్టు 16న స్వాతంత్ర్యం పొందింది. స్వాతంత్ర ఉద్యమం – త్యాగాల సాగరము మన స్వాతంత్ర పోరాటం ఒక మహాగాథ. ఈ పోరాటంలో అనేకమంది మహానాయకులు తమ జీవితాలను త్యాగం చేశారు. మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, జవహర్లాల్ నెహ్రూ, బాలగంగాధర తిలక్, సర్దార్ వల్లభభాయ్ పటేల్, లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్ లాంటి ఎన్నో తేజోమయుల నాయకుల పోరాటం ద్వారా మనకు స్వేచ్ఛ లభించింది.దమహాత్మా గాంధీ జీ ద్వారా నడిపిన అహింసా ఉద్యమం, నో టాక్స్ ఉద్యమం, దండీ యాత్ర వంటి చారిత్రాత్మక క్షణాలు భారతీయులలో జాతీయ భావనను రేకెత్తించాయి. అటు సైనికంగా భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ లాంటి వీరులు ప్రాణత్యాగం చేయడం ద్వారా యువతలో జ్వాలలు నిప్పించారు. స్వతంత్ర భారతదేశం – కొత్త ఆరంభం 1947 ఆగస్టు 16 న ఉదయం జవహర్లాల్ నెహ్రూ గారు 'ట్రిస్టు విత్ డెస్టినీ' అనే ప్రసంగంతో దేశ ప్రజలను ఉద్దేశించి మాటలాడారు. అదే రోజు ఢిల్లీలోని లాల్‌కిల్లా మీద భారత జాతీయ పతాకాన్ని ఫతాకగా ఎగురవేసారు. అప్పటి నుండి ప్రతీ సంవత్సరం మన ప్రధాని లాల్‌కిల్లా పై జాతీయ పతాకాన్ని ఎగురవేసి, దేశ ప్రజలకు ఉద్దేశించి ప్రసంగిస్తారు. స్వాతంత్ర దినోత్సవానికి ప్రాముఖ్యత ఈ రోజు మనకు స్వేచ్ఛ, స్వావలంబన, స్వాభిమానం, సమానత్వం, సార్వభౌమత్వం వంటి విలువలు గుర్తు చేస్తుంది. దేశ పట్ల మన బాధ్యతలను గుర్తు చేస్తుంది. మన తరం వారికి మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాలకు కూడా ఈ విలువలు బోధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు అన్నింటిలోను ఈ రోజు జాతీయ పతాక ఆవిష్కరణ, దేశభక్తి గీతాలు, నినాదాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో దేశభక్తి, ఏకతత్వం చాటుతున్నాయి. మన కర్తవ్యం ఏమిటి? స్వాతంత్ర్యం కోసం వారు చేసిన త్యాగాలను వృథా చేయకుండా, మనం అందరూ నైతిక విలువలతో, క్రమశిక్షణతో, సమాజ సేవ పట్ల కట్టుబాటుతో జీవించాలి. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, జాతిని గర్వపడే స్థాయికి తీసుకెళ్లాలి. విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో ముందుకు సాగుతూ, భవిష్యత్ తరాలకు బలమైన భారతదేశాన్ని అందించాలి.

# నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఆగస్టు 16.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ ఫంక్షన్ హాలులో ఈరోజు బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మండల పరిధిలోని కొత్త రేషన్ కార్డులకు అప్లై చేసిన లబ్ధిదారులకు 35 గ్రామా పంచాయతీల నుండి వచ్చిన లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేసినారు.

ఆయన మీడియా ద్వారా మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో రాలేని రేషన్ కార్డులు ఇందిరాగాంధీ ప్రభుత్వంలో రేషన్ కార్డులు వచ్చినాయి ఇందిరమ్మ ఇండ్లు వచ్చినాయి. భారతదేశంలో ఏ రాష్ట్రంలో సన్నబియ్యం ఇంతవరకు ఏ ప్రభుత్వము ఇవ్వలేదు ఇవి గమనించాలని రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మాట్లాడినారు వచ్చిన లబ్ధిదారులకు అన్నదానం రేషన్ డీలర్ మండలం అధ్యక్షులు పాశం స్వామి ఆధ్వర్యంలో డీలర్లు జాంగిర్ టేకుల సోమవారం బాల నరసింహ గొల్లపల్లి కేదార్ శ్రీను ఆరూరు బెలిదే శ్రీను లింగరాజు పల్లి తదితరులు ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి ఎమ్మార్వో దశరథ ఎండిఓ జలంధర్ రెడ్డి రెవెన్యూ సిబ్బంది మండల నాయకులు బద్దం సంజీవరెడ్డి ఈతాప రాములు రేకల ప్రభాకర్ చెరుకు శివయ్య గౌడ్ మామిడి సత్తిరెడ్డి తుమ్మల శ్రీనివాస్ పలుసం సతీష్ గౌడ్ కేసిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి పులిపాలుపుల రాములు గౌడ్ రసూల్ జక్కజంగారెడ్డి రేసు బుచ్చిరెడ్డి బత్తిని సహదేవు కాసుల వెంకన్న కనుకల కిష్టయ్య పాశం సత్తిరెడ్డి బెలిదే నాగేశ్వర్ వంగాల అశోక్ గౌడ్ తదితరులు లబ్ధిదారులు పాల్గొన్నారు

# ఘనంగా కృష్ణాష్టమి జయంతి వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 16 తెలంగాణ పత్రిక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం జానకిపురం గ్రామం లో వెంచేసి ఉన్న శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయం లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి భక్తులు ఆలయానికి మంగళ తోరణాలు అలంకరించి, మేళా తాళల నడుమ స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. గ్రామం లోని యాదవ సోదరులు, పూజది కార్యక్రమాలలో పాల్గొని, గో పూజ, గోత్ర నామ పూజలు నిర్వహించారు. Artist మేళతాలాలతో, సంప్రదాయ నృత్యాలతో స్వామి ని ఊరేగించి, గ్రామ సేవ నిర్వహించారు. సాయంత్రం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆనందోత్సాహాలతో,, ఆట పాటలతో ఉట్టి కొట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డి ఎస్ పి అబ్దుల్ రెహమాన్, సీ ఐ శ్రీలక్ష్మి, యాదవ పెద్దలు నాగ సీతారాములు, యాకయ్య,కట్ట శివ, కర్రి మల్లయ్య, మణికల సోమయ్య, ప్రసాద్, సత్యం, రాంబాబు, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, వెంకటనారాయణ, శంకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు, మున్నేరు రిజర్వయర్ ప్రాంతాలను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా & అర్డర్

కూసుమంచి, ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక న్యూస్ ):





ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా ఖమ్మం మున్నేరులో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట మున్నేరు, పాలేరు రిజర్వయర్ ప్రాంతాలను అడిషనల్ డీసీపీ లా – అర్డర్ ప్రసాద్ రావు సందర్శించి, పోలీస్ అధికారులను, స్థానిక ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీట మునిగిన రోడ్లు, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, చేపల వేటకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దనిసూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111 సమాచారం అందిచాలని సూచించారు. వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు,వరద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు. డీసీపీతోపాటుగా కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్, ఎస్సై జే నాగరాజు, ట్రైని ఎస్ఐ తదితరులు

# జగిత్యాల జిల్లా -కొడిమ్యాల మండలంలో లోటు వర్షపాతం రైతుల్లో ఆందోళన

కొడిమ్యాల ఆగస్టు 16 (తెలంగాణ దినపత్రిక)



కొడిమ్యాల మండల పరిధిలో మాత్రం ఇప్పటివరకు చిరుజల్లులే కురుస్తున్నాయి.జిల్లాలో వాతావరణ శాఖ గత కొన్ని రోజులుగా మోస్తరు నుంచి భారీవర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీ చేస్తున్నా, ఈ రోజు (ఆగస్ట్ 16) సాయంత్రం వరకు ఉత్తర దిశగా ఉన్న మండలాల్లో – గోదావరి నదిని ఆనుకుని ఉన్న గ్రామాల్లో ు భారీవర్షాలు నమోదవగా,దక్షిణ దిశగా ఉన్న కొడిమ్యాల మండలంలో మాత్రం వర్షాభావ పరిస్థితి కొనసాగుతోంది.రెండుమూడు రోజులుగా వాతావరణ సూచనలు భయపెడుతున్నా, కొడిమ్యాల మండలంలోని పలు గ్రామాల్లో సాధారణ వర్షపాతం కూడా నమోదు కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ఇప్పటికే కొన్ని పంటలుముఖ్యంగా వరి,పత్తి– ఎండిపోతున్న సూచనలు కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.ఇక మండలంలోని ప్రధాన వాగు అయిన పెద్దవాగులో ఇప్పటివరకు వరద నీరు పారకపోవడం, అలాగే ఏ ఒక్క చెరువు లేదా కుంటలో వర్షపు నీరు చేరకపోవడం పరిస్థితి తీవ్రతను సూచిస్తున్నాయి. సాగు నీటి కోసం రైతులు ఎదురుచూస్తున్నప్పటికీ, ఈ పరిస్థితుల్లో త్రాగునీటి లభ్యత కూడా ప్రశ్నార్థకంగా మారుతోంది.ఈ నేపథ్యంలో, మండల అధికారులైన ఎంఆర్ఓ,ఎంపీడీవో,వ్యవసాయ అధికారులు (ఏవో)లుఇప్పటి వర్షపాత వివరాలు, సాగు స్థితి, త్రాగునీటి సమస్యలు, చెరువుల నీటి మట్టాల నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.ఇలాగే వర్షాభావ పరిస్థితి కొనసాగితే, ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుండి నీటిపంపింగ్ అవసరం, అలాగే కొడిమ్యాల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాల్సిన పరిస్థితి తలెత్తనుందని మాజీ వ్యవసాయ వర్సిటీ సభ్యుడు, మాజీ పర్పంచ్ వెల్ముల రాంరెడ్డి (పూడూరు) అభిప్రాయపడ్డారు. (ఫోన్: 9441857502).రైతులు ప్రస్తుతం భగవంతుడి దయపై ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. నాట్లు వేసిన పంటలు నిలవాలంటే, వర్షాలు కురవాల్సిందే!

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## శ్రీ వేణుగోపాల ఆలయంలో కృష్ణాష్టమీ వేడుకలు



నర్సంపేట ఆగష్టు 16 తెలంగాణపత్రిక

ద్వారకాపేట లోని శ్రీ వేణుగోపాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో కృష్ణాష్టమీ వేడుకలు ఘనంగా జరిగాయి, ఆలయంలో ద్వారకా గోవిందుడికి పిల్లనగ్రోవి శ్రీకృష్ణ స్వామికి తులసి పూలమాలాలతో శత సహ్రాది పూజలు అర్చకులు ఆరుట్ల శ్రీధరాచార్యులు చేశారు అధిక సంఖ్యలో మహిళలు పూజల్లో పాల్గొన్నారు, ఆనంతరం వికాస తరంగిణి శాఖ వారి ఆధ్వర్యంలో శ్రీ భగవద్గీత పారాయణం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో మహిళలు భక్తులు వికాస తరంగిణి నర్సంపేట శాఖ బాధ్యులు భక్తులు పాల్గొన్నారు, అనంతరం తీర్ధ ఘోష్టి సాపాటు తొ కార్యక్రమం ముగిసిందిద.

## పెద్దమ్మ తల్లి దేవాలయంలో పూజలు నిర్వహించిన

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల దంపతులు



కొత్తగూడెం ఆర్ సి ఆగష్టు 16 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ ,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, జన్మదిన సందర్భంగా,పెద్దమ్మ తల్లి దేవాలయంలో,ప్రత్యేక పూజలు చేశారు. పాల్వంచ మండల పరిధిలోని,జగన్నాధపురం, గ్రామంలో శనివారం,కొత్వాల సతీమణి విమలాదేవి, దంపతులతో పాటు కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకులు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, చింత నాగరాజు, పులి సత్యనారాయణ,జగన్నాథం అజిత్, చింతలచెరువు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-ఎస్సై సురేష్

లక్షెట్టిపేట, ఆగష్టు 16, తెలంగాణ పత్రిక :





రాబోయే 24 గంటలలో అతి భారీగా వర్షాలు కురిసే నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై సురేష్ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. వాగులు, కాలువలు, చెరువుల వద్దకు, నీరు అత్యధికంగా ప్రవహిస్తున్న ప్రాంతాల వద్దకు వెళ్లరాదన్నారు. నాలాలు,వాగులు ప్రవహిస్తున్న రహదారులు, రోడ్లు దాటవద్దని, చెట్లకింద , పాడైన భవనాల కింద , శిథిలావస్థలో ఉన్న భవనాల కింద ఉండరాదని సూచించారు. కరెంటు స్తంభాలు ముట్టుకోవద్దని వర్షాలకు రహదారులు చిత్తడిగా ఉంటాయి కాబట్టి వాహనాలు నెమ్మదిగా నడపాలన్నారు. అత్యవసరమైతేనే ప్రయాణాలు చేయాలే తప్ప బయటకు వెళ్ళరాదు అన్నారు. బారీ వర్షాల కారణంగా తగిన జాగ్రత్తలు తీసుకుందాం మనల్ని మనం కాపాడుకుందాం ప్రజలకు తగు జాగ్రత్తలు సూచనలు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమ నాయకురాలు మంజులను పరామర్శించిన

-బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు, రేగా కాంతారావు

కొత్తగూడెం ఆర్ సి ఆగష్టు 16 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. తెలంగాణ విద్యార్థి, ఉద్యమ నాయకురాలు జాడి మంజుల అనారోగ్య పరిస్థితి తెలుసుకొని వచ్చి ఎటిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మరియు నాయకులు .గత కొంతకాలంగా గుండె, కాలేయ ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవల కాలంలో హైదరాబాద్ మహావీర్ హాస్పిటల్ నందు వైద్యం చేయించుకుని ఇంటి వచ్చిన తర్వాత విషయం తెలుసుకొనీ జాడి మంజులను కలిసి ఆమె ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని.పి డి ఎస్ యు విద్యార్థి కార్యక్రమాల్లో నైతేంది, పిఓడబ్ల్యూ కార్యక్రమల్లో అయితేనేమి చురుకుగా పాల్గొంటూ తనదైన ముద్ర వేసుకుందని, మా నియోజకవర్గం ఆడబిడ్డ అని తప్పకుండా మా తరపున, పార్టీ తరఫున సహకారం ఉంటుందని గుర్తు చేశారు.ఇకనైనా మంజుల ను అభిమానించే నాయకులు, పార్టీ పెద్దలు, విద్యా సంస్థల యాజమాన్యాలు,అందరూ మంజుల కి అండగా ఉండాలనీ అన్నారు.వారి వెంట బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు, చుంచుపల్లి మాజీ ఎంపీపీ శాంత,తెలంగాణ ఉద్యమకారులు రాజు గౌడ్, సంకు బాపన అనుదీప్, లావుడియ పూర్ణ, సింధు తపస్వి, మరియు నాయకులు ఉన్నారు.

# వైభవంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

– పిప్రిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్య్ర కమం

నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఆగష్టు 16 (తెలంగాణ పత్రిక):





మండలం పిప్రి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. వైష్ణవ పురోహితుడు నరసింహస్వామిచే శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు చేసి పంచామృతాలతో అభిషేకం గావించి, అష్టోత్తర పూజ మహా నైవేద్యం మహా హారతి గావించడం జరిగింది. శ్రీకృష్ణుడు 8వ అవతారంగా శ్రీకృష్ణ అవతారం ఎత్తడం జరిగిందని, గోవర్ధన పర్వతం ఎత్తి గోవులను,గోపాలకులను కాపాడాడని, శ్రీకృష్ణుడు చేసిన తన అల్లరి పనులతో వెన్నదొంగ అయ్యాడని, భగవద్గీతను బోధించడం జరిగిందని, కురుక్షేత్రంలో పాండవుల వైపున ఉండి వారి విజయానికి కారకుడు అయ్యాడని ఈ సందర్భంగా నరసింహస్వామి తెలియజేశాడు. యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ,గోపికలను చిన్నపిల్లల వేషధారణ గావించి, ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం యాదవ సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# గూడూరు మండల కేంద్రం పాకాల వాగు వరద పరిస్థితిని పరిశీలించిన జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

-భారీ వర్షాలు కురుస్తున్న నేపద్యంలో వరదలు పెరగడంతో జిల్లా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగష్టు 16. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-





మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం లోని పాకాల వాగు వరద పరిస్థితిని శనివారం రోజున జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో పరిశీలించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, వాగు వరద పెరగడంతో ప్రజల సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గూడూరు, నెక్కొండ రహదారి మధ్యలో రాకపోకలను నిలిపివేశారు. పోలీస్ సిబ్బంది భారీ కేడ్లు వేసి, అటువైపుగా ఎవరిని వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు కార్యస్థానంలోనే ఉంటూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుని సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. జిల్లాలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని, ఎలాంటి విపత్తులను ఆయన ఎదుర్కోవడానికి వారి సేవలు వినియోగించుకోవాలన్నారు. వరద ప్రభావం ఉన్న ప్రాంతాలను గుర్తించి, కావలసిన జాగ్రత్తలు స్థానిక యంత్రాంగం తీసుకోవాలని, లైఫ్ జాకెట్లు ఇతర సదుపాయాలన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చిన ఫిర్యాదులకు సంబంధించి వెంట వెంటనే స్పందించి, సంబంధిత సిబ్బందికి సమాచారం అందజేసి పరిష్కారం చేయాలన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం జిల్లాలో రెడ్ అలర్ట్ ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆయన వెంట స్థానిక తహసిల్దార్ నిమ్మతోట నాగ భవాని, ఎంపీవో. అడ్లకట్ల సత్యనారాయణ, ఇరిగేషన్ డి ఈ, రెవెన్యూ పోలీస్ సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# సంగారెడ్డి పట్టణంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

సంగారెడ్డి ఆగష్టు 16 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం.



సంగారెడ్డి పట్టణంలోని గణేష్ నగర్ లోని మురళీకృష్ణ ఆలయంలో కృష్ణాష్టమి సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు. ప్రియమైన దేవతలలో అత్యంతమైన కృష్ణుడు ఒకరు వారు మన అందరి హృదయాల్లో ఒక ప్రత్యేక స్థానం కలిగి ఉన్నారు. వారు పవిత్రత దివ్య క్రాంతి, ప్రకాశమంతమైన గుణాల కారణంగా మనందరం వారిని గౌరవించి, ఆదర్శంగా తీసుకుంటాం. ఈ సందేశంలో ఆగస్టు 16వ తేదీన జరుపుకుని కృష్ణాష్టమి జన్మాష్టమిని ఆధ్యాత్మిక అర్థంతో ఎలా జరుపుకోవాలో అలాగే దాని ప్రాముఖ్యతను మన దయనాందిన జీవితంలో ఎలా అన్వయించుకోవాలో చూద్దాం, ముందుగా మనం చూసే విని మరియు మనలో ప్రతికూల సంస్కారాల రూపంలో ఉన్న ప్రతి దాన్ని వదిలేలా ఒక ఆధ్యాత్మిక ఉపాసనం చేయాలి. అలాంటప్పుడు మనము ఆధ్యాత్మిక ఉపాసనం అంటే ఇవన్నీ మన చైతన్యాన్ని తాగకుండా మన ఆలోచనలు మాటలు చర్యలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. కాబట్టి అలాంటప్పుడు చిన్ని కృష్ణుడని పేరుతో కృష్ణాష్టమి జరుపుకుంటాము.

# పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట, ఆగష్టు 16, తెలంగాణ పత్రిక :



జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాల సూచన ఉన్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, త్రాగు నీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 9, 12, 13 వార్డులలో పర్యటించి వార్డులలో చేరిన వర్షపు నీటి స్థితిని పరిశీలించి కొత్త కొమ్ముగూడెం గ్రామంలోని చెరువు నీటి నిల్వ పరిస్థితిని మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన ప్రకారం మంచిర్యాల జిల్లాలో శనివారం రోజున రెడ్ అలర్ట్, ఆదివారం రోజున ఆరెంజ్ అలర్ట్ ఉన్నందున ప్రజల రక్షణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లాలోని కాజ్ వే లు, వాగులు, నదుల వద్దకు ప్రజలు ఎవరు వెళ్లకుండా పోలీస్, రెవెన్యూ, పంచాయతీ శాఖల అధికారుల సమన్వయంతో బందోబస్తు ఏర్పాటు నిర్వహిస్తున్నామని, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటి సరఫరా చేయడంతో పాటు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. నివాస ప్రాంతాలలో నీటి విలువలు లేకుండా తొలగించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. జిల్లాలో వరదలకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చిన ఎదుర్కొనేందుకు 3 ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలు, జిల్లా అధికారులతో సిద్ధంగా ఉన్నామని, ప్రజల రక్షణకు కావలసిన పరికరాలు అందుబాటులో పెంచడం జరిగిందని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ తో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు పరిశీలించి ప్రజల తక్షణ సహాయం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత ప్రజలకు వివరించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉండి బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయి ఎక్సలెంట్ స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

-నిర్వహించిన పాఠశాల డైరెక్టర్, ఆరబోయిన హుస్సేన్

కొత్తగూడెం ఆర్ సి ఆగష్టు 16 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని. సాయి ఎక్సలెంట్ పాఠశాలలో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులు నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ, కృష్ణుని, గోపికల వేషధారణలు ధరించి అలరించారు. ఈ సందర్భంగా సాయి ఎక్సలెంట్ పాఠశాల ప్రిన్సిపాల్ శారదాదేవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుల పట్ల శ్రద్ధ కలిగి, చదువును కష్టపడుతూ కాకుండా ఇష్టపడుతూ చదవాలన్నారు. అదేవిధంగా కృష్ణాష్టమి పండుగ యొక్క విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. కృష్ణాష్టమి వేడుకలు ముందస్తుగా చేయడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు నిర్దిష్ట ప్రణాళిక ఏర్పరచుకొని చదువులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఆరెబోయిన హుస్సేన్, జక్కుల శివకుమారి, ఉపాధ్యాయులు ఆరెబోయిన నాగలక్ష్మి, అశోక్ కుమార్, నరసింహారావు, ఆరె బోయిన సరిత, సత్యవతి, నభీన , అనిత, దుర్గ భవాని, సరిత, నవ్య, పావని, ప్రశాంతి, విద్య, వీణ, విజయ, కళ్యాణి, నందిని, రమేష్, మణిదీప్, అరుణ, రిచిత, స్వాతి, అరుణ, స్వాతి, విద్యార్థిని, శిరీష, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా బీసీ లు ఉద్యమించాలి

**- స్థానిక సంస్థల ఎన్నికలలో 42% బీసీలకు రిజర్వేషన్ ఇస్తానమన్నా కాంగ్రెస్ పార్టీ హామీ నీ అమలు చేయాలి...**

**- అన్ని జిల్లాలో త్వరలోనే సైకిల్ యాత్ర చేపడతాం...**

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు**

తెలంగాణ ప్రతీక..16 హుస్నా బాద్

సిద్దిపేట జిల్లా : ఆగస్టు 16,(హుస్నాబాద్ భార్గవాపురం అసెంబ్లీ నియోజకవర్గం / కోహెడ మండలం ) కోహెడ మండల కేంద్రంలో స్థానిక అంబెడ్కర్ చౌరస్తా లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రాజ్యాంగంలో మనం రాసుకున్న సామాజిక న్యాయ సాధన కోసం, సమానత్వం కోసం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కృషి చేస్తున్నారనీ రాజు పేర్కొన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులను ఉటంకిస్తూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా తమ మేనిఫెస్టోలో పేర్కొన్నదని స్థానిక సంస్థల ఎన్నికలలో 42 % శాతం బీసీ రిజర్వేషన్ ఇస్తామన్న ప్రధాన హామీతోనే కాంగ్రెస్ ను గద్దెనెక్కించాం అని గుర్తుచేశారు.. 42 %శాతం రిజర్వేషన్ హామీని అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల నుండి తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుండి 18 శాతానికి తగ్గించడం వల్లనే బీసీల ఆగ్రహానికి గురైనారని గుర్తుచేశారు. బీసీల రిజర్వేషన్లను 42 %శాతం పెంచుతూ జీవో ఇవ్వకుండా రాజకీయ లబ్ది కోసం మెలిక పెట్టి ముందుకెళితే కాంగ్రెస్ పార్టీ కీ గడ్డు కాలం ఎదురవుతుందని గుర్తుచేశారు. గతంలో బీసీలకు 34% ఉన్న స్థానిక సంస్థల రిజర్వేషన్లు కేవలం 18%కి తగ్గించబడ్డాయన్నారు. 12,750 గ్రామ పంచాయతీలలో బీసీలకు కేవలం 2,345 స్థానాలే ఇవ్వబడ్డాయనీ మండిపడ్డారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా తాము అనేక ఉద్యమాలు చేశామనీ , ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చామని అన్నారు. తద్వారానే రాహుల్ గాంధీ, నరేంద్ర మోదీలు కూడా బీసీ కులగణనపై మాట్లాడాల్సిన పరిస్థితి ఏర్పడిందనీ ఇది వారి గొప్పతనం కాదనీ కేవలం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఎంపీ పోరాట ఫలితమేనని తేల్చి చెప్పారు..మంత్రుల శాఖల పంపిణీలో సహితం బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాధాన్యత , అధిక మొత్తంలో బడ్జెట్ ఉన్న శాఖలను అగ్రవర్ణాలకు కట్టబెట్టి ప్రాధాన్యత లేని శాఖలను బీసీ ఎస్సీ ఎస్టీ లకు అప్పజెప్పడం ఏ మేరకు సమంజసం అన్నారు. రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా నిర్వచించే సామాజిక న్యాయం ఇదేనా అని ప్రశ్నించారు. బీసీలకు 42 %శాతం రిజర్వేషన్లు తప్పక అమలుచేయకపోతే బీసీ సమాజం తీవ్రమైన పోరాటానికి సిద్ధమవుతుందని తెలిపారు . కేంద్రం కావచ్చు - రాష్ట్రం కావచ్చు, బీసీల హక్కులకు జీవో జారీ చేయకపోతే, వాటి ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలు తక్షణమే నిర్వహించకపోతే ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో రాష్ట్రంలో బీసీ ఉద్యమం మరింత తీవ్రతరమవుతుంది అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అన్నబోయిన కనుకయ్య ముదిరాజ్, హుస్నాబాద్ కంట స్టేడ్ ఎమ్మెల్యే లంకసిరి రాజు, వరికొలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# వచ్చే నెల నుంచి బ్యాగుల్లో రేషన్ బియ్యం

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్16తెలంగాణ పత్రిక :



తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతుంది. రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులకి శుభవార్త చెప్పబోతుందని సమాచారం.మూడు నెలల రేషన్ ఒకేసారి పంపిణీ చేశారు కనుక ఆగస్టు వరకు రాష్ట్రంలో రేషన్ పంపిణీ ఆగిపోయింది.వచ్చె నెల అనగా సెప్టెంబర్ నుండి రేషన్ పంపిణీ తిరిగి ప్రారంభం కాబోతుంది.ఈ క్రమంలో రేషన్ తీసుకునే వారికి ఉచితంగా రేషన్ బ్యాగులను ఇవ్వనుంది.ఈ బ్యాగుల్లో సన్న బియ్యంతో పాటు,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలవివరాలు కూడా ఉంటాయని తెలుస్తోంది.ఇప్పటికే ఈ బ్యాగులు రాష్ట్రం లోని అన్ని రేషన్ డిపోలకు చేరాయని అధికారులు తెలిపారు.సెప్టెంబర్ నెల నుంచి రాష్ట్రంలోరేషన్ తీసుకునే వారికి సన్న బియ్యంతో పాటు ఈ ప్రత్యేకమైన బ్యాగులను ఉచితంగా ఇవ్వనున్నారు.ఈ బ్యాగును బయట కొనాలంటే రూ.50 వరకు ఉంటుంది. ఈ బ్యాగులపై సీఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల ఫొటోలతో పాటుగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటో కూడా ఉంటుంది. అలానే ఈ బ్యాగు మీద ఇందిరమ్మ అభయ హస్తం పేరుతో ఆరు గ్యారంటీలకు సంబంధించిన వివరాలను కూడా ముద్రించారు..

# 60 లక్షల రూపాయలతో కట్టిన కమ్యూనిటీ హాల్ నిరుపయోగం

**-పూలే భవనంగా మార్చాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలోని భజన మందిర్ వెనకవైపు సుమారు 60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రస్తుతం పూర్తిస్థాయి సౌకర్యాలు లేకపోవడంతో నిరుపయోగంగా ఉంది. ఈ భవనాన్ని పూర్తిచేసి, అధికారికంగా బీసీ సంఘం భవనం - పూలే భవనంగా వినియోగంలోకి తేవాలని బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు కురిమెల్ల శంకర్ డిమాండ్ చేశారు. ప్రజా నిధులతో నిర్మించిన భవనం ఖాళీగా ఉండటం అన్యాయం. తక్షణమే మిగిలిన పనులు పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడేలా చేయాలి" అని బీసీ సంఘం అధ్యక్షులు అంకినీడు ప్రసాద్ మద్దతు తెలిపారు. స్థానిక ప్రజలు కూడా అధికారుల నిర్లక్ష్యాన్ని తప్పుపడుతూ, భవనాన్ని తక్షణమే ఉపయోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు: కాకిలి సైమన్, శ్రావణ బోయిన నరసయ్య, రుక్మందర్ బండారి, జక్కుల పాల్గొన, చీకటి ప్రసాద్, కొప్పుల రమేష్, మహేష్ గౌడ్ తదితరులు.సంప్రదించవలసిన వ్యక్తి: కురిమెల్ల శంకర్ అధ్యక్షులు, బహుజన్ సమాజ్ పార్టీ

# తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (ఎన్ యు జె ఐ)యూనియన్ అనుబంధం ఆధ్వర్యములో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభ కి రావాలని జర్నలిస్టులకు ఆహ్వానం.

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 16 ఆగస్టు ( తెలంగాణ పత్రిక)

భద్రాచలం ఆగష్టు 23 శనివారం గిరిజన అభ్యుదయ భవన్ చర్ల రోడ్ నందు మహాసభ కి జర్నలిస్టులు అందరూ ఉదయం 9.00 గంటలకి చేరుకోవలెను.
ఈ కార్యక్రమానికి విచ్చేయుచున్న ముఖ్య అతిథులు: 1,యూనియన్ వ్యవస్థాపకులు%డ%రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్.2,రాష్ట్ర సెక్రటరీ జెనరల్ ఎస్ సురేష్ యాదవ్. 3,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్(ఎస్ పి) రోహిత్ రాజు.4,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,5,భద్రాచలం ఎస్ హెచ్ ఓ(సి ఐ)నాగ రాజు. 6, గోరెంట్ల జానకి రామయ్య స్టేట్ లీగల్ అడ్వైజర్.7,ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు భద్రాచలం డివిజన్ కమిటీ.8,సోమపాక రాజ బాబు అసోసియేట్ ప్రెసిడెంట్ భద్రాచలం.ఈ జిల్లా మహాసభ కి మన యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు అందరూ -జిల్లా కమిటీ సభ్యులు అందరూ-భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న యూనియన్ సభ్యులు అన్ని నియోజకవర్గాల నుండి,మండలాల నుండి వస్తున్నారు కావున ఈ మహా సభను మనం జయప్రదం



చేసుకుందాం. ఈ మహా సభలో జర్నలిస్టులకు ఒక అవగాహన సదస్సు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించాలని రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేయనైనది. మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు ఈ సదస్సులో ముఖ్య అతిథులు గా హాజరవుతున్న జిల్లా ఎస్ పి రోహిత్ రాజు,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చేతులు మీదుగా జర్నలిస్టులకు యూనియన్ గుర్తింపు సర్టిఫికెట్ లు అందజేయడం జరుగును,ముఖ్య అతిథులు కి పూల దండలతో,శాలువాలతో సత్కారం కార్యక్రమం ఉంటుంది.ఎవరైనా అతిథులకు సత్కారం చేయదలచిన వారు ముందుగా మీ పేర్లు తెలియజేసి మీరు కూడా సత్కరించవచ్చు. సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు కమిటీలో చేర్పులు



మార్పులు,నూతన సభ్యత్వాలు ప్రక్రియ, యూనియన్ లో ఉన్న సభ్యులు పలు అంశాలు మీద హాజరైన పెద్దలు మాట్లాడతారు. మన యూనియన్ తరుపున గుర్తింపు సర్టిఫికెట్ లు,సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికి యూనియన్ ఐ డి కార్డులు,హెల్త్ కార్డులు,ప్రమాద భీమా పథకం,అక్రిటిడేషన్ కార్డు లు,జర్నలిస్ట్ పిల్లలకు స్కూల్ ఫీజులో 50 పరసెంట్ రాయితీ,ఇండ్ల స్థలాలు,జర్నలిస్టులపై నమోదు అవుతున్న అక్రమ కేసులు,స్టేట్ లీగల్ అడ్వైజర్ సలహాలు సూచనలు ,యూనియన్ నీ బలోపేతం చేయడం పలు అంశాలు పై వివరంగా మన సభ్యులకు వివరించడం జరుగుతుంది.కావున జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరు హాజరై ఈ మహా సభను జయప్రదం చేయాలని తెలియజేస్తున్నాం.

# మాజీ మంత్రివర్యులు. వనమా వెంకటేశ్వరరావు ని ఘనంగా సన్మానించిన

**-టిఆర్ఎస్ పార్టీ. మాజీ ఆత్మ కమిటీ చైర్మన్. బత్తుల వీరయ్య**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, పాల్వంచ సొసైటీ వైస్ చైర్మన్ కొంపల్లి కనకేష్,పాల్వంచ మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం,పాల్వంచ మహిళ అధ్యక్షురాలు చందు నాయక్, బట్టు మంజుల,ఏనుగుల శ్రీను,రామ టాకీస్ ఏరియా మైనార్టీ నాయకులు హైమద్, శేషగిరి నగర్ సర్పంచ్ ఆంగోత్ కిషన్ నాయక్, విఆర్ రమణ,మార్కం గురవయ్య, గుండాల వెంకటరమణ, ఇర్ఫాన్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# దేవుని గుట్ట తాండలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**-సేవాలాల్ సేన ఆధ్వర్యంలో....**

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 16.

కోటగిరి మండలంలోని దేవుని గుట్ట తండాలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని బంజారా సోదరులు భోగ్ బండార్ కార్యక్రమంతో పాటు వెంకటేశ్వర స్వామి భక్తుడైన హథిరాం బావాజీ ప్రత్యేక పూజలు నిర్వహించి దూప దీప నైవేద్యం సమర్పించారు. జగదంబ మాత సేవలాల్ మహారాజ్ ఆలయం వద్ద మహా అన్నదాన ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా జిల్లా సేవలల్ సేన అధ్యక్షుడు రాథోడ్ సీతారాం నాయక్ మాట్లాడుతూ.....దేవుని గుట్ట తండాతోపాటు పోతంగల్ కోటగిరి మండలాలు ప్రతి తాండలలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తారని ఆయన అన్నారు. తండాల్లో యువకులు చిన్న



పిల్లలతో పాటు శ్రీకృష్ణుడు వేషాధరణాలతో మగ పిల్లలు నూతన వస్త్రాలను ధరించి కృష్ణుడు చేసే చిలిపి చేష్టాలను నృత్యం చేస్తూ ప్రదర్శించారు. గోపికల వేషధారణలో ఆడపిల్లలు నూతన వస్త్రాలను ధరించి అంగరంగ వైభవంగా ముస్తాబై తాండావాసులకు ఆనందింప చేశారు. ఉట్టిని కొట్టి కుండలో ఉన్న మీగడను కృష్ణుడి వేషంలో వచ్చిన పిల్లలు పగలగొట్టి చిన్నారులకు సంతోషపరిచారు. భోగ్ బండార్ రూపంలో చేసిన అన్న ప్రసాదమును



అందరినీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు రాథోడ్ సీతారాం నాయక్ ఉపాధ్యక్షులు కొర్ర రవి నాయక్ మండల అధ్యక్షుడు వడిత్య తారా సింగ్ నాయక్ ఉపాధ్యక్షులు కిషన్ నాయక్ ఏఐబిఎస్ఎస్ ఫకీరా నాయక్ రాథోడ్ హాళావత్ సీతారాం నాయక్ ఛవాన్ గంగారం నాయక్ గూగులోత్ సురేష్ నాయక్ ఫకీరా నాయక్ చిన్నారులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కార్యదర్శిగా లక్ష్మీనారాయణ




యాదాద్రి జిల్లా తుర్కపల్లి, ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక)

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన కొక్కొండ లక్ష్మీనారాయణ కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా పార్టీ అధ్యక్షులు ఊట్కూరి అశోక్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ తన పై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగ నియమించారని నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లా పార్టీకి, తుర్కపల్లి మండల పార్టీకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ముందు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే నా ధ్యేయంగా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు , జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ , రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ ,జిల్లా మాజీ ఉపాధ్యక్షులు యట పెంటయ్య జిల్లా నాయకులకు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పాల్వంచలో ఘనంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల జన్మదిన వేడుకలు

**-నిర్వహించిన. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు ప్రజలు కొత్వాలకు నీరాజనం,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాత పాల్వంచలోని,కొత్వాల, స్వగృహంలో శనివారం జరిగిన వేడుకలకు కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచ, సుజాతనగర్,చుంచుపల్లి,లక్ష్మీదేవి పల్లి మండలాలు కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలకు చెందిన వందలాదిమంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు ప్రజలు హాజరై,కొత్వాల, కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను పూలమాలలతో బొకేలతో శాలువాలతో ముంచెత్తారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని), ఆళ్ళ



మురళి,కొత్తగూడెం సొసైటీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు,పాల్వంచ, సుజాతనగర్ చుంచుపల్లి మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, చింతలపూడి రాజశేఖర్,అంతోటి పాల్,పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, రైల్వే బోర్డు మెంబర్ శ్రీనివాసరెడ్డి, పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఆర్టిఏ నెంబర్ బాదర్ల జోషి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, ఎల్డీఎం కోఆర్డినేటర్ బద్దికిషోర్, కాంగ్రెస్ నాయకులు ఎస్ ఆర్ వి కే. ఆచార్యులు, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, దారా చిరంజీవి,వై వెంకటేశ్వరరావు, వజ్జల రాము,లాయర్ శివారెడ్డి ,చింతా నాగరాజు, కాపర్తి వెంకటాచారి, పులి సత్యనారాయణ, అలెక్స్, వాసు మల్ల సుందర్ రావు, చౌగాని పాపారావు, గంధం నరసింహారావు, డిష్ నాగేశ్వరరావు, షేక్ చాంద్ పాషా, సందు ప్రభాకర్, పాకాల పాటి రోశయ్య చౌదరి, జగన్నాథం అజిత్, చింతలచెరువు రమేష్, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, ఎస్ కే భాషా, సయ్యద్ యాకూబ్, శ్రీపాద సత్యనారాయణ, దప్పు రాము, ఎస్కే కాసిం, పాతూరి రామమోహన్ రెడ్డి, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, శ్యాంసుందర్, సీతారాంరెడ్డి,బండి నాగరాజు, భూక్య ప్రసాద్, అజ్మీర జగదీష్, మీసా లింగయ్య, భూశెట్టి సాంబయ్య, జీవీ రత్నం, కటుకూరి శేఖర్,ఉండేటి ధనయ్య,రమేష్ మధు,వాసుమల్ల సోమయ్య, జి ప్రభాకర్, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## ఉత్తమ సేవలందించిన వివిధ శాఖల

# అధికారులకు ప్రశంసా పత్రాలు





లక్షెట్టిపేట, ఆగష్టు 16, తెలంగాణ పత్రిక:

79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు మరియు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా లక్షెట్టిపేటకు చెందిన వివిధ శాఖలకు చెందిన అధికారులు ఉత్తమ ఉద్యోగిగా గుర్తింపు పొందుతూ జిల్లా సమీకృత కార్యాలయం మంచిర్యాలలో ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఉత్తమ ఉద్యోగిగా ఎంపిడిఓ సరోజ, సి డి పి ఓ రేష్మ, ఏ డీ ఈ (ఆపరేషన్స్ )గా ప్రభాకర్ రావు, ప్రోహిబిషన్%డ%ఎక్సైజ్ కానిస్టేబుల్ సాయిబాబు, ప్రభుత్వ ఆసుపత్రి స్టాఫ్ నర్స్ పరం జ్యోతి అవార్డు అందుకున్నారు. ప్రభుత్వ సలహాదారు, జిల్లా కలెక్టర్ లతో పాటు డీసీపీ భాస్కర్ చేతుల మీదుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణ మూర్తి, సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ , పోలీస్ కానిస్టేబుల్ రంజిత్ కుమార్ (3049) లు అవార్డు అందుకున్నారు. అవార్డు గ్రహీతలను ఉన్నత అధికారులు, సహా ఉద్యోగులు, సన్నిహితులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ పట్టివేత

-వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలింపు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 16 :



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో పెద్దపల్లి టూ కామారెడ్డి ప్రభుత్వ పర్మిట్ కలిగిన 35 టన్నుల ఇసుక లారీనీ మండల కేంద్రానికి తరలిస్తున్నారని నమ్మదగ్గ సమాచారం మేరకు పోలీసులు తనిఖీ చేయగా శుక్రవారం రాత్రి టీఎస్ 02 యుఇ 1203 నెంబర్ గల అట్టి లారీ లోని ఇసుకను మండల కేంద్రంలో లారీ నుండి ట్రాక్టర్ లోకి డంపింగ్ చేస్తున్న సమయంలో పోలీసులు అక్కడికి వెళ్లి పర్మిషన్ సంబంధించిన అనుమతి పత్రాలు పరిశీలించగా వారికి సరైన పత్రాలు లభించకపోవడంతో లారీతో పాటు డ్రైవర్ ని పాటు అదుపులోకి తీసుకున్నారు ప్రభుత్వ అనుమతి పత్రాలు ఉన్నప్పటికీ కామారెడ్డికి తరలించాల్సిన ఇసుక లారీని గంభీరావుపేట మండల కేంద్రానికి తరలించడం ఏమిటని ఆ కోణంలో పోలీసులు విచారిస్తు మైనింగ్ అధికారులు ఇసుక లారీ విషయం ఏమిటో తేల్చాలని మైనింగ్ అధికారులకు పోలీసులు ఇన్ఫర్మేషన్ చేస్తూ లారీని ఇక్కడకు ఎందుకు మళ్ళించారనే విషయంపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారుడ.

## చిన్నశంకరం పేటలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

చిన్న శంకరం పేట. ఆగస్ట్ 16 (తెలంగాణ పత్రిక )



శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు చిన్న శంకరం పేట మండల కేంద్రంలోని శ్రీకృష్ణుని ఆలయంలో ఘనంగా నిర్వహించారు.బాలకృష్ణుడి జన్మదిన వేడుకకు తరలివచ్చిన చిన్నారులు శ్రీకృష్ణ గొల్లభామల వేషధారణలో అలరించారు. ప్రధాన కూడలి వద్ద ఏర్పాటుచేసిన ఉట్టి కొట్టే కార్యక్రమం తరలివచ్చిన చిన్నారులు ఉట్టి కొట్టి వేడకలను ఆంగరంగ వైభవంగా సాగాయి. మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. పూలపల్లి యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.ు

## సంగారెడ్డిలో 18వ తేదీన ప్రజావాణి కార్యక్రమం

## జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

సంగారెడ్డి ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం..



సంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఈనెల 18వ తేదీన ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య తెలిపారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒకటి ముప్పై వరకు అధికారులు ప్రజల నుండి నేరుగా వినతి పత్రాలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆమె కోరారు.

## వరదనీటి సమస్యను పరిష్కరించిన స్థానిక నాయకులు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:



నిన్న కురిసిన భారీ వర్షం కారణంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ లో అపార్ట్మెంట్లలో వరద నీరు చేరుకున్న సందర్భంగా అపార్ట్మెంట్ వాసులు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే సమీక్షించి సదరు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. అనంతరం అపార్ట్మెంట్ వాసులు సమస్యను పరిష్కరించిన నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ రఫీయా బేగమ్, సురేందర్ యాదవ్, నారాయణ రెడ్డి, వీరబాబు, షేక్ బిక్షన్ షా, ప్రశాంత్, ఆది రెడ్డి, విజయ్, సందీప్ పాల్గొన్నారు.

# సింగీతం గ్రామ వద్ద అనిల్ చారి దాతృత్వం

-జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థులకు 20,000 రూపాయలు అందజేత

-సింగీతం ప్రాథమిక పాఠశాలకు ప్రొజెక్టర్ కొరకు 10000 రూపాయలు బహుకరణ.

తెలంగాణ పత్రిక/ ఆగస్టు 16



భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని, జిల్లా పరిషత్ పాఠశాలలో సింగీతం పాఠశాలకు గత సంవత్సరంలో పదవ తరగతిలో A o గ్రేడ్ సాధించిన ఇద్దరు విద్యార్థుల కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు రెండు చెక్కులను మొత్తం 20వేల రూపాయలు అందించడం జరిగింది. అలాగే ప్రాథమిక పాఠశాల సింగీతం కు ప్రొజెక్టర్ కొరకు 10,000 (పదివేల రూపాయలు) మొత్తం 30,000 ఆర్థిక సహాయం అందించడం జరిగింది ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తన వంతుగా సహకారం అందించాలనే సంకల్పంతో, వడ్ల అనిల్ చారి దాతృత్వం చాటుకున్నారు . ఎక్కువ శాతం హాజరు ఉన్న విద్యార్థులకు బాహుమతులు ప్రదానం చేశారు తన గ్రామంలో, మరియు ప్రాథమిక పాఠశాలకు ప్రొజెక్టర్ కొరకు శుక్రవారం 10000=00 రూపాయలు పాఠశాల ఉపాధ్యాయులకు అందించి తమ ఉదారతను చాటుకున్నారు. స్వఛ్ఛందంగా ముందుకు వచ్చి తమ స్వంత ఖర్చుతో విద్యార్థులకు ఉపయోగపడే ప్రొజెక్టర్ కొరకు డబ్బులు అందజేశారు. ఈ సందర్భంగా, వడ్ల అనిల్ చారి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు తమ శక్తి మేర చేయూత నందిస్తామని అన్నారు ప్రతి సంవత్సరం ఇలాగే Ao వచ్చిన విద్యార్థులు 10000 రూపాయలు కు హాజరు అయిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరుగుతుంది అని తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల ప్రగతికి దాతలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. పాఠశాల విద్యార్థుల అవసరం మేరకు అవసరమైన ప్రొజెక్టర్ పాఠశాలకు వితరణగా అందజేసిన వడ్ల అనిల్ చారి గారికి ఇరు పాఠశాలల సిబ్బంది శాలువాతో సత్కరించారు. కాగా దాతలుగా ప్రాథమిక పాఠశాలకు తమ వంతుగా సహాయం అందించినందుకు అనిల్ చారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మాణయ్యా గారు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధా మల్లేశం ,పాండురంగా రెడ్డి, ఉపాధ్యాయులు, నాయకులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ఒక్కసారిగా దంచి కొట్టిన వాన.. జలమయంగా పట్టణం

-నీట మునిగిన ఇంటిని సందర్శించిన తహసీల్దార్

-పునరావాస కేంద్రానికి తరలింపు

-ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకుంటామని హామీ

లక్షెట్టిపేట, ఆగష్టు 16, తెలంగాణ పత్రిక:





గత కొద్ది రోజులుగా అక్కడక్కడ భారి వర్షాలు కురుస్తుండగా పట్టణంలో శుక్రవారం రాత్రి నుండి కురుస్తున్న కుండపోత వర్షానికి పట్టణం అతలాకుతలమైంది. శనివారం లక్షెట్టిపేట పట్టణంలో 78.4 వర్ష పాతం నమోదు కాగా జాతీయ రహదారి 63తో సహా రోడ్లన్నీ నీట మునిగాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు చోట్ల విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. రోడ్లన్నీ జలమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇది ఇలా ఉండగా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు ఉత్కూర్ కు చెందిన దర్శనాల శ్రీనివాస్ ఇల్లు నీట మునిగింది. ఇంటి చుట్టూ నీరు చేరి ఇంట్లోకి వచ్చాయి. శ్రీనివాస్ కుటుంబం ఇల్లు ఏమవుతుందో అని బిక్కు బిక్కుమంటూ అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని పిల్లలతో కలిసి పక్కవాళ్ళ ఇంట్లో తల దాచుకోగా.. ఆ వార్డు ప్రజలు, నాయకులు కలిసి స్థానిక తహసీల్దార్ కి సమాచారం అందించగా వెంటనే స్పందించిన తహసీల్దార్ సంఘటన స్థలాన్ని చేరుకున్నారు. బాధిత కుటుంబాన్ని ఇంటి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి యేట ఇదే పరిస్థితి ఎదురవుతుంది సార్, మేము ఎన్ని సార్లు అధికారుల కార్యాలయాల చుట్టూ, రాజకీయ నాయకుల చుట్టూ తిరిగిన న్యాయం జరగట్లేదు. మాకు ఇప్పటి వరకు కనీసం ప్రభుత్వం నుండి ఇందిరమ్మ ఇల్లు కూడా రాలేదు మా పరిస్థితిని కళ్ళారా చూసిన మీరైనా మాకు న్యాయం చేయండి అంటూ దుఃఖక్రాంతులై వేడుకోగా.. బాధపడకండి ప్రభుత్వం ఉన్నది మీలాంటి వారికోసమే.. ఖచ్చితంగా మీకు న్యాయం చేస్తాను. మీకు ఇందిరమ్మ ఇల్లు తప్పకుండా వస్తుంది ధైర్యంగా ఉండండి అంటూ తహసీల్దార్ దిలీప్ బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు. వెంటనే బాధిత కుటుంబాన్ని పునరావాస కేంద్రానికి తరలించమని అధికారులను సూచించారు. పెద్దన్న పాత్ర పోషించిన తహసీల్దార్ దిలీప్ కుమార్ ను పట్టణ ప్రజలు అభినందించారు. ఇన్నాళ్లకు మా కష్టానికి విముక్తి దొరకబోతుంది అంటూ బాధిత కుటుంబం హర్షం వ్యక్తపరుస్తూ.. ఆపద్భాంధవుగా నిలబడిన తహసీల్దార్ దిలీప్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తహసీల్దార్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను సందర్శించి తగు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంలో తహసీల్దార్ తో పాటు డిప్యూటీ తహసీల్దార్ మమత, ఎస్సై సురేష్ లు ఉన్నారు.

# ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న జయంతి

తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 16





జై గౌడసేన పిలుపుతో స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సంస్కర్త సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలను దమ్మపేట మండల కేంద్రంలో పానుగంటి సత్యం భవన్ లో దమ్మపేట గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దమ్మపేట మండల గౌడ సంఘం నాయకులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న స్వాతంత్ర్య ఉద్యమం, విదేశీ వస్తు బహిష్కరణ, ఉప్పు సత్యాగ్రహం, అంటరానితనం నిర్మూలన, హరిజన సేవా సంఘాలు, రాత్రి పాఠశాలలు, హరిజనులకు దేవాలయంలో ప్రవేశం మొదలగు వాటికి కృషి చేసిన ఉద్యమ నేత అని, తొలి దశ తెలంగాణ ఉద్యమం లో మర్రి చెన్నారెడ్డితో సహకరించారు అని, తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ పుస్తకం రాసిన వ్యక్తి అని, ఉమ్మడి రాష్ట్రంలో ఎంపీగా, పలుమార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రజా సేవలు అందించి, ప్రజల యొక్క మన్ననలు పొందిన వ్యక్తి కావున లచ్చన్న అడుగుజాడల్లో నడిచి, బడుగు బలహీన వర్గాల యొక్క కోసం పాటుపడే క్రమంలోనే ఆయనకి మనం నిజంగా అందించే నివాళి అని పేర్కొన్నారు. తదనంతరం దమ్మపేట పట్టణంలో సర్దార్ గౌతు లచ్చన్నకు జై అంటూ నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించి, బాణాసంచా కాలుస్తూ ప్రజలకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో పానుగంటి సుబ్బారావు, పానుగంటి రామారావు, మిడతా లక్ష్మీనారాయణ, రాజులపాటి చెన్నారావు, పానుగంటి ఆదినారాయణ, రాజులపాటి మల్లయ్య, కొండిమళ్ళ సాంబశివరావు, చిలుకబత్తుల లక్ష్మణరావు, పానుగంటి వెంకటేశ్వరరావు, పానుగంటి మహా లక్ష్మయ్య, కొప్పుల నాగరాజు, వేముల శ్రీను, కట్ల ప్రసాదు, బలగాని కృష్ణ, పానుగంటి పోలారావు, యార్లగడ్డ నాగు, కాసగాని సూరి, పర్సా రామేశ్వరరావు, పాముర్తి సర్వేశ్వరరావు, పాముర్తి శ్రీను, అనంత రాంబాబు, పానుగంటి చెన్నారావు, వీరంకి రాంపండు, పర్సా వెంకన్న బాబు, మద్దెల అశోక్, పల్లెల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల ఇళ్లపై చెట్లు మొలుస్తున్న దుస్థితి

-భయం గుప్పెట్లో కార్మిక కుటుంబాలు

-ధనార్జనే తప్ప కార్మికుల ప్రాణాల పట్ల శ్రద్ధలేని సింగరేణి యాజమాన్యం

-సిపిఐఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు

పినపాక, ఆగస్టు 16(తెలంగాణ పత్రిక)



మణుగూరు సింగరేణి బొగ్గు గనులలో పనిచేస్తున్న కార్మికుల వాడల్లో ఇళ్లపై చెట్లు మొలిచి అవి మాకులుగా మారడం ద్వారా పీవీ కాలనీలో కార్మిక కుటుంబాలు పిల్లలతో సహా అరచేతిలో భయం గుప్పెట్లో పెట్టుకొని జీవించే పరిస్థితులు ఉన్నాయని సిపిఐఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం పీవీ కాలనీ లో పార్టీ శాఖ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.మణుగూరు లోని సిరులు సిద్ధించే బొగ్గు గనులు రోజు రోజుకు దినదినాభివృద్ధిలోకి దూసుకుపోతూ ప్రతి సంవత్సరం కార్మికుల శ్రమ ద్వారా లాభాల వేటలో ఉంటుందని అన్నారు.కానీ అదే లాభాలను సృష్టించే కార్మికవాడల్లో వారికి కనీస అవసరాలను కూడా తీర్చలేని స్థితిలో సింగరేణి యాజమాన్యం ఉందని ఆయన ఆరోపించారు.పీవీ కాలనీలో కార్మికులు నివసించే ఇళ్లపై చెట్లు మొలిసే బీటలు బారుతున్నాయని,ఆయా ఇళ్లల్లో కార్మికులు నివసించాలంటే కార్మిక కుటుంబాలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు సింగరేణి యాజమాన్యానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకునే పరిస్థితుల్లో లేరని మండిపడ్డారు.సింగరేణి వాడల్లో వివిధ ప్రాంతాల్లో వీధి దీపాలు లేకపోవడం వలన అంధకారంలో కార్మిక కుటుంబాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ చెత్త అక్కడే ఉండడం వలన వాటిపై దోమలు వృద్ధి చెంది కార్మిక కుటుంబాల ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. రోడ్లకు ఇరువైపులా పిచ్చి చెట్లు మొలిసి చెత్తాచెదారంతో దర్శనమిస్తున్నాయని అన్నారు.కార్మిక వాడల్లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనియెడల సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం మండల కమిటీ సభ్యులు మాచారావు లక్ష్మణరావు, నైనారపు నాగేశ్వరరావు, నల్లెల విల్సన్,ముత్యాల సుమన్,బీమల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# భారీ వర్షాల దృష్ట్యా అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**-అధికారులతో కలిసి నర్సంపేట డివిజన్లో పలు గ్రామాల్లో లో లెవల్ కాజ్ వేల పరిశీలించిన కలెక్టర్.**

నర్సంపేట ఆగస్టు 16 తెలంగాణపత్రిక

వచ్చే రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.శనివారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో కలసి నర్సంపేట డివిజన్లోని ఖానాపూర్ మండలంలోని అశోక్ నగర్ పాకాల చెరువు నుండి వచ్చే వరద నీటి లో లెవల్ కాజ్ వే ను, నల్లబెల్లి మండలంలోని లేంకాలపెల్లి గ్రామం వద్ద కాజ్ వే, నర్సంపేట నుండి చెన్నారావుపేట వెళ్లే రహదారిలో ముగ్దుంపుర వద్ద, నర్సంపేట లోని మాదన్నపేట వద్ద కాజ్ వేలను పరిశీలించారు. కాజ్ వే ల వద్ద ఏర్పాటుచేసిన బారికేడ్లను పరిశీలించి సమర్ధ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించి రెడ్ అలర్ట్ గా



మారే సూచనలు ఉన్నాయని తెలిపిన నేపథ్యంలో అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చెరువులలో నీటిమట్టం ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో భారీ వర్షాలపై టామ్ టామ్ చేసి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులలో, లో లెవెల్ కాజ్వే లపై వరద మీరు ప్రవహిస్తున్నందున ప్రజలకు వెళ్లడానికి అనుమతించవద్దని, చెరువులలో ప్రజలను, చేపలు పట్టే వారిని రైతులను, పశు కాపరులను సందర్శకులను అనుమతించవద్దని అన్నారు. ఇప్పటికే అన్ని శాఖల అధికారులు సిబ్బంది అత్యంత



అప్రమత్తంగా ఉన్నారని, విపత్కర పరిస్థితి ఎదురైతే ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు జిల్లాలో సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువల్ని దాటే ప్రయత్నం చేయకుండా హెచ్చరిక బోర్డులు, పోలీసుల నిఘా ఉంచుతూ ప్రజలకు తగు సూచనలు చేయాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి,ఆర్డీఓ ఉమారాణి డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు , జిల్లా పంచాయతీ అధికారి కల్పన, తాహసిల్దారులు, రవిచంద్ర రెడ్డి,ఎంపీడీవోలు, పోలీసు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలను ప్రవృత్తిగా మార్చుకొని దొంగతనాలు చేస్తున్న ఇద్దరు ముఠా నాయకులు అరెస్ట్

(తెలంగాణ పత్రిక)అదిలాబాద్ జిల్లా ఆగస్టు 16

తెలంగాణ మహారాష్ట్రా లలో తరచూ దొంగతనాలు చేస్తున్న ముఠా నాయకులు. ఇదివరకే ఇద్దరిపై తెలంగాణ, మహారాష్ట్ర లలో 25 పైగా కేసులు నమోదు. జిల్లాలో మొట్టమొదటిసారిగా 313 BNS సెక్షన్ వర్తింపు. దొంగతనాలకు గ్యాంగులను ఏర్పాటుచేసి పదే పదే నేరాలకు పాల్పడుతున్న వారిపై ఈ సెక్షన్ అమలు. వీరి వద్దనుండి రూ 9500/- నగదు, మూడు మొబైల్ ఫోన్ లు స్వాధీనం. వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి. నిందితుల వివరాలు A1) చౌహాన్ రవి, వయస్సు 34, డ్రైవర్, ఆగస్టు 16, 2025న అరెస్టు చేయబడ్డాడు. అలవాటు పడిన నేరస్థుడు మరియు ముఠా నాయకుడు.(అరెస్టు) A2) సుఖ్‌దేవ్ సన్నీ, వయస్సు 25, కూలీ, ఆగస్టు 14, 2025న అరెస్టు చేయబడ్డాడు, ముఠా నాయకుడు.(అరెస్టు) A3) షోహెల్ ఏ షోహెబ్, కె ఆర్ కే కాలనీ (పరారీ). A4) మైకల్వర్ సాయినాథ్: వయస్సు 20,, ఆగస్టు 12, 2025 న PT వారెంట్‌పై హాజరుపరచబడ్డాడు (అరెస్టు). A5)అమ్ము, మహారాష్ట్ర (పరారీ) A6)కరణ్ఏ గజానాద్ కె ఆర్ కే కాలనీ (పరారీ) వివరాలలో మావల పోలీసులు ఇళ్లలో దొంగతనాలకు పాల్పడే కేసును ఛేదించారు, ముఠా నాయకులు మరియు సహచరులను అరెస్టు చేశారు ఆదిలాబాద్, తెలంగాణ మరియు మహారాష్ట్ర లలో వరుస ఇళ్ల దోపిడీలు మరియు దొంగతనాలకు కారణమైన ముఠా నాయకులు మరియు సహచరుడిని మావల పోలీసులు అరెస్టు చేశారని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. మే 8, 2025న ఫిర్యాదుదారుడు టెక్కుల శ్రీనివాస్ ఫిర్యాదు పై దొంగతనం కేసు 198/2025 నమోదు చేసుకుని



దర్యాప్తు చేయగా, దర్యాప్తు ప్రారంభంలో ఈ కేసును భారతీయ న్యాయ సంహిత (BNS) సెక్షన్లు 331(3) మరియు 305 కింద నమోదు చేశారు. మావాలా పోలీస్ స్టేషన్ సీఐ కర్రె స్వామి బృందం దర్యాప్తుకు నాయకత్వం వహించి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, మావల ఎస్ఐ ప్రవీణ్ ఆధ్వర్యంలోని బృందం దర్యాప్తు పూర్తి చేసి కేసును చేదించి నేరాలను ప్రవృత్తిగా మార్చుకొని దొంగతనాలు చేస్తున్న ఇద్దరు ముఠా నాయకులను ముఠా సభ్యులను కనుగొని ముగ్గురిని అరెస్టు చేసి కేసును చేదించడం జరిగింది అని తెలిపారు. ఆగస్టు 12, 2025న, నిందితుడు మైకల్వర్ సాయినాథ్ (A4)ను మరొక కేసులో పిటి (ప్రొడక్షన్ వారెంట్)పై హాజరుపరిచారు. ఆగస్టు 14, 2025న, విశ్వసనీయ సమాచారం ఆధారంగా, సుఖ్‌దేవ్ సన్నీ (A2)ను అరెస్టు చేశారు. ఆగస్టు 16, 2025న, అనగా ఈరోజు ప్రధాన నిందితుడు చౌహాన్ రవి (A1)ను అరెస్టు చేశారు. అతను ఒక ముఠాను నిర్వహిస్తున్నట్లు మరియు ఇతర సభ్యులతో కలిసి దొంగతనాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. దుర్గానగర్ దోపిడీ నుండి దొంగిలించబడిన ఆస్తిని మహారాష్ట్రలోని నాందేడ్‌లో విక్రయించినట్లు అతను వెల్లడించాడు. వీరిద్దరి వద్ద నుండి ?9,500 నగదు మరియు మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం




చేసుకున్నారు. గ్యాంగులను ఏర్పాటు చేసి పదే పదే దొంగతనాలకు పాల్పడుతున్న వారిపై ఏడు సంవత్సరముల వరకు కఠిన శిక్ష కలిగిన BNS 313 సెక్షన్ ను ఈ కేసు నందు ఆదిలాబాద్ జిల్లాలో మొట్టమొదటిసారిగా అమలుచేసి, అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. అదనపు సమాచారం అరెస్టు చేయబడిన నిందితులు తెలంగాణ మరియు ఇతర రాష్ట్రాలలో ముఠాలలో కార్యకలాపాలు నిర్వహించే అలవాటు ఉన్న నేరస్థులు. పోలీసు రికార్డుల ప్రకారం, A1 వివిధ పోలీస్ స్టేషన్లలో కనీసం 25 ఇతర క్రిమినల్ కేసుల్లో ప్రమేయం ఉంది. A2) సుఖదేవ్ సన్నిపై తెలంగాణ రాష్ట్రంలో 22 కేసులకు పైగా నమోదై ఉన్నాయని తెలిపారు. ఈ నేరస్థులను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన మావల సీఐ, సిసిఎస్ సీఐ, మావల ఎస్ఐలను ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అదేవిధంగా దొంగతనాలను ప్రవృత్తిగా మార్చుకొని నేరాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. పదేపదే పోలీసు హెచ్చరికలను పెడ చెవిన పెడుతూ నేరాలకు పాల్పడుతున్న వారిపై పిడి యాక్ట్ సైతం నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మావల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లాల జిల్లా బాల్ బాడ్మింటన్ పురుషులు, మహిళల జట్ల ఎంపిక

తెలంగాణ పత్రిక/ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి..

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోరెడి గ్రామంలోఈ నెల 23 నుండి 24 వరకు తెలంగాణరాష్ట్ర అంతర్ జిల్లా ల బాల్ బాడ్మింటన్ పురుషులు, మహిళలు పోటీలు జరుగుతాయని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి ఎస్. తిరుపతి తెలిపారు. శనివారం 16 నా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బాడ్మింటన్ పురుషులు, మహిళల జట్ల ను ఎంపిక చేసాము.సుమారుగా 40 మంది క్రీడాకారులు ఈ సెలక్షన్ ట్రయిల్స్ పాల్గొన్నారు.ఈ ఎంపిక అయినా క్రీడాకారులకు, ఈ నెల 17/08/2025 నుండి 21/08/2025 వరకు సింగరేణి గ్రౌండ్ లో శిక్షణ శిబిరం ఉంటుందని తెలిపారు, శిక్షణ శిబిరం తరువాత జిల్లా జట్టును ఎంపిక చేస్తామని తెలిపారు.



ముఖ్య అతిథులు . రెబ్బేనా మండలం బి ఆర్ ఎస్ అధ్యక్షులు పోటు.శ్రీధర్ రెడ్డి, సి. పి ఐ. పట్టణ కార్యదర్శి మారం. శ్రీనివాస్,జిల్లా కాంగ్రెస్ నాయకులు దుర్గం. రవీందర్ ఈ ఎంపిక అయినా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కు మంచి పేరు తేవాలని, అంతర్ జిల్లా ల పోటీలో మొదటి స్థానం కైవసం చేసుకోవాలని, క్రమశిక్షణ కలిగి ఉండాలని తెలిపారు. ఎంపిక అయినా పురుషులు.జట్టు కే. సిద్దార్థ్ రాజ్, ఎమ్. తిరుపతి, పి. పవన్ కుమార్, కె.తరుణ్ , జి. గోపాల్, పి. శ్రీకాంత్, సాయి. చరణ్, టి. దిలీప్ కుమార్, పి. దేవరాజ్, ఎమ్.సూర్య కుమార్, ప్రేమ్ కుమార్, సి. ఎచ్.గోపాల్ కృష్ణ, సి. ఎచ్ వరుణ్ ఎంపిక అయినా మహిళల జట్టు, ఎ.స్వప్న, కె.అంజలి,డి. శ్రావణి,, జి.అనూష, కె.శ్రీ. స్ఫూర్తి కారుణ్య, టి.ప్రజ్వల శ్రీ,పి. శ్రావ్య, ఎమ్. సహస్ర, ఎస్. సాయి. శ్రీ. వర్షిణి,సుజాత, సాయి దీక్ష, సంజన, అర్చన వైష్ణవి, హారిక ఎంపిక అయినారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బాడ్మింటన్ సంయుక్త కార్యదర్శి ఎమ్. వెంకటేశ్వర్లు,జిల్లా బాల్ బాడ్మింటన్ వైస్ ప్రెసిడెంట్స్ కె. మహేందర్ రెడ్డి,కె.భాస్కర్,ఎగ్జిక్యూటివ్ మెంబెర్,ఎమ్ చందర్,ఏ. ఐ. టి యు. సి నాయకులు జగ్గయ్య, సీనియర్ క్రీడాకారులు కె. నరేష్ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

మందమర్రి టౌన్ ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక )

మందమర్రి పట్టణంలో కృష్ణాష్టమి సందర్భంగా, పూజారులు, మాట్లాడుతూ భాద్రపద మాసం అష్టమి రోజు హిందూ భక్తులు ఎంతో ఆరాధనతో జరుపుకునే పండుగే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక, భక్తులు తమ పిల్లలకి, రాధా కృష్ణుడి వేషధారణ తో పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు




# ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

రాయికోడ్ ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక )

రాయిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవి పటేల్ ఇంట్లో కృష్ణాష్టమి సందర్భంగా, పూజారులు, మాట్లాడుతూ భాద్రపద మాసం అష్టమి రోజు హిందూ భక్తులు ఎంతో ఆరాధన తో జరుపుకునే పండుగే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక, భక్తులు తమ పిల్లలకి, రాధా కృష్ణుడి వేషధారణతో పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు



# సంగారెడ్డి లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

సంగారెడ్డి ఆగస్ట్ 16 (తెలంగాణ పత్రిక )



శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని బైపాస్ రోడ్డు భవాని ఫ్లెక్సీ షాప్ లో ఘనంగా నిర్వహించారు.బాలకృష్ణుడి జన్మదిన వేడుకకు తరలివచ్చిన చిన్నారులు శ్రీకృష్ణ గొల్లభామల వేషధారణలో అలరించారు.భవాని ఫ్లెక్సీ షాప్ లో ఏర్పాటుచేసిన ఉట్టి కొట్టే కార్యక్రమం తరలివచ్చిన చిన్నారులు ఉట్టి కొట్టి వేడకలను అంగరంగ వైభవంగా సాగాయి. మందిరంలో ప్రత్యేక పూజలు చేశారుమాజీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-తహసిల్దార్ గంగాధర్...**

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 16.



పోతంగల్ మండలంలోని కొల్లూరు దోమలేడిగి గ్రామాల ప్రజలు భారీ వర్షాల కురవడంతో అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ గంగాధర్ ఎంపీడీవో చందర్ ప్రజలకు సూచించారు. కొల్లూరు దోమలేడిగి రెండు గ్రామాల మధ్యలో వంతెన నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండటంతో నీటి ప్రవాహం అధికంగా ప్రవహించటం జరుగుతుందని గ్రామస్తులకు తెలిపారు రెండు గ్రామాల ప్రజలు అత్యవసర పనులు ఉంటే గాని బయటకు రావాలని సూచించారు. ఆ రోడ్డుకు ఇరువైపులా సాపరులను ఏర్పాటు చేశామన్నారు. తాసిల్దార్ గంగాధర్ ఎంపీడీవో చందర్ వెంట పంచాయతీరాజ్ ఏఈ నవదీష్ గౌడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి రాము గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి చెరుకుపల్లి కాలనీ లో శ్రీ వంశీ కృష్ణ యూత్ అసోసియేషన్ వారు నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాద్రపద మాసం కృష్ణపక్ష అష్టమి రోజు హిందూ భక్తులు ఎంతో ఆరాధనతో జరుపుకునే పండుగే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవరుప్పుల ఎస్సై ని సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు

దేవరుప్పుల, ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక):



బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు పొందిన దేవరుప్పుల ఎస్సై ఊర సృజన్ కుమార్ ను శనివారం మండల కాంగ్రెస్ శ్రేణులు స్థానిక పోలీస్ స్టేషన్ లో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విజయ డైరీ జిల్లా అధ్యక్షుడు కాసారపు ధర్మారెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో మండల ప్రజలకు ఎస్సై ఉత్తమ సేవలు అందించాడని కొనియాడారు. చట్ట పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసే వారన్నారు. ఉత్తమ అవార్డు పొందిన ఎస్సై ఊర సృజన్ కుమార్ కు ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు, నాయకులు శివరాత్రి యాదగిరి, బుర్ర ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణ పథకం: రైతులకు రాయితీ

బోయినపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు, 16)



వ్యవసాయ యాంత్రీకరణ పథకం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వము లు 60:40 వాటాల చొప్పున ఈ పథకమును అమలు చేస్తున్నారు. ఈ పథకం లో సుమారు 186 పనిముట్లు 15 లక్షల విలువైన బ్యాటరీ పంపులు, తైవాన్ పంపులు, ట్రాక్టర్ తో నడిచే పరికరాలు డిస్క్ హారో, నాగళ్ళు, రోటవేటర్లు, విత్తనాలు వేసే యంత్రం, పవర్ వీడర్, పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్, గడ్డి చుట్టలు చుట్టే యంత్రం రాయితీ లో ఉన్నాయి. ఈ పథకం లో సన్న చిన్న కారు, మహిళా, ఎస్సి , ఎస్టి రైతులకు 50% రాయితీ, మిగిలిన రైతులకు 40 % రాయితీ కలదు. ఈ పథకం క్రింద లబ్ధి పొందాలనుకునే రైతులకు కనీసం 1 ఎకరం వ్యవసాయ భూమి ఉండాలి, మట్టి పరీక్ష పత్రం కలిగి ఉండాలి. ఈ పరికరాలు కావాలనుకునే రైతులు తమ ఆధార్ కార్డు, భూమి పాస్ బుక్, ట్రాక్టర్ పరికరాల కొరకు రాక్ అర్ సి, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తో కూడిన దరఖాస్తు ఫారం తో మండల వ్యవసాయ అధికారి కార్యాలయం లో ఈ నెల18 నుండి 25 లోపు దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు ధరలలో లబ్ధి దారులను మండల కమిటీ అనగా మండల వ్యవసాయ అధికారి, మండల అభివృద్ధి అధికారి, తహసీల్దార్ కలిసి విధి విధానాలను అనుసరించి ఎంపిక చేయడం జరుగుతుంది. ఏమైనా సందేహాలుంటే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని పత్రిక ముఖంగా వ్యవసాయ అధికారి ప్రణీత తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## భారీ వర్షాలతో పల్లె బతుకులు మరింత కఠినం

వాంకిడి ఆగస్ట్ 16 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండలంలో శనివారం ఉదయం నుంచి ఏక ధాటిగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాల వాగులు, వంకలు, ఒర్రెలు ఉదృతం గా ప్రవహిస్తున్నాయి. ఖిరిడి గ్రామం లో ఒర్రె ఉప్పొంగడం తో గ్రామస్తులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ప్రమాదం అని తెలిసిన ప్రాణాలకు తెగించి గత్యంతరం లేక నిత్యవసర వస్తువుల మరియు అత్యవసర పనుల కోసం ట్రాక్టర్ సహాయంతో ఒర్రె ను దాటు తున్నాము అని, ఒర్రె పాఠశాలకు అనుకుని ఉండటంతో వరద నీరు వచ్చి పాఠశాలలో చేరుతోంది అని, పాఠశాలకు వెళ్ళడానికి విద్యార్థులు, ఉపాధ్యాయులకు కష్టం అవుతుందని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒర్రె పై వంతెన లేక పోవడం తో ఈ సమస్య ఎదురౌతుందని ,వర్ష కాలం లో వర్షం కురిస్తే ఒర్రె పొంగి పోర్లడం తో గ్రామం లోని ఇళ్ళలో మరియు పాఠశాలలో వరద నీరు వచ్చి చేరుతోంది అని ,ఈ సమస్యను పరిష్కరించాలని పలు జిల్లా ఉన్నతాధికారులకు ,ప్రజా ప్రతినిదులకు వినతి పత్రాలు ఇచ్చిన ఇప్పటి వరకు తమ కష్టాలను ఏ ఒక్క ప్రజా ప్రతినిధి కాని, అధికారి తీర్చ లేదు అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి ఖిరిడి గ్రామానికి వెంటనే రోడ్డు మరియు వంతెన నిర్మించి , సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపాలని గ్రామస్తులు కోరు కుంటున్నారు.

## సేవలో అగ్రగామి - లైఫ్ చారిటబుల్ ట్రస్ట్

-కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కొలను హన్మంత్ రెడ్డి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్‌కు చెందిన లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలకు గాను, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా సేవా పురస్కారాన్ని అందజేసారు.ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరిలోనూ సేవా భావం ఉండాలని ఆకాంక్షించారు. ప్రగతి నగర్ 6వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు జెగ్గా మధుసూదన్ రెడ్డి, లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న నిరంతర సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ పురస్కారానికి అందించారన్నారు. ఈ కార్యక్రమంలో లేక్ వ్యూ కాలనీ అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు శాస్త్రి, కృష్ణారెడ్డి, వెంకట్, శ్రీకాంత్, నవీన్, సూర్య కళ్యాణ్, భవదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కార్యాలయంలో చెలరేగిన మంటలు

ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 16:



మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి కార్యాలయంలోని ఉపాధి హామీ పనులకు సంబంధించిన ఫైల్స్ మొత్తం దగ్ధమయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధి హామీ కార్యాలయంలో, రెండు శాఖలు కార్యాలయం విధులు నిర్వహిస్తున్నారు. ఇందిరా క్రాంతి పథకం, ఉపాధి హామీ కార్యాలయం కార్యకలాపాలు ఈ భవనంలో నిర్వహించడం జరుగుతుంది. శనివారం మధ్యాహ్నం కార్యాలయంలో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడడంతో స్థానికులు సంబంధిత అధికారులకు సమాచారం అందించడం జరిగింది. స్థానికులు యువకులు నీళ్లు పోసి మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా ఇంతలోనే ఫైర్ డిపార్ట్మెంట్ వచ్చి మంటలు అదుపులోకి తీసుకొచ్చారు .

## మడేలయ్య దేవాలయ ఉత్సవాలు ప్రారంభం

మునగాల - ప్రతినిధి, ఆగస్టు16, (తెలంగాణ పత్రిక)



మునగాల గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక చెరువు గట్టు శివాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన రజకుల కుల దైవం శ్రీ సీతాలమ్మ సమేత మడేలయ్య స్వామి నూతన దేవాలయ ప్రారంభోత్సవ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభించారు. నూతన దేవాలయం నందు ఆగస్టు 18 న సోమవారం ప్రతిష్టించనున్న సీతాలమ్మ, మడేలయ్యా, పోతురాజుల విగ్రహాలను శనివారం స్థానిక శివాలయం నందు ప్రత్యేక ట్రాక్టర్ పైకి ఎక్కించి మునగాల గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని రజక ఆడపడుచులు తమ ఇంటి ముందుకు వచ్చిన స్వామి వారి విగ్రహాలకు నీళు ఆరబోసి, పసుపు కుంకుమల పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు ముక్కోళ్ల వెంకటేశ్వరరావు, దేవాలయ కమిటీ అధ్యక్షులు తంగెళ్ల నాగేశ్వరరావు , దేవాలయ కమిటీకార్యవర్గ సభ్యులు, మరియు రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణీ చేసిన బలరాం జాదవ్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 16 :-



ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం బజార్హత్నూర్ మండలం సుంగుగూడ (జల్లుగూడ) గ్రామంలో శనివారం రోజునా కురిసిన భారీ వర్షాలకు నీళ్లు వరదల వచ్చి ఇళ్లలో చేరడంతో బట్టలు దుప్పట్లు తడిచిపోవడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ సింగుగూడకు వెళ్లి దుప్పట్లు ఇవ్వడం జరిగింది. సహాయం చేసినందుకు బలరాం జాదవ్ కి గ్రామస్తులు ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## రెబ్బెన పట్టణ కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీలో రెబ్బన తాజా మాజీ సర్పంచ్ బొమ్మినేని అహల్య దేవి తనయుడి సహాయక చర్యలు

తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి..



ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జలమయమైన రెబ్బెన పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ వాసులకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి అండగా నిలిచారు. ఇటీవల కాలనీని సందర్శించి ప్రజల సమస్యలు విన్న ఆమె, తక్షణమే వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం,ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నిన్న రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకు ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం సహాయక చర్యలు వేగవంతం చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, మాజీ సర్పంచ్ బొమ్మినేని అహల్య దేవి కుమారుడు బొమ్మినేని శ్రీధర్ కాలనీని సందర్శించి, పరిస్థితిని సమీక్షించారు. ఇళ్లలోకి చేరిన వరద నీటి వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆయన స్వయంగా తెలుసుకున్నారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి , వరద నీటిని మళ్లించేందుకు చర్యలు చేపట్టాలని, అలాగే భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు, బొమ్మినేని శ్రీధర్ మరమ్మత్తు పనులను పర్యవేక్షించారు. వరద నీటిని తక్షణమే పక్కకు మళ్లించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నారు. ఈ కష్ట సమయంలో ప్రజలకు పూర్తి అండగా ఉంటామని, అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి చొరవకు, కాలనీ ప్రజల పట్ల ఆమె చూపిన శ్రద్ధకు సర్వత్రా అభినందనలు వ్యక్తమవుతున్నాయి. ఈ కార్యక్రమం లో మాజీ వార్డ్ మెంబర్ గోగర్ల రాజేష్, దుర్గం భరద్వాజ్, వినోద్ జస్వాల్, , బాబాయ్, పర్వతాలు, షేక్ మన్సూర్ అలీ, వర కృష్ణ, మనీష్ జస్వాల్,T. మనీష్, ఎన్టీఆర్ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పాకాల కట్ట మైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట ఆగస్టు 16 తెలంగాణపత్రిక





పాకాల సరస్సు మత్తడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఖానాపూర్ మండలంలోని పాకాల సరస్సు మత్తడి పోస్తున్న శుభ తరుణంలో కట్టమైసమ్మ తల్లి మత్తడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నియోజకవర్గ రైతులకు శుభాకాంక్షలను తెలియజేసిన నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ కార్య క్రమంలో ఒడిసి ఎమ్మెస్ చైర్మన్ గుగులోతు రామ స్వామి నాయక్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయడి రవీందర్ రెడ్డి, జె జెడ్పి మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగేల్లి వెంకట్ నారాయణ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్,మునిగాల వెంకటరెడ్డి, మాజీఎంపిపి వేముల పల్లి ప్రకాష్ రావు,కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు, నామాల సత్యనారాయణ, బానోతు సారంగపాణి, సుకినే రాజేశ్వరరావు, మాజీ మార్కెట్ చైర్మన్, పొన్నం మొగిలి, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు, గోనె యువరాజ్, మాజీ ఎంపిటిసిలు, సర్పంచ్లు, మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షుడి పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

- రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర
- బహిరంగ క్షమాపణ చెప్పాలి.

వెంకటాపురం( తెలంగాణ పత్రిక) ఆగస్టు 16



వెంకటాపురం మండల కేంద్రంలో శనివారం జిఎస్పి అత్యవసర సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర హాజరై మాట్లాడుతూ. రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్య నారాయణ పై దుబ్బ రాజు చేసిన అనుచిత వ్యాఖ్యల ను ఖండించారు.గోండ్వానా సంక్షేమ పరిషత్ సుదీర్ఘ ఉద్యమ చరిత్ర ఉన్నదని గుర్తు చేశారు.చర్ల మండలా నికి చెందిన,దుబ్బ రాజు అనే వ్యక్తి తన స్వలాభం కోసం ఆర్థికంగా ఎదగడం కోసం దిక్కు మొక్కు లేని గిరిజన అభ్యుదయ సేవ సంఘం ఏర్పాటు చేసుకున్నాడని, చర్ల మండల కేంద్రంలోని బహుళ అంతస్తుల పై LTR. నోటీసులు జరిచేపిస్తూ గిరిజనేతరులతో బేరసారాలు ఆడేది నువ్వుకదాని సూటిగా ప్రశ్నించారు.గిరిజన సంఘ ఏర్పాటు చేసిన ఆదివాసి నాయకుల పై బురద చల్లే ప్రయత్నం మానుకోవాలని హెచ్చరించారు.సంఘం ఏర్పాటు యొక్క బైలా ఏం చెప్తుందో ఒక్క సారి తెలుసుకొని విమర్శలు చేస్తూ బాగుతుందని అన్నారు.మా రాష్ట్ర అధ్యక్షుడిని విమర్శించే స్థాయి నీకు ఉందా?కబార్దర్ దుబ్బ,మా అధ్యక్షుడి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు,దుబ్బలో కలసి పోతావు అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు...

## కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్

తెలంగాణ పత్రిక /కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి..



కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ శనివారం రోజు కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో స్టేషన్ రికార్డులు, కేసుల ప్రోగ్రెస్, సీసీ కెమెరా పర్యవేక్షణ, ఆయుధాల భద్రత, స్టేషన్ పరిశు భ్రత తదితర అంశాలను సవివరంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజల్లో న్యాయం పట్ల విశ్వాసం పెంచేలా పని చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పని చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు చేపట్టే వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. అంతేకాక, స్టేషన్ పరిధిలో నేరాల నివారణకు గ్రామస్థాయిలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ ద్వారా, ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా ఎస్పీ తో కాగజ్ నగర్ డిఎస్పి రామానుజం, సిఐ ప్రేమ్ కుమార్, ఎస్ ఐ లు ఉన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు పొందని కుటుంబమే లేదు

- ఎమ్మెల్యే రాగమయి దయానంద్

సత్తుపల్లి, ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక)



ఈ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు పొందని కుటుంబమే లేదని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత, ప్రజా శ్రామికురాలు, పేదోళ్ల అమ్మ, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శనివారం సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి గ్రామంలో నిరు పేద కుటుంబానికి చెందిన మన్మధరావు, గిరి లకు ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అందించగా ఆ ఇల్లు నిర్మాణ క్రమంలో ఉండగా స్వయంగాఇందిరమ్మ ఇల్లు పనులు పరిశీలించి, లబ్ధిదారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. సుమారు 15 సంవత్సరాలుగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు వున్న ఇల్లు ను కూడా ఎమ్యెల్యేకు చూపించి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారంమొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు అందించగా లబ్ధిదారుల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం గొప్ప ఆనంద భరితమైన స్పందన స్వయంగా తెలుసుకున్నారు ఎమ్మెల్యే రాగమయి దయానంద్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రివర్యులు బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆధ్వర్యంలో మన సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టాలని, ఇందిరమ్మ ఇండ్లు అన్ని గ్రామాల్లో శరవేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయి, అని తెలిపారు.. 2 వ విడత లో మరియు 3 వ విడత లో అర్హులు గల లబ్ధిదారుల అందరికి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుంది అని ప్రజలకు హామీ ఇచ్చారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన ప్రభుత్వ పథకాలు ద్వారా గ్రామ, గ్రామాన, పట్టణలలో పండుగ వాతావరణం వుంది అని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ పాలన లో పేద ప్రజలకు అందని ద్రాక్ష లా పథకాలు వున్నాయి అని ఆ పార్టీ ని విమర్శించారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, మాజీ కౌన్సిలర్స్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు కుమారి, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహా రావు, చల్లగుళ్ల కృష్ణ రావు, కమల్ పాషా, మానుకోట ప్రసాద్, సత్తుపల్లి పట్టణ, మండల, రుద్రాక్షపల్లి, తాళ్లమడ, పాకలగూడెం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఏ సి ఈ డయాసిస్ ఇండియా వైడ్ చర్చ్

**-మీడియా ప్రతినిధిగా బిషప్ డాక్టర్ జీవై దాస్ ఎల్లం నియామకం**

కామారెడ్డి ,అగస్టు 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఫోర్త్ హౌస్ ఆఫ్ బిషప్ ఇండియా మీటింగ్ అబాయ్డింగ్ ఓప్ చర్చ్ నెల్లూరు, ఆంధ్ర ప్రదేశ్ బిషప్ డాక్టర్ టైటాస్ నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో మహిమకరముగా జరిగినది. భారతదేశ %శీ%పలు రాష్ట్రాల నుండి 70 మంది బిషప్ లు పాల్గొన్నారు. ప్రైమట్ ఆర్చ్ బిషప్ డాక్టర్ విజయ్ మోహన్ రావు ప్రత్యేక సందేశం అందించి కానన్ల గూర్చి వివరించారు. రానున్న దినాలలో డయాసిస్ భారతదేశంలో పాలు సేవా కార్యక్రమాలు నిర్వహణ కొరకు తీర్మానములు చేయడము జరిగినది. బిషప్ డాక్టర్ జీవై దాస్ ఎల్లం డయాసిస్ కామారెడ్డి పాలు రాష్ట్రాలలో సేవా కార్యక్రమాలను గుర్తించి నాపైన నమ్మకం ఉంచి డయాసిస్– వరల్డ్ వైడ్ చర్చ్ మీడియా ప్రతినిధిగా నియమించడం గొప్ప సంతోషకరమైన విషయమని నా నియామకం బలపరిచి ఆమోదించిన ప్రైమట్ ఆర్చ్ బిషప్ డాక్టర్ విజయ్ మోహన్ రావు వారికి సీనాడ్ కమిటీ , సీనియర్ బిషప్ లకు, బిషప్ లందరికీ ప్రత్యేక ధన్యవాదములు బిషప్ డాక్టర్ జీవై దాస్ ఎల్లం తెలియజేశారు.




# పాండురంగాపురం యూత్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**– హాజరైన టిపిసీసీ జనరల్ సెక్రటరీ**
**– నాగ సీతారాములు**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని పాండురంగాపురం గ్రామపంచాయతీలో గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు రమేష్ రాథోడ్,యూత్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కృష్ణుడి విగ్రహ ప్రతిమకు పూజలు చేశారు, మహిళలు యువకులు ఉత్సాహంగా హాజరు అయ్యారు, ఈ కార్యక్రమం లో అఖిల భారత యాదవ మహా సభ రాష్ట్ర యువజన సెక్రటరీ వల్లపు యాకయ్య యాదవ్,జిల్లా సెక్రటరీ కుక్కల సాంబయ్య, మారుతి శ్రీనివాస్, ఆమడగాని జయ ప్రకాష్,బొబ్బల వెంకట్, అనుదిప్ యాదవ్ ఆర్గనైజర్, జల్లారావు చందు,చంటి యాదవ మండల ప్రెసిడెంట్ మార్గం అంకయ్య యాదవ్, మండల యూత్ అధ్యక్షులు ఇట్టెబోయిన రాజశేఖర్, గ్రామ అధ్యక్షులు మన్నెం రాంబాబు, ఎర్రగడ్డ ప్రభాకర్, పసల రాంబాబు, మారుతి నవీన్,పెరుగు ప్రశాంత్, పోతురాజు పవన్,చీమల కుమారస్వామి, రవీందర్, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, భరత్ రాజ్, ఎర్రగడ్డ కృష్ణం రాజు, సోమబోయిన రమేష్, గుండాల నాగరాజు, దాసరి రమేష్ బిజెపి కిసాన్ మోర్చా జిల్లా నాయకులు, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ భద్రు నాయక్,గుండాల వెంకట నారాయణ, మార్గం పవన్ కుమార్, పెరుగు యస్వంత్. చల్లా లింగయ్య, ముంతా బుచ్చయ్య, దర్గయ్య, సురేష్ తదితరులు పాల్గోన్నారు.



# పద్మశ్రీ మందకృష్ణ మాదిగన్న గారి ఆదేశాల మేరకు

**- సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్.**

వాజేడు (తెలంగాణ పత్రిక) ఆగస్టు 16.

వాజేడు మండల కేంద్రంలో వాజేడు లోనే ఎమ్మార్పీఎస్ వాజేడు మండల అధ్యక్షులు చెన్నం స్వామి మాదిగ గారి ఆధ్వర్యంలో, ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ఇన్చార్జి శాతాల రమేష్ మాదిగ ,ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ. వికలాంగులు, వృద్ధులు, జంతువుల ఆసరా పై ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి ఉండాలని సెప్టెంబర్ 9న పెరేడ్ గ్రౌండ్లో జరగబోయే వృద్ధుల , వితంతువుల,వికలాంగుల, బహిరంగ సభకు గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న సందర్భంగా. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ము తమ ఎన్నికల మేనిఫెస్టో హామీ ఇచ్చి తప్పించుకుంటుందని. వికలాంగులకు 6000 రూపాయలు,వృద్ధులకు 4000 రూపాయలు, వితంతువులకు4000 రూపాయలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వపై పెన్షన్ దారులతో పెద్ద ఎత్తున పోరాటాల సిద్ధపడవలసి వస్తుందని ప్రజలకు పిలుపునిస్తూ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. వాజేడు దళితవాడలో నూతన వికలాంగుల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. వికలాంగుల పోరాట సమితి అధ్యక్షురాలుగా చెన్నం చిలక, ఉపాధ్యక్షురాలుగా చెన్నం గౌతమి, వితంతువుల నూతన కమిటీ. అధ్యక్షురాలు చెన్నం సమ్మక్క, ఉపాధ్యక్షులుగా పెద్దలాలయ, ప్రధాన కార్యదర్శిగా సత్యానందం, కార్యదర్శిగా మల్లయ్య, ఏ కమిటీలు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చెన్నం మల్లక్క, బతుకమ్మ, శాంతా, రామ్మూర్తి, శ్రీను, ఈశ్వరి, నరసమ్మ, పెద్దలక్ష్మి, సమ్మక్క, దాసరి బాబు, వెంకటాపురం వాజేడు మండలాల ఎంఆర్పిఎస్ ఇంచార్జి వావిలాల స్వామి మాదిగ పాల్గొనడం జరిగింది. MRPS వాజేడు మండల అధ్యక్షులు చెన్నం స్వామి మాదిగ ఆధ్వర్యంలో వాజేడు మండల కేంద్రంలోని ఈరోజు వృద్ధులు వితంతువుల వికలాంగుల సమావేశం వావిలాల స్వామి మాదిగ వాజేడు ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ఇన్చార్జి చాతాల రమేష్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వికలాంగులు వృద్ధులు వితంతువుల ఆసరా పెన్షన్ల పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలి సెప్టెంబర్ 9న పెరేడ్ గ్రౌండ్లో జరగబోయే వృద్ధుల వితంతువుల వికలాంగుల బహిరంగ సభకు గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న సందర్భంగా వృద్ధుల వితంతుల వికలాంగుల పెన్షన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టో హామీ ఇచ్చి తపించు కుంటూదని వికలాంగులకు 6000, వృద్ధులకు 4000 రూపాయలు, వితంతులకు 4000 రూపాయలు, ఒంటరి మహిళలకు 4000, రాష్ట్ర ప్రభుత్వము వెంటనే మంజూరు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వంపై పెన్షన్ దారులతో పెద్ద ఎత్తున ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధపడాల్సి ఉంటుందని ప్రజలకు పిలిపునిస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నూతన వికలాంగుల మరియు వితంతు వృద్ధుల నూతన కమిటీలు నిర్మాణం చేయడం జరిగింది VHPS గ్రామ కమిటీ అధ్యక్షురాలు చెన్నం చిలుక ఉపాధ్యక్షురాలు గౌతమి వితంతువుల నూతన కమిటీ అధ్యక్షురాలు చెన్నం సమ్మక్క ఉపాధ్యక్షురాలు చెన్నం నర్సు ప్రధాన కార్యదర్శి జాడి పార్వతి వృద్ధుల నూతన కమిటీ అధ్యక్షులు చెన్నం నరసయ్య ఉపాధ్యక్షులు పెద్దలాలయ్య ప్రధాన కార్యదర్శి సత్యానందం కార్యదర్శి మల్లయ్య సమావేశంలో చెన్నం మల్లక్క బతుకమ్మ శాంత రామ్మూర్తి శ్రీను ఈశ్వరి నరసమ్మ పెద్ద లక్ష్మి సమ్మక్క దాసరి బాబు గ్రామలో వృద్దులు వితంతులు మరియు వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు సామాజిక న్యాయ కృతజ్ఞతుల వావిలాల స్వామి మాదిగ MRPS వాజేడు నూగురు వెంకటాపురం (మండలాల) ఇన్చార్జి.



# భవన నిర్మాణ కార్మిక సంఘం 5వ మండల మహాసభలను జయప్రదం చేయండి

మునగాల – ప్రతినిధి, ఆగస్టు 16, (తెలంగాణ పత్రిక)

భవన నిర్మాణ కార్మిక సంఘం మునగాల మండల 5వ. మహాసభలు ఈనెల 18న సోమవారం నాడు జరుగు మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం సుందరయ్య భవనంలో షేక్ దస్తగిరి అధ్యక్షతన జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం గత మండల మహాసభ నుంచి నేడు జరగబోతున్న మండల మహాసభ వరకు గత కార్యక్రమాల సమీక్ష పై చర్చించుకుని భవిష్యత్తు కర్తవ్యాలను ఈ నెల 18న సోమవారం జరుగు 5 వ మండల మహాసభలో రూపొందించుకొని కార్మికుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం కొరకు నిరంతరం పని చేస్తామని తెలియజేస్తూ కార్మికులందరూ ఈ మహాసభలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు షేక్ దస్తగిరి మండల కార్యదర్శి నాగేంద్రబాబు మండల సహాయ కార్యదర్శి అల్లి నాగరాజు సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కోలా ఆంజనేయులు ఉపాధ్యక్షులు షేక్ సైదా షేక్ జాన్ పాషా షేక్ కాజా, జి కనకయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# చందు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన కరాటే వేణు

(తెలంగాణ పత్రిక ఆగస్టు 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

మన ప్రియతమ నాయకులు, తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి (శీనన్న) వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ గౌరవనీయులు చందు కరాటే వేణు స్వయంగా వారి స్వగృహం దగ్గరికి వెళ్లి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి చాలా పర్సనల్ సత్కరించారు తర్వాత అనంతరం స్వీట్లు పంపిణీ జరిగింది. ఈ శుభదినాన మీ జీవితంలో ఎల్లప్పుడూ ఆరోగ్యం, ఆనందం, విజయాలు నిండాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో సంతోషంగా జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ ఉమ్మినేని కృష్ణ ఇమామ్ బాయ్ నాగేశ్వరరావు మొగిలిచర్ల సైదులు చింతమల్ల గురుమూర్తి దుర్గమ్మ ఎయిర్టెల్ నరసింహారావు కరాటే వేణు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# పంట పొలాల్లో ఇసుక మేటలు

మంగపేట ఆగస్టు 16(తెలంగాణ పత్రిక)



శుక్రవారం రోజు అర్ధరాత్రి కురిసిన అతి భారీ వర్షాలకు బాలన్న గూడెం శివారులోని ఉన్న కుమ్మరి వెంకన్న, సల్లూరి నర్సయ్య, సల్లూరు సమ్మయ్య తిమ్మంపేట గ్రామానికి చెందిన రైతుల పొలాలు దాదాపు 20 ఎకరాల వరద ప్రవాహానికి గురై మొత్తం నాటు కొట్టుకుపోవడం వల్ల భారీ నష్టం జరిగింది మల్లూరు వాగు ప్రాజెక్ట్ కాలువ మరమ్మతులు లేక ఇలా ప్రతి సంవత్సరం వరదలకు గురవుతున్నాయని రైతులు వాపోతున్నారు ఇరిగేషన్ అధికారులు దీనిని గుర్తించి కాల్వ మరమ్మత్తులు చేపించగలరని రైతులు కోరుచున్నారు అలాగే ప్రభుత్వం దీనిని గుర్తించి నష్టపరిహారం అందించగలరని పత్రిక మిత్రుల ద్వారా తెలియజేయుడమైనది.

# ఆత్మ సజీవులు అయోధ్య చారి

**– ప్రముఖ న్యాయవాది సామాజిక కార్యకర్త కర్నె రవి...**

మణుగూరు ఆగష్టు 16, తెలంగాణ పత్రిక.



బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించిన సీపీఐ నేత బొల్లోజు అయోధ్య చారి వీర మరణం పొంది ప్రతీ ఒక్కరి హృదిలో ఆత్మ సజీవులుగా నిలిచారని న్యాయవాది, ప్రముఖ సామాజిక కర్త కే రవి కీర్తించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆయన వ్యక్తిత్వాన్ని గుర్తు చేస్తూ కర పత్రాలు విడుదల చేశారు. ధర్మం కోసం చారి చేసిన పోరాట ప్రతిమను వారసత్వంగా తీసుకుని బడుగు బలహీన వర్గాలు, తమను నమ్ముకున్న ప్రజల ఆశయ సాధనకు కృషి చేస్తామని రవి శపథం చేశారు.

# మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకలు ఘనంగా



తెలంగాణ ఆగస్టు 16

రాయికోడ్ మండల మాందాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ సంగమేశ్వర్ పటేల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు బసవరాజ్ పటేల్ మాజీ సర్పంచ్ నవీన్ మాజీ ఎంపీటీసీ పండరి నాయకులు మక్సు విట్టల్ రెడ్డి దత్తు రాజు. నాకు పటేల్ గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



సత్తుపల్లి, ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి మండలం, గౌరీగూడెం గ్రామం లో దమ్మపేట ఎంపీడీఓ రవీంద్ర కుమారుడు వరుడు నిశాంత్ రెడ్డి, వధువు అనూష వివాహం జరగ్గ శనివారం నూతన దంపతులను సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత, నిరంతర ప్రజా సేవకురాలు, పేదోళ్ల అమ్మ, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ, సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సహస్ర జన్మదిన వేడుకలు



సత్తుపల్లి, ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి మండలం కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మట్టా కుటుంబ ఆత్మీయు లు దొడ్డా శ్రీనివాసరావు మనుమరాలు సహస్ర జన్మదిన సందర్భంగా క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత, పేదోళ్ల అమ్మ, ఉచిత వైద్య ప్రదాత, అణగారిన వర్గాల ఆశాదీపం, నిరంతర ప్రజాస్రామికుడు, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు శివా వేణు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయుకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## వివాహ రిసెప్షన్ వేడుక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా దంపతులు



సత్తుపల్లి, ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి జె కన్వెన్షన్ లో శనివారం జరిగిన సత్తుపల్లి పట్టణం, లలితకుమార్ రోడ్ వాసి వరుడు డాక్టర్ అర్షిద్ వివాహ రిసెప్షన్ వేడుక కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు నిరంతర ప్రజా శ్రామికురాలు, అభివృద్ధి ప్రదాత, పేదోళ్ల అమ్మ, ఉచిత ఆరోగ్య ప్రదాత పేదోళ్ల ఆపద్బాంధవుడు, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, నాయకులు పాల్గొన్నారు.

## బొగత జలపాతం పర్యటకుల సందడి.





వాజేడు ( తెలంగాణ పత్రిక) ఆగస్టు 16.

వాజేడు మండల పరిధిలోనే బొగత జలపాతం ప్రస్తుతం పర్యాటకులకు స్వర్గ ధామం లామారింది. ఈ మూడు రోజుల కురిసిన వర్షం వలన గోదావరి ఉపనదులు ప్రవాహం పెరగడంతో బొగత జలపాతం దగ్గర సెలవ దినం కావడం వలన పర్యటకులు అతిక సంఖ్యలో తరలివచ్చారు. జలపాతా అందాలను వీక్షించారు. ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించాలనుకునే వారికి ఇది సరైన సీజన్ గా మారింది. వర్షాల వలన పచ్చదనం మరింత విరబూసి, జలపాతం చుట్టుపక్కల ప్రాంతం సరికొత్త రూపాన్ని పర్యటకులను ఆకర్షిస్తుంది. నీరు 40 మీటర్ల ఎత్తు నుండి అద్భుతంగా కిందికి పడుతూ రామ బాణం లాగా చిరుజల్లులతో కూడిన శబ్దం చేస్తూ. విశాలమైన అరణ్యంలో ఉన్న పక్షుల కిలకిల అలవరిస్తూ ఇవన్నీ పర్యా టకులను ఆకర్షిస్తున్నాయి. ఈవారం అంతలో ఇక్కడ సదర్శకులు రద్దు ఎక్కువగా కనిపిస్తుంది. అక్కడ స్థానికులు, పర్యటక విభాగ అధికారులు పర్యటకు లు సురక్షిత దూరంలో ఉంచుతూ ఎలాంటిహాని కలగకుండా ప్రోత్సహిస్తున్నారు.

## జాతీయ పురస్కారానికి డాక్టర్ బాలు.

-న్యూఢిల్లీలో పురస్కారాన్ని అందజేయనున్న లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా

కామారెడ్డి ,ఆగస్టు 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తలసేమియా వ్యాధితో బాధ పడుతున్న చిన్నారుల కోసం దేశంలోనే అత్యధిక యూనిట్ల రక్తాన్ని సేకరిం చడం, వ్యక్తిగతంగా 77 సార్లు రక్తదానం చేసినందుకు గాను ఐవిఎఫ్ జాతీయ పురస్కారాన్ని 19 వ తేదీ మంగళవారం రోజున లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా మరియు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మెఘవాల్ చే న్యూఢిల్లీలోని హొటల్ ది అశోక్ లో అందుకోవడం జరిగింది అని తెలియజేశారు. ఈ అవార్డును అందుకోవడానికి సహకరించిన ఐవీఎఫ్ జాతీయ అధ్యక్షులు అశోక్ అగర్వాల్, సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంగరంగ వైభవంగాశ్రీ కృష్ణాష్టమి వేడుకలు

వనపర్తి జిల్లా,తెలంగాణ పత్రిక చిన్నంబావి మండలం తేదీ16



చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.శ్రీకృష్ణుని గుడి దగ్గర శ్రీ కృష్ణారుక్మిణిల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు, అనంతరం దాత సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామంలోని పురవీధుల గుండా ఎడ్లబండ్లపై కృష్ణారుక్మిణిలను మేళతాళాలు, సాంస్కృతిక కార్యక్రమాలు,బొడ్డెమ్మ,కోలాటలతో ఊరేగించారు. ఊరేగింపు అనంతరం ఉట్లు కొట్టే కార్యక్రమం ఏర్పాటు చేయగా యువకులు ఉత్సాహంగా పోటీలో పాల్గొన్నారు.కార్యక్రమంలో యాదవ సోదరులు, సోదరీమణులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 19న కామారెడ్డి లో ఏచూరి సంస్మరణ సభ

– సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

కామారెడ్డి ఆగస్టు 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఈనెల 19 మంగళవారం రోజున సిపిఎం పార్టీ అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభ కామారెడ్డి పట్టణంలోని మున్నూరు కాపు కళ్యాణ మండపంలో జరుగుతున్నదని దీనికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ గారు హాజరవుతున్నారని కావున ఇట్టి కార్యక్రమాన్ని జిల్లాలోని పార్టీ కార్యకర్తలు పార్టీ శాఖ కార్యదర్శులు సభ్యులు పార్టీ శ్రేణులు రైతులు కార్మికులు విద్యార్థి యువజనులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చంద్రశేఖర్ కోరారు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు 6 వెంకట్ రాములు గారు కూడా హాజరవుతున్నారని తెలిపారు. సీతారాం ఏచూరి గారు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మాత్రమే నాయకుడిగా కాకుండా ప్రపంచ



కమ్యూనిస్టు పార్టీలకు ఒక దిక్సూచి లాగా మార్గదర్శిలాగా పనిచేశాడని అన్నారు. దేశం కోసం దేశ ప్రజలు రైతాంగం కార్మికుల కోసం అట్లాగే ప్రపంచ కార్పొరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా సామ్రాజ్యావాదానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలని నిర్మించిన వ్యక్తి అని భారత పార్లమెంటులో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకున్నాడని పార్లమెంటు ఉద్దేశించి ఏచూరి చేసిన ప్రసంగం దేశ భవిష్యత్తుకు యువతరానికి మార్గదర్శిలాగా పనిచేస్తుందని తెలిపారు. ఆయన లేనిలోటు తీర్చలేనిదని హేచురు గారికి నివాళులు అర్పించడం అంటే ఆయన చూయించిన బాటలో ముందుకెళ్లడమేనని తెలిపారు. విద్యార్థి దశలోనే ఢిల్లీలోని చరిత్ర ఆత్మక జేఎన్యు విద్యార్థి సంఘం అధ్యక్షులుగా గెలిచి అనేక విద్యార్థి ఉద్యమాలను నిర్మించిన వ్యక్తిగా ఎమర్జెన్సీ సమయంలో అరెస్టులకు భయపడకుండా ఇందిరా గాంధీ గారి ఇంటి ముందు ధర్నా నిర్వహించి జేఎన్యూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేశాడు కాబట్టి అంతటి మహనీయుని మనం ఆదర్శంగా తీసుకోవాలని ఆయన బాటలో నడవాలని 19న జరిగే కార్యక్రమాన్ని జిల్లాలోని రైతులు కార్మికులు యువజనులు అట్లాగే ఏచోరీ గారి అభిమానులు అందరు కూడా హాజరై విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ కామారెడ్డి జిల్లా కమిటీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు వెంకట్ గౌడ్ మోతీరాం నాయక్ కొత్త నరసింహులు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# గిరిజన గ్రామాల్లో అభివృద్ధికి ఆమడ దూరం

-మురికి నీటి నిల్వలతో, అపరిశుభ్రత వాతావరణం
-దుర్వాసన , దౌర్భాగ్యం కలిసి తాండవం
-వర్షపు నీరు డ్రైనేజీ నీళ్లు. కలసి ప్రవాహం
-సర్కారు వారు నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్ల దుస్థితి
-ఆఫీసర్ సార్లు రారు చూడరు
-ఐదేళ్ల ఒకసారి ఓట్ల అడగటానికి వచ్చే మహానుభావులు
-ప్రాణాంతకమైన డెంగ్యూ దోమల విజృంభణ

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక)

అన్నపురెడ్డిపల్లి మండలంలోని భీముని గూడెంగూడెం గ్రామ పంచాయతీలో, కొండాయిగూడెం డబల్ బెడ్ రూమ్, ఇళ్ల వద్ద నాలుగైదు లైన్లతో రహదారులు ఉన్నప్పటికిని, ఈ యొక్క రహదారుల్లో, పూర్వకాలంలో కాలిబాటలు లా వదిలివేయడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది, ఈ యొక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గత బిఆర్ఎస్ పాలనలో నిర్మాణం కొనసాగినప్పటికీని, కనీస



సౌకర్యాలైన రోడ్లు వేయడం ఇప్పటివరకు ప్రభుత్వం మారి సుమారు ఏడాదిన్నర కాలం ముగిస్తున్న. ఎటువంటి రహదారుల పనులు కూడా చేపట్టకపోవడం గమనార్హం. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు. ఇళ్లలో నుంచి వచ్చే డ్రైనేజీ వాటర్ మరియు వర్షపు నీరు కలిసి, దిగువ భాగంలో, ఉన్నటువంటి మరొకరి ఇళ్లపై ప్రవహించడం. అదే దోమలు నడిచేటువంటి, ప్రజలకు దుర్వాసనతో మురికి నీటి గుంటలో. అపరిశుభ్రంగా కనిపించటమే కాకుండా, ఈనీటి నిలువలపై, పంచాయతీ అధికారులు కనీసం బ్లీచింగ్, దోమల మందు పిచికారి కూడా లేకపోవడం వలన,



డెంగ్యూ మలేరియా వంటి ప్రాణాంతకమైన దోమలు విజృంభనతో, యొక్క డబల్ బెడ్ రూమ్ వాసులు అష్ట కష్టాలు పడుతూ జీవనం వెళ్లదీస్తున్నారు. మరి ఇలాంటి పరిస్థితుల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే వేల, ఆరోగ్య సిబ్బంది కానీ పంచాయతీ అధికారులు కానీ కనీసం దృష్టి సారించకపోవడం. చెప్పుకోదగ్గ విషయమని, ఈ ఒక్క విషయంపై. ఇప్పటికైనా మండల మరియు జిల్లా అధికారులు స్పందించి, కనీసం రహదారి పనులు చేపట్టి మురికినీటి నిల్వలు ఉండకుండా చూడాలని, డబల్ బెడ్ రూం నివాసులు, అధికారులను వేడుకుంటున్నారు

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మదన్మోహన్

కామారెడ్డి, ఆగస్టు 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ సదాశివనగర్ మండలంలోని తిర్మానపల్లి, కల్వరాల్, పద్మజీవాడి, మోడేగావ్, ధర్మరావుపేట, అమర్లబండ గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడారు.నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే , లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. లబ్ధిదారులు స్పందిస్తూ, పనుల నాణ్యత, పురోగతి పట్ల సంతృప్తిగా ఉన్నట్టు తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ పేదోడు ఇల్లు కట్టి గృహప్రవేశం చేసిన



రోజే విజయం సాధించిన వాళ్ళం అవుతామణి అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ కాలనీ లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇటీవల గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్ గారిని కలిసి నియోజకవర్గానికి మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని ప్రథమ స్థానం లో నిలిపెందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

కల్వరాల్ గ్రామంలో శ్రీ కృష్ణ దేవాలయ సందర్శన

శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ కల్వరాల్ గ్రామంలోని శ్రీ కృష్ణ దేవాలయాన్ని సందర్శించారు. దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తులతో కలసి పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్మించనున్న ఫంక్షన్ హాల్‌కు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ఫంక్షన్ హాల్ నిర్మాణం ద్వారా గ్రామస్థులకు సమూహ కార్యక్రమాలు నిర్వహించేందుకు మంచి వేదికగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా కృష్ణాష్టమి జయంతి వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 16 తెలంగాణ పత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం జానకిపురం గ్రామం లో వెంచేసి ఉన్న శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయం లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి భక్తులు ఆలయానికి మంగళ తోరణాలు అలంకరించి, మేళా తాళల నడుమ స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. గ్రామం లోని యాదవ సోదరులు, పూజది కార్యక్రమాలలో పాల్గొని, గో పూజ, గోత్ర నామ పూజలు నిర్వహించారు. ఆర్టిస్టులు మేళతాలాలతో, సంప్రదాయ నృత్యాలతో స్వామి ని ఊరేగించి, గ్రామ సేవ నిర్వహించారు.



సాయంత్రం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆనండోత్సాహలతో,, ఆట పాటలతో ఉట్టి కొట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ కార్యక్రమం లో కట్ట శివ, కర్రి మల్లయ్య, మణికల సోమయ్య, ప్రసాద్, సత్యం, రాంబాబు, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, వెంకటనారాయణ, శంకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ మహా సంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యుడుగా మద్దిశెట్టి

సత్తుపల్లి ఆగస్టు16 (తెలంగాణ పత్రిక)



విశ్వ హిందూ మహాసంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా మరియు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ఇన్‌చార్జ్ అధ్యక్షుడిగా నియమించారు.విశ్వ హిందూ మహాసంఘ్ జాతీయ కన్వీనర్ మహంత్ ముకేశ్ నాథ్, జాతీయ ఉపాధ్యక్షురాలు లక్ష్మీ ఠాకూర్, జాతీయ అధ్యక్షుడు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగింది. ఈ నియామకం ద్వారా, దక్షిణ భారత రాష్ట్రాల్లో హిందూ సమాజం ఐక్యత, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ, యువతలో దేశభక్తి, ధార్మిక చైతన్యం పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టబడతాయి. ఈ నియామకానికి సంబంధించి, విశ్వ హిందూ మహాసంఘ్ జాతీయ నాయకత్వానికి మద్దిశెట్టి సామేలు కృతజ్ఞతలు తెలుపుతూ, తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి, విశ్వ హిందూ సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.విశ్వ హిందూ మహాసంఘ్ జాతీయ కార్యాలయం, వార్ధా, మహారాష్ట్ర,

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలు కేటాయించండి

-సిపిఎం జిల్లా నాయకులు ఆంజనేయులు

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)



కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలో దాదాపు 25 సంవత్సరాల క్రితం సర్వేనెంబర్ 281/2లో 8 ఎకరాల భూమిలో 165 మందికి ఒక్కొక్కరికి 136 గజాల చొప్పునఇళ్ల స్థలం కేటాయించి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చారు. మరియు సర్వేనెంబర్ 273/2లో రెండు ఎకరాలలో 121 గజం చొప్పున 41 మందికి ప్లాట్లు కేటాయించి సర్టిఫికెట్లు ఇచ్చారు. 25 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు పంపిణీ చేయడం లేదని ఇందిరమ్మ ఇండ్లు శాంక్షన్ అయినప్పటికీ కట్టుకోవటానికి జాగలు లేక ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే పరిస్థితి లేదని గ్రామస్తులు సిపిఎం నాయకులకు తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు డిమాండ్ చేశారు.సిపిఎం నాయకులు జగన్, నిరంజన్ బీఎస్పీ నాయకులు పరమేశ్వర్ గ్రామస్తులు రామస్వామి, విజయ్ ,శివ తదితరులు ఉన్నారు.

## వరద నీరు ను జెసిబి తో తొలగించిన జవ్వాజి నాగరాజు

తెలంగాణ పత్రిక ఆగస్టు 16 ఖమ్మం స్టాపర్/వైరా



వైరా మండలం తాటిపూడి గ్రామంలో కురిసిన వర్షానికి నీళ్లు పోకుండా నిల్వ ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకుడు జవ్వాజి నాగరాజు తన సొంత డబ్బులతో జెసిబిని తీసుకెళ్లి నీరు నిల్వ ఉన్న ప్రాంతం నుంచి నీరుని తొలగించారు అదేవిధంగా గ్రామంలో పలుచోట ఉన్న నీరు నిలువలను తొలగించి రోడ్డు పక్కన శు భ్రపరిచారు అతనకు గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## గుర్తింపు కార్డుల పంపిణీ



తెలంగాణ పత్రిక:

గుండాల మండలం లో వివిధ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు గుర్తింపు కార్డులు యూనియన్ రాష్ట్ర నాయకురాలు పుట్ట యాదమ్మ జిల్లా అధ్యక్షులు బందెల బిక్షపతి లు పంపిణీ చేసి మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని వారికి ఉద్యోగ భద్రత లేక 24 గంటలు వెట్టిచాకిరి చేస్తూ చా లి చాల నీ వేతనాలతో పనిచేస్తున్నారని రాత్రింబవులు తిరిగే వాటర్ మెనులకు సిబ్బందికి గుర్తింపు కార్డులు ఉన్నట్లయితే వారికి గుర్తింపు ఉంటదని యూనియన్ తరపున ప్రతి ఒక్క కార్మికునికి జైనింగ్ డేట్ నుండి పనిచేస్తున్న ఊరు వారి వారి హెూదాలు కార్డు పై నమోదు చేయబడతాయని అన్నారు రేపు జరిగే రాష్ట్ర మహాసభలకు ప్రతి గ్రామం నుండి కార్మికులు హాజరై తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఇటిక్యాల పరశు రాములు సుధా రామచంద్రు ఆవుల సురేందర్ సిరిపురం యాదయ్య అల్ల మల్లేష్ పి ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

నార్సింగి ఆగస్టు 16 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండలం శంకాపూర్ గ్రామంలో నార్సింగి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు జనగామ అనిల్ గౌడ్ ఇంట్లో శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని శనివారం నిర్వహించిన వేడుకల్లో కృష్ణుడు,గోపికల వేషధారణల్లో చిన్నారులు సందడి చేశారు.శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా పూజారులు మాట్లాడుతూ భాద్రపద మాసం అష్టమి రోజు హిందూ భక్తులు ఎంతో ఆరాధనతో జరుపుకునే పండుగే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అని అన్నారు.మనము అందరము శ్రీకృష్ణుడి యుగములో సనాతన ధర్మంలో దైవీ గుణాలతో 16 కలలతో సంపూర్ణంగా సంపన్నంగా తయారై శ్రీకృష్ణపురిలోకి వెళ్లాలి అని నైతిక విలువలను దారుణ చేసుకుని శ్రీకృష్ణుడిని లోని దైవీగునాలను మనము అందరము ఆచరణలో తెచ్చుకున్నట్లైతే ప్రతి ఇల్లు గోకులం లాగా ప్రతి ఒక్క వ్యక్తి శ్రీకృష్ణుని లాగా గుణదారిగా మారుతారు.అప్పుడు ప్రతి తల్లి ఆనందంగా ఉంటుంది.కృష్ణుడి ఇలాంటి స్నేహితుడు కృష్ణుడి లాంటి సోదరుడు కృష్ణుడి లాంటి పుత్రుడు కృష్ణుడు లాంటి గొప్ప దివ్య గుణదారి అయిన వ్యక్తి మనతో ఉంటే అందరూ సంతోషంగా శాంతిగా జీవించగలుగుతారుని అన్నారు.

## వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా నివాళి

కోదాడ : ఆగస్టు 16(తెలంగాణ పత్రిక)



భారతరత్న అవార్డు గ్రహీత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా బిజెపి నాయకులు మల్లెబోయిన అంజి యాదవ్ నివాసం నందు ఏర్పాటు చేసినటువంటి వర్ధంతి వేడుకలను బిజెపి నాయకులు వాచ్ పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ. అటల్ బిహారీ వాజ్ పేయి భారతదేశ మాజీ ప్రధానమంత్రిగా రాజకీయ నాయకుడిగా కవిగా రచయితగా వక్తగా దేశ చరిత్రలో తనదైన ముద్ర వేసుకున్న అసాధారణ వ్యక్తి. ఆయన భారతీయ జనతా పార్టీ బిజెపి స్థాపక సభ్యుల్లో ఒకరు. రాజనీతిజ్ఞుడిగానే కాకుండా రాజకీయాల్లోనూ అజాత శత్రువని గుర్తింపు దక్కించుకున్న అతికొద్ది మందిలో ఆయన ఒకరు. దాదాపు ఆరేళ్లపాటు ప్రధానిగా భారతదేశాన్ని పరిపాలించారని అన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ రావు, రాష్ట్ర నాయకురాలు నూనె సులోచన, రాష్ట్ర నాయకులు బోలిశెట్టి కృష్ణయ్య, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చిట్టిబాబు, జిల్లా నాయకులు కట్కోజు నాగేంద్ర చారి, ఓరుగంటి పురుషోత్తం, మండల అధ్యక్షులు సతీష్, జిల్లా నాయకులు రాధాకృష్ణ, జల్లా జనార్దన్ రావు, సుధాకర్ రెడ్డి, చిలుకూరు మండలం ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయానికి ప్రతీక పండుగలు



తెలంగాణ పత్రిక, మిర్యాలగూడ ఆగస్టు 16:

యాదవ సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ యాదవ సంఘం భవనం నందు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు గుడిపాటి కోటయ్య యాదవ్, కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్ లు మాట్లాడుతూ పండుగలు సాంప్రదాయానికి ప్రతీక అని శ్రీకృష్ణ జన్మాష్టమి యొక్క ఘనత భవిష్యత్ తరాలకు తెలియజేయవలసిన బాధ్యత నేటి తరం మీద ఉన్నదని, ఉట్లు కొట్టే కార్యక్రమంలో కుండ చీకటికి ప్రతీక అయితే అందులో వేసే నెయ్యి, వెన్న, పాలు, పెరుగు వెలుగుకు జ్ఞానానికి ప్రతీక అని దిగంతాల చీకటి నుండి యుగాంతల వెలుగులోకి తీసుకురావడమే ఉట్లు కొట్టే సాంప్రదాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గంగుల బిక్షం పట్టణ ప్రధాన కార్యదర్శి పిన్ని బోయిన శ్రీనివాస్ యాదవ్, సర్నాల వెంకయ్య యాదవ్, చిమట మదార్ , పొదిల వెంకన్న, కట్టబోయిన నాగార్జున, వార్త లక్ష్మణ్ నడ్డి శివకృష్ణ, జొన్నలగడ్డ సాయి, రమాదేవి వెంకట్, మహేష్ యాదవ్, పార్థసారథి , గోపి, కట్టబోయిన లక్ష్మణ్, జడ రాములు, నవీన్ కుర్ర శివప్రసాద్, అంజి, గుడిపాటి లలిత, పొదిలి నళిని, మహేశ్వరి, స్వప్న, మంగ, వివేక్ , హర్షిత, కావ్య గణేష్ ,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటాలకు రూపకల్పన

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఆగస్టు 16:



సిపిఐ 4వరాష్ట్ర మహాసభలు ప్రజా సమస్యలపై పోరాటాల రూపకల్పనకు వేదిక కాలు ఉందని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ అన్నారు. శనివారం పెబ్బేర్ మహాజన హమాలీ సంఘం భవన్ లో సిపిఐ నాలుగవ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను విడుదల చేసి మాట్లాడారు. మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో మహాసభలు ఆగస్ట్ 20 నుంచి 22 వరకు మూడు రోజులపాటు జరుగుతాయన్నారు. రాష్ట్రంలో దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మహాసభ చర్చిస్తుందని పరిష్కారానికి పోరాట కార్యాచరణ రూపొందిస్తుందన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా మతం పేరుతో దేవుళ్ళ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న బిజెపి బండారాన్ని మహాసభల్లో ఎండగట్టటం జరుగుతుందన్నారు. బిజెపి వ్యతిరేక శక్తులను బలోపేతం చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తారు అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చి 11 ఏళ్లు గడిచిన సామాన్య ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. సంపన్నులు ఆదాయం మాత్రం పెరిగిందన్నారు. ప్రధాని మోదీ మాటలు గారడిని తిప్పి కొట్టాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు నలుమూలల నుంచి ప్రతినిధులు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్ పెబ్బేరు మండల సహాయ కార్యదర్శులు పెద్ద మొగులయ్య, గాంధీ, నాయకులు శాంతమూర్తి, పెద్ద మన్యం, రిక్షారాములు, గంధం శివ, ఎస్.చంద్రయ్య, జి.లక్ష్మన్న,గొర్ల వెంకటన్న, గంధం కృష్ణయ్య, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కష్టాలను ఎదిరించు సంతోషాన్ని పొందుతావు

-డాక్టర్ కాపామురళీకృష్ణ

తెలంగాణ పత్రిక ఆగస్టు 16 ఖమ్మం స్టాపర్/ వైరా



కష్టాలను ఎదిరిస్తేనే సంతోషాన్ని పొందుతామని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పేర్కొన్నారు మన కర్తవ్యం ఏదో అది నిర్వహించి లాభనష్టాలు ఆలోచించకుండా చేసే ప్రతి పని లక్ష్యంతో చేస్తే మనల్ని ముందుకు తీసుకెళుతుందని కృష్ణ తత్వం బోధించిందని అన్నారు వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి పర్వదినం పురస్కరించుకొని వైరాలోని శ్రీ వరసిద్ధి వినాయక మందిరంలో ఉన్న గోవులకు వైరా లయన్స్ క్లబ్ మహిళ కోఆర్డినేటర్ శ్రీమతి మాదినేని సునీత ప్రసాద్ నెలరోజులు సరిపడే దాన తౌడును మందిరంలో ఫాస్టిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా నిర్వాహకులకు అందించారుకార్యక్రమ అనంతరం 13వ వార్డులో వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న తుమ్మ ఏకాంబరం కు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు మరియు లయన్స్ క్లబ్ సహకారంతో రూ 20 వేల రూపాయలను డాక్టర్ కాప మురళీకృష్ణ చేతుల మీదుగా శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వై బుచ్చి రామారావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ లగడపాటి ప్రభాకర్ రావు ఉంద్రు శ్యాంబాబు చింతోజు నాగేశ్వరరావు చింతలపూడి వెంకటేశ్వర రావు పులికృష్ణార్జునరావు రంగా సత్యనారాయణ పెనుగొండ ఉపేంద్రరావు కొమిరిశెట్టి శ్రీధర్ మాదినేని దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

-రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)



వెల్దండ మండలంలోని పోతేపల్లి గ్రామానికి చెందిన అశ్విని అనారోగ్యంతో హైదరాబాదులోని మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందడం జరిగింది గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మంజూరైనా ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కును బి ఆర్ఎస్ నాయకులు కొండల్ ఆధ్వర్యంలో25,500రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు గోలి శ్రీనివాసరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తగుళ్ల కొండల్ యాదవ్, శ్రీనివాస, చిన్న సైదయ్య, వావిల్ల కొండల్, మార్కండేయుడు, శోభన్ చారి, తిరుపతయ్య, శేఖర్,కుమార్,భరత్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

దేవరుప్పుల,ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక):



మండలంలోని సింగరాజుపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రావణమాసంలోని కృష్ణపక్షం అష్టమి రోజున శ్రీకృష్ణుడు దేవకి వసుదేవులకు జన్మించిన రోజున కృష్ణాష్టమి జరుపుకుంటారు. శ్రీకృష్ణుడు తన బాల్యంలో చేసిన చిలిపి చేష్టలకు గుర్తుగా జరుపుకునే సంస్కృతి, సాంప్రదాయాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ అంజయ్య, ఉపాధ్యాయులు మాధవి, చైతన్య, సునీత, శ్రావణి, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాబోయే రెండు రోజుల్లో భారీ వర్షాలు తహసిల్దార్ మాలతి

చిన్న శంకరం పేట ఆగస్టు 16( తెలంగాణ పత్రిక)



భారీ వర్షాల దృష్ట్యా చిన్న శంకరంపేట తాహ సిల్దార్.బి మాలతి.దరిపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిని సందర్శించడం జరిగింది ప్రస్తుతం అక్కడ ఎలాంటి నీటి ప్రవాహం లేదు . ప్రజల రాకపోకలు అంతరాయం లేదు సూరారం మరియు జంగా రాయి. సర్వర్ తండాలో శిథిలావస్థలో ఉన్న ఇండ్ల వద్దకు వెళ్లి రాబోయే రెండు రోజులలో వర్షాలు ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని తహసిల్దార్ మాలతి సూచించారు

## 40 మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణి చేశాం

-గూడూరు మండల వ్యవసాయ క్షేత్ర అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 16. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ సొసైటీ కార్యాలయం నందు, శనివారం రోజు ఉదయం నుండి 40 మెట్రిక్ టన్నులు, 888 యూరియా బస్తాలను రైతులకు అందించామని, మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ తెలిపారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని, అందరికీ యూరియా అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# జాతీయ మహామంత్రి కౌశల్‌పలివాల్ ను కలిసిన మద్దిశెట్టి

సత్తుపల్లి ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక)



విశ్వహిందూ మహా సంఘ్ జాతీయ మహామంత్రి కౌశల్ పలివాల్ ను ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసిన నేషనల్ కౌన్సిల్ మెంబర్ తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు, విశ్వహిందూ మహా సంఘ్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన నుంచి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహామంత్రి పలగారి శ్రీనివాసరావు, శ్రీనివాసచారి, తదితరులు, పాల్గొన్నారు

# స్వదేశీ జాగరణ మంచ్ నూతన జిల్లా కమిటీ ఏర్పాటు

కామారెడ్డి , ఆగస్టు 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో నూతనంగా జిల్లా కమిటీని నియమించినట్లు ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ బొడ్డు శంకర్ జీ ప్రకటించారు. జిల్లా సంయోజక్ గా మహేష్ రెడ్డి, సహ సంయోజక్ గా రాజేశ్వర్ గౌడ్, విచార విభాగ ప్రముఖ్ గా లింబాగౌడ్,మహిళా ప్రముఖ్ గా శైలేజ,సంపర్క్ ప్రముఖ్ గా మహేష్,సంఘర్షణ ప్రముఖ్ గా సంతోష్ నేత,పర్యావరణ ప్రముఖ్ గా ఆంజనేయులు,సహ పర్యావరణ ప్రముఖ్ గా నరేష్, శోధ్ ప్రముఖ్ గా దిలీప్, ప్రౌఢ ప్రముఖ్ గా రాములు,యువ ప్రముఖ్ గా నవీన్ గౌడ్,ప్రచార ప్రముఖ్ గా గౌతమ్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ ప్రాంత సహ సంయోజక్ అశోక్ జీ, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ సంతోష్ రెడ్డి,ఇందూర్ విభాగ్ సహ సంయోజక్ రాజాగౌడ్, ప్రాంత యువ ప్రముఖ్ డా.రాహుల్, స్వదేశీ జాగరణ మంచ్ ప్రతినిధులు డా.యాలాద్రి తదితరులు పాల్గొన్నారు.ఐ

# శిథిలావస్థకు చేరిన వేణుగోపాల స్వామి ఆలయం

చిన్న శంకరంపేట ఆగస్టు 16 ( తెలంగాణ పత్రిక)

చిన్న శంకరంపేట మండలంలోని అంబాజీపేట గ్రామంలో 200ఏళ్ల చరిత్ర గల వేణుగోపాల స్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. ఆలయం పేరుపై రెండు ఎకరాల భూమి ఉన్నప్పటికీ ధూప దీప నైవేద్యాలకు దూరంగా ఉంది. తమ చిన్నతనంలో గుడి వద్ద పెద్ద కోనేరు ఉండేదని శ్రీకృష్ణాష్టమి రోజున పెద్ద ఎత్తున పూజలు నిర్వహించేవారు అని మాజీ సర్పంచ్. సాన సత్యనారాయణ గుర్తు చేశారు. ఆలయ పూజారి వలస వెళ్లడంతో గుడి ఆదరణ కోల్పోయింది అన్నారు.

# విద్యార్థులకు పెన్నులు బహుకరించిన పూర్వ విద్యార్థి

నంగునూరు, ఆగస్టు 16(తెలంగాణ పత్రిక):



సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామానికి చెందిన దానంపల్లి కనకయ్య నర్మెట ఉన్నత పాఠశాల విద్యార్థులందరికీ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పెన్నులు అందించారు. వృత్తిరీత్యా హైదరాబాదులో నివాసం ఉంటున్న కనకయ్య (పాఠశాల పూర్వ విద్యార్థి) తాను చదువుకున్న నర్మెట ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న 300 మంది విద్యార్థులకు పెన్నులు అందచేశారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల, కేజీబీవీ ఉపాధ్యాయులందరికి డైరీలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్మెట మాజీ ఎంపీటీసీ శనిగరం బాబు, ముష్మీర్ పరశురాములు, పూర్వ విద్యార్థులు చేర్యాల నాగేంద్రబాబు, దాచవరం రాజశేఖర్, లింగంపల్లి రాజు, నందగిరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతులు మీద ఉత్తమ అవార్డులు అందుకున్న అధికారులు

ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు: 16



79వ స్వాతంత్ర దినోత్సవము సందర్భంగా (15.08.2025)నా జిల్లా కలెక్టర్ ఖమ్మం చేతుల మీద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆయా శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు అవార్డులు ప్రశంస పత్రాలు అందజేస్తున్న విషయం విధితమే ఇందులో భాగంగానే శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆయా శాఖలకు చెందిన అధికారులను ప్రభుత్వం ఉత్తమ అవార్డులు ప్రకటించింది ఈ మేరకు ఏన్కూర్ మండలంలో అధికారులను ఉత్తమ పురస్కారాలు దక్కాయి ఖమ్మంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు అవార్డులు ప్రశంస పత్రాలు అందజేశారు ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఏన్కూరు ఎస్సై రఫీ ఉత్తమ పురస్కారం అందుకున్నారు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా తహశీల్దార్ శేషగిరిరావు ఏఓ నరసింహారావు ఉపాధి హామీ ఏపీఓ చింత నిప్పు సూరయ్య ఉత్తమ అధికారులుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న చెక్ డాంలను పరిశీలించిన ఎమ్మెల్యే

కామారెడ్డి, ఆగస్టు 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం చిన్న ఎక్లారా గ్రామంలో అకాల వర్షాల వల్ల చెక్ డ్యామ్ కు సంబంధించిన కెనాల్స్ తెగిపోయి గ్రామం ముంపుకు గురైంది నీట మునిగిన ప్రాంతాలను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అధికారులతో కలిసి పరిశీలించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాసిరకం పనులతో నిర్మించిన చెక్ డ్యామ్ నాణ్యత లోపించి దెబ్బతినడంతో ఈ పరిస్థితికి కారణమని ఎమ్మెల్యే తెలిపారు. చెక్ డ్యామ్ కెనాల్స్ ను పునర్నిర్మించేందుకు అంచనా వ్యయాన్ని రూపొందించాలని అధికారులకు చెప్పారు ఎమ్మెల్యే తానే స్వయంగా వాటి నిర్మాణానికి సంబంధించిన డ్రాయింగ్స్ వేసి అధికారులకు వివరించారు.. అధికారుల బృందం జరిగిన నష్టాన్ని అంచనా వేసి నివేదిక రూపొందించి ఇవ్వాలని,ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం అందేలా చేస్తానని ఎమ్మెల్యే గారు తెలిపారు.. వర్షాలు తగ్గి పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# రాయికల్ లో దొంగల ముఠా అరెస్ట్

-12 తులాల బంగారం( ఐ 10)కారు15000 నగదు 3 సెల్ ఫోన్లు స్వాధీనం .

రాయికల్ ఆగష్టు 16(తెలంగాణ ప్రతిక):





జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని సమాచారం మేరకు సీఐ జగిత్యాల రూరల్ మరియు రాయికల్ ఎస్సై తమ సిబ్బందితో కలిసి రాయికల్ శివారులోని దేవి లలిత టెంపుల్ సమీపంలో మామిడి తోటలో నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రాయికల్ పిఎస్ లో జరిగిన(6) కేసులలో దొంగతనం సంబంధించిన 12 తులాల బంగారం 15000 రూపాయలు నగదు మూడు సెల్ ఫోన్లు మరియు నేరాలకు ఉపయోగించిన (ఐ10)కార్ ను స్వాధీన పరుచుకున్నారు నిందితులందరూ ఒక ముఠాగా ఏర్పడి జగిత్యాల. రాయికల్. మల్యాల. భూపాలపల్లి. భద్రాచలం మరియు పరిసర ప్రాంతాలలో పలు దొంగతనాలు చేసిన వారు వీరు 30 కి పైగా దొంగతనం కేసులలో నేరస్తులు. నిందితుల వివరాలు.

1. వనం పాపయ్య తండ్రి నరసింహ 25 సంవత్సరాలు ఎస్టి ఎరుకల గ్రామం మండల పల్లి మండలం దమ్మన్నపేట జిల్లా భద్రాద్రి
2. వనం రాము తండ్రి నరసింహ 28 సంవత్సరాలు ఎస్టి ఎరుకల టిఆర్ నగర్ జగిత్యాల
3. దాసరి రవి తండ్రి నాగయ్య 37 సంవత్సరాలు ఎస్టి ఎరుకల టి ఆర్ నగర్ జగిత్యాల
4. జగన్నాథం కృష్ణ తండ్రి నాగయ్య 45 సంవత్సరాలు ఎస్టి ఎరుకల బాన్సువాడ ప్రస్తుతం నివాసం హైదరాబాద్( పరారీలో కలదు ) వీరిపై

అలవాటుపడ్డ నేరస్తుల కింద సీడ్స్ ఓపెన్ చేసి నిగా పెట్టడం జరుగుతుంది. ఈ యొక్క దోపిడీ దొంగల ముఠాను పట్టుకోవడంలో కృషి చేసిన రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్.ఎస్ఐలు సదాకర్. సుధీర్ రావు. మరియు పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ ,సుమన్ లను జగిత్యాల డిఎస్పి రఘు చందర్ అభినందించారు. అలాగే చాకచక్యంగా దొంగలను పట్టుకున్న పోలీసు సిబ్బందికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు అలాగే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి విలువైన ఆభరణాలు నగదు భద్రంగా ఉంచుకోవాలి కొత్త వ్యక్తులు కనబడినచో పోలీస్ స్టేషన్లో తెలుపగలరు అని సూచించారు.

# ప్రజల కలలు సాకారం చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్

ఆగష్టు 16(తెలంగాణ ప్రతిక):





తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ వాసులు సాల్మన్ రాజ్ ఆద్వర్యంలో 200 మంది బి.ఆర్.ఎస్ పార్టీ నుంచి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రతి తెల్ల రేషన్ కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డుల పంపిణీ చేపడుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. కాలనీల సంక్షేమ అభివృద్ధి లో తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని తెలియచేసారు. లక్ష్మీ నగర్, ఇందిరమ్మ కాలనీ లోని 81 బ్లాక్ నుండి 86 బ్లాక్ వరకు సీసీ రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో కాలనీ వాసులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. హన్మంత్ రెడ్డి వారి సమ్యసపై స్పందించి మున్సిపల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన చేశారు. 84 బ్లాక్ నుండి 86 బ్లాక్ వరకు కాలనీ వాసులు మంచినీటి సమస్యతో గత నెల హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి సదురు అధికారులతో మాట్లాడి మున్సిపాలిటీ ఫండ్స్ ద్వారా బోర్ వెల్స్ ను మంజూరు చేయించి బోర్ వెల్స్ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి రెడ్డి బాల్ రెడ్డి, సంజీవ రెడ్డి, రఫియ బేగమ్, ఎస్సీ సెల్ కన్వీనర్ సల్మాన్ రాజ్, వెంకటేష్, రాజు, బాలరాజు, శ్రీనివాసు, షరీఫ్, నరసింహులు, సుధీర్, గోపాల్ మరియు కాలనీవాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తాం

-తెలంగాణ జాగృతి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)



కల్వకుర్తిలోనే స్థానిక తెలంగాణ జాగృతి కార్యాలయంలో దారమోని గణేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఆంధ్ర పాలకుల చేతిలో అట్టడుగుకు తిరుగమనం వైపు ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత మన నీళ్లు మనకు రావాలని ఎన్నో కొత్త ప్రాజెక్టులను నిర్మించి పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసిన ఘనత కేసీఆర్ ది. ఈరోజు ఆంధ్ర పాలకులు బనకచర్ల ప్రాజెక్టు నిర్మించడానికి ముందుకు వస్తే దాన్ని అడ్డుకునే సోయి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేకపోవడం సిగ్గుచేటు. కల్వకుర్తి, నెట్టెంపాడు వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను నేటికీ పూర్తిస్థాయిలో పూర్తి చేయకపోవడం రేవంత్ ప్రభుత్వానికి సాగునీటిపైన, ప్రాజెక్టుల నిర్మించాలని దానిపైన చిత్తశుద్ధి లేకపోవడం వల్ల తెలంగాణ రైతాంగం నష్టపోతుంది గణేష్ తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ జాగృతి తెలంగాణ చారిత్రక, వారసత్వ అస్తిత్వ పరిరక్షణే ధ్యేయంగా ఆవిర్భవించిన తెలంగాణ జాగృతి 18 ఏళ్లుగా అనునిత్యం ప్రజల కోణంలో, ప్రజల కోసం పని చేస్తున్నది. ఎక్కడ సమస్య ఉంటే అక్కడికి జాగృతి చేరుకుంటుంది.ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల పక్షాన నిలబడుతుంది.తెలంగాణ సాంస్కృతిక,వారసత్వ ప్రతీక బతుకమ్మ పండుగను విశ్వవ్యాప్తం చేసిన ఘనత తెలంగాణ జాగృతి సొంతం. సమైక్య పాలనలో ఆదరణ కోల్పోయిన మన పండుగలు, వేడుకలను సగౌరవంగా నిలబెట్టింది.రాష్ట్ర సాధన ఉద్యమంలో సకల జనులు, సబ్బండ వర్గాలను కలుపుకొని ఊరూరా పని చేసింది. తెలంగాణ వాదమే లేదు అని అవతలి వాళ్లు ప్రచారం చేసిన ప్రాంతాల్లోనూ సకల జనులను ఉద్యమం వైపు కదిలించడంలో జాగృతి క్రియాశీలంగా నిలబడింది. జై తెలంగాణ అని నినదించడానికి కూడా ఇష్టపడని ముఖ్యమంత్రి తెలంగాణ అస్తిత్వాన్నే చెరిపేసే అనేక కుట్రలకు తెరతీస్తున్న తరుణంలో జాగృతి ప్రజల వైపున నిలబడాల్సిన బాధ్యతను గుర్తించింది. పోరాడి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రం ఆగం కావొద్దని అడుగులు వేస్తున్నది తెలంగాణ ఉద్యమ సమయంలో ఊరూరా తెలంగాణ జాగృతి ఎంత పటిష్టంగా పని చేసిందో ఇప్పుడు కూడా అంతే బలంగా పని చేయాలని సంకల్పించింది. ఈక్రమంలోనే తెలంగాణ జాగృతి అనుబంధ విభాగాలతో పాటు జిల్లా అధ్యక్షులను నియమించి జాగృతిని సంస్థాగతంగా పటిష్ట పరచాలని అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నిర్ణయించారు. తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడిగా నాకు అవకాశం ఇచ్చి ప్రోత్సహించిన కవిత కి కృతజ్ఞతలు. కవిత ఆదేశాల మేరకు తెలంగాణ అస్తిత్వాన్ని పరిరక్షించడంతో పాటు సమస్యలను ఎదుర్కొంటున్న ప్రజల కోసం జాగృతి పక్షాన మేము పని చేస్తాం అని గణేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నేటికీ ఏలాంటి చర్యలు తీసుకోకపోవడంతో లోతట్టు ప్రాంతాలను పరిరక్షించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైనది .కొన్ని ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పర్యటించి పూర్తిస్థాయిలో లోతట్టు ప్రాంతాలను లేకుండా చేస్తామని చెప్పి నేటికీ దానిపైన ముందుకు పోకపోవడం విడ్డూరంగా ఉంది. హైడ్రా పేరుతో ప్రతిష్టాత్మక నగరమైన హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పూర్తిగా దెబ్బతింది అయినా దిద్దుపాటి చర్యలు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది.మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ ప్రజలు రోడ్లపైకి వచ్చే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడింది.ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు పెరుమాళ్ళకృష్ణ,శేఖర్,సాదిక్,జంజీర్,రమేష్, బాబా తదితరులు ఉన్నారు . బీసీ

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
ఆదివారం,
ఆగష్టు 17 2025
కరీంనగర్


# శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొన్న పాండు యాదవ్

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్16తెలంగాణ పత్రిక :**

హిందూ భక్తులు ఎంతో ఆరాధనతో జరుపుకునే పండుగే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అన్ని పాండు యాదవ్ అన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా న్యూ బోయినపల్లి యాదవ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేతాజీనగర్ పెద్దతోకట్ట యాదవ భవన్ లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాశ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ బోర్డ్ ఆరోవ వార్డ్ మాజీ సభ్యుడు పాండు యాదవ్ హాజరై శ్రీకృష్ణ పరమాత్ముడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాండు యాదవ్ మాట్లాడుతూ శ్రీ



కృష్ణుడు భగవద్గీత ద్వారా మానవాళికి ధర్మ మార్గాన్ని బోధించారని పాండు యాదవ్ అన్నారు. అనంతరం యాదవ సంఘం సభ్యులు పాండు యాదవను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం చైర్మన్ మల్లేష్ యాదవ్,సభ్యులు అరుణ్ యాదవ్,



సాయి యాదవ్,వెంకటేష్ యాదవ్, గణేష్ యాదవ్, వెంకటేష్ యాదవ్,కిషోర్ యాదవ్, ముఖేష్ యాదవ్, విఠల్ యాదవ్,లల్లు యాదవ్, శ్రీశైలం యాదవ్, శ్రీరాములు యాదవ్, సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

# వయోవృద్ధుల అనుభవం సమాజానికి ఎంతో అవసరం

**కామారెడ్డి ,ఆగస్టు 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆరవ జాతీయ సోషల్ వర్క్ వారోత్సవాలలో భాగంగా డాక్టర్ శారదా దేవి వృద్ధాశ్రమాన్ని సందర్శించిన, తెలంగాణ యూనివర్సిటీ సోషల్ వర్క మరియు కామారెడ్డి గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ అండ్ పీజీ కాలేజీ విద్యార్థులు. వయోవృద్ధులను గౌరవించే, వారిని సమాజంలో భాగస్వాములను చేసే వాతావరణాన్ని సృష్టించాలి. వారి అనుభవాలను, ఆలోచనలను వినియోగించుకోవడం దేశానికి ఎంతో ప్రయోజనకరం. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ విభాగ అధిపతి. డాక్టర్ బి అంజయ్య మాట్లాడుతూ అనేక రకాల ఆర్థిక సామాజిక సాంఘిక ఇబ్బందులతో వాళ్ళు ఇక్కడికి చేరుకోవడం జరిగిందన్నారు. వారి వృద్ధాప్యం దశ లో ఆశ్రమంలో వారి తోటి కలిసిమెలిసి వారి మానసిక అభివృద్ధి కొరకు సమాజంలో ఉన్న అందరు తోడ్పాటు అందించాలని వారిపట్ల దయాగుణం కలిగి ఉండాలని వారికి మంచి



న్యూట్రిషన్ ఫుడ్ ఇవ్వాలని, సమాజంలోని అందరూ వారి వారి తల్లిదండ్రులను, గౌరవించి వారి అభివృద్ధిలో తల్లిదండ్రులు ఎంతో ముఖ్య పాత్ర పోషించారని, అలాంటి అంశాలను గుర్తించుకొని వారి పట్ల గౌరవ మర్యాదగా మెలగాలని అన్నారు. అదేవిధంగా అక్కడున్న సిబ్బంది వారి పట్ల దయాగుణంతో మరియు మానసిక అభివృద్ధికి ఎంతో తోడ్పాటున అందిస్తున్నారని వారి ఆరోగ్యం గురించి ఎప్పటికప్పుడు బాగోగులు చూస్తున్నారని అన్నారు. అదేవిధంగా సమాజంలో ఉన్న ప్రతి వ్యక్తి వీరి పట్ల మానసిక, శారీరిక ఆరోగ్యం కొరకు తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోషల్ వర్క్ విద్యార్థులు వారి యొక్క మానసిక ఉల్లాసానికి వారితో పాటలు పాడించడం ఆటలు, నాట్యం, చేయించడం జరిగింది. వారు చాలా ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా అధ్యాపకులు, మరియు సోషల్ వర్క్ విద్యార్థులు వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు డాక్టర్ శారదా దేవి గారి యొక్క అనుభవాలను వారు ఎదుర్కొంటున్నటువంటి ఆరోగ్య, ఆర్థిక సమస్యల గురించి, వారికి కావాల్సిన అవసరాల గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ అధ్యాపకులు, డాక్టర్ జి రమేష్, డాక్టర్ పి బి సత్యం, శారదా దేవి వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు డాక్టర్ బి శారద దేవి, బి రాజన్న, ఇంచార్జ్ శ్రీలక్ష్మి, నర్స్ మంజుల, కోశాధికారి సాయి ప్రియ, సోషల్ వర్క్ విద్యార్థులు, రత్నాకర్ నవీన్ సుజాత మనిషా శ్రీకాంత్ మౌనికతదితరులు పాల్గొన్నారు

# సైన్యంలో అహిర్ యాదవ రెజిమెంట్ ఏర్పాటు చేయాలి

**– అఖిల భారత యాదవ మహాసభ డిమాండ్**

**నంగునూరు, ఆగస్టు 16(తెలంగాణ పత్రిక):**

భారత సైన్యంలో అహిర్ యాదవ రెజిమెంట్ ఏర్పాటు చేయాలని అఖిల భారత యాదవ మహాసభ డిమాండ్ చేసింది. చైనాతో 1962లో జరిగిన యుద్ధంలో వీరమరణం పొందిన 114 మంది యాదవ శౌర్య యోధులను స్మరించుకుంటూ అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో సాగుతున్న రేజంగ్ల రాజ్ కలశయాత్ర కు శనివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల యాదవ సంఘం సభ్యులు స్వాగతం పలికారు. అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో రేజంగ్ల రాజ్ కలశ యాత్ర 2025 ఏప్రిల్ 13వ తేదీన బీహార్ రాష్ట్రం లోని చాప్రా జిల్లాలో ప్రారంభమైంది. ఈ యాత్ర 1962 భారత్ చైనా యుద్ధంలో వీరమరణం పొందిన 114 మంది యాదవ శౌర్య యోధులను స్మరించడమే ప్రధాన ఉద్దేశంగా కొనసాగుతోంది. బీహార్ నుండి ప్రారంభమైన ఈ యాత్ర ఝూర?ండ్, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్ ఘడ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్



తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, హర్యానా రాష్ట్రాల గుండా ఈ కలశ యాత్ర నవంబర్ 18 వ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ముగుస్తుంది. దేశం నలుమూలల నుండి వచ్చిన నాయకులతో కలిసి జంతర్ మంతర్ వద్ద అహిర్ యాదవ రెజిమెంట్ పునఃస్థాపన కోసం డిమాండ్ చేయనున్నారు. ఈ యాత్ర శనివారం నంగునూరు మండలానికి చేరుకుంది. ఈ యాత్రకు నంగునూరు మండల యాదవ మహాసభ నాయకులు స్వాగతం పలికి మాట్లాడుతూ 1962 నవంబర్ 18న చైనాతో జరిగిన యుద్ధంలో 114 మంది యాదవ సైనికుల అమరులు అయ్యారని చెప్పారు. వారి త్యాగాలకు సరైన గుర్తింపు లభించలేదని నంగునూరు మండల యాదవ సంఘం అధ్యక్షులు వడితం కిరణ్ కుమార్ యాదవ్ అన్నారు. ఈ యాత్ర ద్వారా ప్రజలకు యాదవ సైనికుల దేశభక్తి, శౌర్య గాథలను వివరిస్తున్నట్లు తెలిపారు. చైనా యుద్ధంలో యాదవ సైనికులు వీర మరణం పొంది దేశ అభివృద్ధినీ మలుపు తిప్పిన చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లే మహత్తర కృషిగా ఈ యాత్ర నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నంగునూరు మండల యాదవ సంఘం అధ్యక్షుడు వడితం కిరణ్ కుమార్ యాదవ్, చెలికాని మల్లేశం యాదవ్, గుండెల్లి రాజయ్య యాదవ్, వర్గోలు వేణు చక్రవర్తి యాదవ్, ఏల్పుల అయిలయ్య యాదవ్, బొల్లు తిరుపతి యాదవ్, పరశురాములు యాదవ్, ఆంజనేయులు యాదవ్, మల్లేశం యాదవ్, వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితులు పాల్గొన్నారు.

# జిల్లాలోని రైతులు.. యూరియా కొరకు ఆందోళన చెందవద్దు

**–జిల్లా కలెక్టర్ కే. హైమావతి**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక):**

జిల్లాలోని రైతులకు సరిపోయేంత యూరియా జిల్లాలో అందుబాటులో ఉందని... జిల్లాలోని రైతులు యూరియా కొరకు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ కే. హైమావతి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ మధ్య రైతులు కొంతమంది యూరియా లేదు అని చెప్పి భయాందోళనలు చెందుతున్నారు... కానీ మన జిల్లా అవసరాలకు సరిపడా యూరియాను ప్రభుత్వం సరఫరా చేస్తుందని చెప్పారు. ఈ వానాకాలంకు సంబంధించి మన జిల్లాకి ఆగస్టు 31931 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా 26,500 మెట్రిక్ టన్నుల యూరియాను ఆగస్టు 15 వరకు మనకి ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని ఆ యూరియాని ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో రైతులకు సరఫరా చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికి ప్రభుత్వం తరపున 21 వేల మెట్రిక్ టన్నుల యూరియా, ప్రైవేట్ డీలర్స్ ద్వారా 5500 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 26,500 మెట్రిక్ టన్నుల యూరియా చేయడం జరిగింది. ఇంకా ఆగస్టు 31 వరకు మరో 5500 మెట్రిక్ టన్నుల యూరియాను ప్రభుత్వం మన జిల్లాకి అలాట్మెంట్ చేయడం జరిగిందని... సోమవారం నుంచి 3000 మెట్రిక్ టన్నులు వస్తాయని... అదే విధంగా వచ్చేవారం ఇంకొక 3000 మెట్రిక్ టన్నులు ఇలా మొత్తం 6000 మెట్రిక్ టన్నుల యూరియా గవర్నమెంట్ నుంచి వస్తుందని తెలిపారు. మనకు కావలసింది రిక్వైర్మెంట్ 5500 ఉంటే మనకు గవర్నమెంట్ 6000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అలాగే ప్రైవేట్ డీలర్స్ ద్వారా మరొక వెయ్యి మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తుంది. ఈ సీజన్ కు సంబంధించి రైతులకు సరిపడేలా యురియాను రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా




ప్రతిరోజు ఏ మండలాల్లో ఎంత యూరియా రైతులకు సరఫరా చేయడం జరిగిందో ఇంకెంత అవసరమవుతుందో సరిచూసుకొని ఆయా మండలాల షాపులకు సరఫరా చేయడం జరుగుతుందని, రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి, జిల్లాలో ఇన్చార్జి మంత్రివర్యులు మరియు జిల్లా మంత్రి వర్యులు రెగ్యులర్గా రైతులకు యూరియా సరఫరాపై పర్యవేక్షిస్తూ కావలసినంత ఏరియా జిల్లాకు వచ్చేలా కృషి చేస్తున్నారని యూరియా సరఫరాకు ఎక్కడ కొరతలేదని రైతులు ఎలాంటి ఆందోళన చెందరాదని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## నీట మునిగిన పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి రాజు



**కామారెడ్డి ,ఆగస్టు 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి సోయాబీన్ పంట నీట మునగడం జరిగింది. శనివారం చిన్న ఎక్లారా, అంతాపూర్, దన్నూర్ గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి రాజుసోయాబీన్ నీట మునిగినా పంటలను పరిశీలించారు. వర్షం తగ్గినాక మరల పంటలను పరిశీలించి ఎంత మేర నష్టం వాటిల్లన్నేది నివేదికను పై అధికారులకు సమర్పిస్తామని తెలియజేయడం జరిగింది. మండల రైతులు ఈ సమయంలో ఎరువులు, పురుగు మందులను పిచికారి చేయొద్దని సూచించడం జరిగింది. వర్షం తగ్గినాక, పొలంలో నీటిని తీసివేసి వ్యవసాయ అధికారుల సూచనలతో నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ వో అనిల్ , గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**వాంకిడి .ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక):-**



వాంకిడి మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం లో శనివారం కృష్ణాష్టమి ఘనంగా నిర్వహించారు.బాల కృష్ణుడి జన్మదిన వేడుకకు తరలి వచ్చిన చిన్నారులు శ్రీ కృష్ణ గొల్ల భామల వేషధారణలో అలరించారు. ఆలయ పూజారి మాట్లాడుతూ.. భాద్రపద మాసం కృష్ణపక్ష అష్టమి రోజు హిందూ భక్తులు ఎంతో ఆరాధనతో జరుపుకునే పండుగే శ్రీకృష్ణ జన్మాష్టమి అని ఆయన భక్తులకు తెలియజేశారు. ఆ అనంతరం మండల భారతీయ జనతా పార్టీ వాంకిడి ఆధ్వర్యంలోసాయంత్రం 5 గంటలకు హనుమాన్ ఆలయం వద్ద ఉట్టి కొట్టే కార్య కాక్రమాన్ని నిర్వహించారు. మండలం లోని యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఉట్టి కొట్టడానికి పోటీ పడ్డారు.ఈ కార్యక్రమం లో బీ.జే.వై.ఎం రాష్ట్ర అధికార ప్రతినిధి సుచిత్ , బీజేపీ,కాంగ్రెస్ ,బి.ఆర్.ఎస్. మండల నాయకులు, కార్యకర్తలు, మండలం లోని యువతి , యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని కేరింతలతో ఉత్సవంగా జరుపుకున్నారు.



## షబ్బీర్ అలీ చొరవ తో 100 కెవి ట్రాన్స్ఫార్మర్ బిగింపు

**కామారెడ్డి ,ఆగస్టు 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలంలోని తూజాల్ పూర్ గ్రామంలో వ్యవసాయపు బోర్లకు విద్యుత్ సరఫరా చేసే ఎస్ ఎస్ 20 లో గల 63 కెవి ట్రాన్స్ఫార్మర్ లో ఓల్టేజి సమస్య అధికంగా ఉండడంతో మోటార్లు కాలిపోతూ రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ దృష్టికి రైతులు తీసుకెళ్లగా తక్షణమే ఎస్ ఈ శ్రావణ్ కుమార్ తో మాట్లాడి 100కెవి నూతన ట్రాన్స్ఫార్మర్ మంజూరు ఇప్పించారని శుక్రవారం రోజున ట్రాన్స్ఫార్మర్ బిగింపచేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు రైతులు పడుతున్న దలో ఓల్టేజి ఇబ్బందులు తెలుపగానే సత్వరమే సమస్య తీర్చిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో లైన్ మెన్ కిషన్, రైతులు చంద్రాగౌడ్, తలారి ప్రభాకర్, శంకర్, దేవి, రాములు,రంజిత్ గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్స్ఫర్డ్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 16**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రావణమాసంలోని కృష్ణపక్షం అష్టమి రోజున శ్రీకృష్ణుడు దేవకి వసుదేవులకు జన్మించిన రోజున కృష్ణాష్టమి జరుపుకుంటారు. శ్రీకృష్ణుడు తన బాల్యంలో చేసిన చిలిపి చేష్టలకు గుర్తుగా జరుపుకునే సంస్కృతి, సాంప్రదాయాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సంతోష్ రెడ్డి, ఉపాధ్యాయులు కిషన్ చారి, దేవరాజు, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్


## మూగ జీవాలను కాపాడిన హెడ్‌కానిస్టేబుల్

రామకృష్ణాపూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 16 :



గత రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నుండి ప్రజలను సురక్షితంగా ఉంచాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబార్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ యంత్రాంగం సమయాత్తం అవుతున్నారు. ఆర్కే 1 సమీపంలో గల పాలవాగు ఉప్పొంగి పారుతుండటంతో పాలవాగును అనుకొని ఉన్న ఒక వ్యవసాయ భూమిలోని పశువుల కొట్టం వరద నీటిలో మునిగి పోయి కొట్టంలోని మూగజీవాలైన ఆవులు, మేకలు ఆర్తనాదాలు పెట్టగా వాటిని విన్నవారు రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్‌కు సమాచారం ఇవ్వగా, వెంటనే సంఘట స్థలానికి చేరుకున్న హెడ్ కానిస్టేబుల్ జంగు వరద నీటిలో చిక్కుకున్న మూగ జీవాలను చూసి చలించి పోయి ప్రాణాలు సైతం లెక్క చేయకుండా అంతటి భారీ వర్షంలో, వరద ఉధృతిలో ఈదుకుంటూ వెళ్లి, వరదలో కొట్టుకుపోయే స్థితిలో ఉన్న మూగ జీవాలను రక్షించాడు. పోలీసులకు కాఠిన్యమే కాదు కరుణ కూడా ఎక్కువనే అని జంగు నిరూపించాడు. సంఘటన వివరాలు చరవాణి ద్వారా తెలుసుకున్న ఉన్నతాధికారులు ఎస్సై రాజశేఖర్‌ను, హెడ్ కానిస్టేబుల్ జంగు, వెంకటేశ్వర్లును ప్రత్యేకంగా అభినందించారు.

## ఆంజనేయ స్వామి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



తెలంగాణ పత్రిక/ ఆగస్టు 16/ అడవిదేవులపల్లి :

మండలంలోని బాలేంపల్లి, మరియు చిట్యాలలోని ఆంజనేయస్వామి జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు గ్రామాలలో ఏర్పాటుచేసిన విద్యుత్ ప్రభ బండ్లను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి,గ్రామస్తులతో కలిసి అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలు నాయక్,డివిజన్ బంజారా అధ్యక్షులు నాగు నాయక్,వీర్లపాలెం మాజీ సర్పంచ్ అంజిరెడ్డి,సిద్దు నాయక్, మండల నాయకులు బండి నాగేశ్వరావు,పసుపులేటి శ్రీనివాస్,కూరాకుల వెంకటేశ్వర్లు,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రామావత్ దశరథ్ నాయక్,నక్క వెంకటేశ్వర్లు, మోతిలాల్,మస్తాన్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వీరాంజనేయులు,కుర్ర అశోక్ నాయక్,పసుపులేటి అజయ్,మల్లిఖార్జున్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట



డోర్నకల్ ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ నరసింహుల పేట మండల కేంద్రంలో విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యుత్ భద్రత మరియు పొలం బాట కార్యక్రమం పెద్ద నాగారం గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నాణ్యమైన విద్యుత్ అందించడానికి ఈరోజు ఓవర్ లోడ్ 15 కెవిఎ ట్రాన్స్ఫార్మర్ నుండి 25 కెవిఎ నూతన ట్రాన్స్ఫార్మర్ మొదలు పెట్టడం జరిగింది. ఇందులో భాగంగా నరసింహులపేట ఏ ఈ పాండు మాట్లాడుతూ గ్రామస్తులకు విద్యుత్ ప్రమాదాల గురించి మరియు భద్రతల గురించి వివరిస్తూ మీ యొక్క ఇంటి పరిసరాలలో బట్టలు ఆరవేయడానికి జిఐ వైరు వాడరాదు అలాగే పంట పొలాల వద్ద ప్రమాదకరంగా ఉన్న లైన్లు మరియు కరెంటు ప్రవహించే ఎటువంటి వైరు (లైన్) తెగిపడిన అలాగే ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఫీజులు పోయిన మీ విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరు. మీరు నేరుగా వేసినచో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది కనుక ఎటువంటి అంతరాయం కలిగిన మీరు మరమ్మత్తులు చేయకుండా మీ దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరని, విద్యుత్ ప్రమాదాల నివారణ కొరకు సహకరించగలరని పెద్ద నాగారం విద్యుత్ వినియోగదారులను కోరారు ఇట్టి కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ హరీష్, లైన్మెన్ లింగయ్య ఏ.ఎల్.ఎం అశోక్, ప్రశాంత్, రఫీ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి
## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 16 తెలంగాణ పత్రిక





చంద్రుగొండ : అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఉదయం చంద్రుగొండ మండలం బెండాలంపాడు గ్రామంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పోలీసు అధికారి రోహిత్ రాజు, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈనెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు గ్రామంలో పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ సమీక్షా సమావేశం నిర్వహించారు.

**కలెక్టర్ మాట్లాడుతూ..**

%ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా సాగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సభాస్థల నిర్మాణం, వేదిక రూపకల్పన, అతిథుల కూర్చునే సదుపాయాలు, పార్కింగ్ ఏర్పాట్లు, రవాణా, పారిశు ధ్యం, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరం, అగ్నిమాపక సిబ్బంది, భద్రతా చర్యలు వంటి అంశాలను నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఉన్నత ప్రమాణాలతో ఉండాలని, ఎక్కడా చిన్నపాటి లోపం చోటుచేసుకోకుండా శాఖల అధికారి స్థాయి నుండి ఫీల్డ్ స్థాయి సిబ్బంది వరకు జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ, విద్యుత్ సరఫరా, తాగునీటి సదుపాయాలు నిరంతరంగా ఉండేలా చూడాలని సూచించారు.

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ**

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంలో సమగ్ర భద్రతా చర్యలు చేపడతామని, హెలిప్యాడ్ ప్రదేశంలో ముఖ్యమంత్రి కాన్వాయ్ మినహాయించి వేరే వాహనాలకు అనుమతి ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ప్రతి విభాగం అధికారులు తమ తమ బాధ్యతలను సమయానికి పూర్తి చేసి, సమన్వయంతో పనిచేస్తే పర్యటనలో ఎటువంటి ఆటంకం కలగదని సూచించారు.

**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ**

ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. బెండాలపాడు గ్రామంలో జరిగే సభాస్థలి, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు శ్రద్ధ వహించాలని కోరారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే కలిసి బెండాలపాడు, చంద్రుగొండ, దామరచర్ల, మద్దుకూరు గ్రామాలలోని సభాస్థలి, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించిన్నలిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్

**-కృష్ణుని గోపిక వేషధారణలో అలరించిన విద్యార్థులు**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఆగస్టు 16:





పేబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో గల లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ వేడుకలలో భాగంగా పాఠశాలకు చెందినటువంటి చిన్నారులు వివిధ గోపికలు, కృష్ణుడి యొక్క వేషాలను ధరించి చూపరులను విశేషంగా ఆకట్టుకోవడం జరిగినది. కృష్ణుని వేషధారణలో ఉన్న విద్యార్థులు కుట్టి కొట్టే సన్నివేశాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బి.ప్రభావతి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం చేశారు.

## గాంధారి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కామారెడ్డి ,ఆగస్టు 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజులు భారీ వర్షాలు పడతాయని సూచించిన నేపథ్యంలో కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్ అన్నారు. ఈ మేరకు శనివారం రోజున మండలంలోని తిప్పారం, పెద్ద గుజ్జుల్ తాండ వాగులు పొంగి పోర్లడం తో ఆ వాగులను జిల్లా పంచాయతీ అధికారి మురళితో కలిసి వాగులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వాగులు ప్రమాద భరితంగా బ్రిడ్జిలపై నుండి పారుతుండడంతో ఇరు గ్రామాల ప్రజలకు సిబ్బంది అప్రమత్తంగా ఉంచి రాకపోకలు కొనసాగించవద్దని సూచించారు. పూర్తిగా ప్రవాహం తగ్గిన తర్వాతనే రాకపోకలు కొనసాగించాలని ఆయన సిబ్బందికి సూచనలు చేశారు. ఈయన వెంట ఎంపీడీవో రాజేశ్వర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పలు ఆస్పత్రులను సందర్శించిన అధికారులు



కామారెడ్డి ,ఆగస్టు 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ ప్రభుత్వం సూచనల ప్రకారం మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ కామారెడ్డి జిల్లాలో గల ఆసుపత్రుల్లో ఆరోగ్య సౌకర్యాల గురించి సీజనల్ వ్యాధులు నియంత్రణ మరియు నివారణ చర్యల కార్యకలాపాల సంసిద్ధత ఏర్పాట్లను తనిఖీ చేయడానికి కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, దోమకొండ సామాజిక ఆరోగ్య కేంద్రం , భిక్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఒక ప్రైవేట్ హాస్పిటల్, దేవి హాస్పిటల్, కామారెడ్డి సందర్శించారు .ఇట్టి ఆసుపత్రిలలో డెంగ్యూ, వైరల్ జ్వరాలవంటి అన్ని రకాల జ్వర కేసులను సీజనల్ వ్యాధుల చికిత్సలు , వైద్య సేవల కోసం అవసరమైన అన్ని సౌకర్యాలను పరిశీలించి ధృవీకరించారు. కాలానుగుణ వ్యాధుల కేసులు అందుబాటులో ఉన్న సౌకర్యాలతో సంతృప్తి వ్యక్తం చేశారు.

## రైతులకు వరి పంటపై దిగుబడుల పై అవగాహన కార్యక్రమం

**-మల్లారెడ్డి వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో,**

శివంపేట/తెలంగాణ పత్రిక 16



మెదక్ జిల్లా. కృషి విజ్ఞాన కేంద్రం మల్లారెడ్డి వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన శివంపేటలోని రైతు వేదికలో జీవామృతం,పంచగవ్య,స్టికీ ట్రాప్స్ మరియు వరి పంటలో ప్రధానమైన వ్యాధులు,వాటి లక్షణాలు మరియు వాటి నివారణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. పంచగవ్య మరియు జీవామృతం వలన కలిగే లాభాల ద్వారా సేంద్రీయ వ్యవసాయ విధానం పెంపొందించి భూసారాన్ని పెంచుతుంది.సూక్ష్మ జీవుల కార్యాచరణను పెంచి రసాయన ఎరువుల యొక్క వాడకాన్ని తగ్గిస్తుంది.పంట దిగుబడిని రెట్టింపు చేస్తూ పెట్టుబడిని తగ్గిస్తుంది. స్టికీ ట్రాప్స్ (అంటుకునే ఉచ్చులు)పురుగుని ఆకర్షించి వాటిని అందులోని జిగురుకి అంటుకొని చనిపోయేలా చేస్తాయి.ఈ ఉచ్చులు వాడటం వలన పర్యావరణానికి ఎటువంటి హాని కలగదు. అని గ్రామ రైతులకు మల్లారెడ్డి వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు వి.అశ్విని, కె.ఐశ్వర్య, సి. అనూష,టి.ఐశ్వర్య,ఎం. అపర్ణ,ఇ.శ్రావణిలు రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఏఓ లావణ్య, మరియు రైతులు పెద్ద సంఖ్యల్లో పాల్గొన్నారు.

## దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



తెలంగాణ పత్రిక /ఆగస్టు 16/ అడవిదేవులపల్లి:

మండల ప్రజల చిరకాల వాంఛ దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పురోగతిని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా ప్రాజెక్ట్ నీటిలో మునిగిపోవడంతో త్వరితగతిన నీటిని తొలగించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలు నాయక్,డివిజన్ బంజారా అధ్యక్షులు నాగు నాయక్,వీర్లపాలెం మాజీ సర్పంచ్ అంజిరెడ్డి,సిద్దు నాయక్,దమండల నాయకులు బండి నాగేశ్వరావు,పసుపులేటి శ్రీనివాస్,కూరాకుల వెంకటేశ్వర్లు,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రామావత్ దశరథ్ నాయక్,నక్క వెంకటేశ్వర్లు, మోతిలాల్,మస్తాన్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వీరాంజనేయులు,కుర్ర అశోక్ నాయక్,పసుపులేటి అజయ్,మల్లిఖార్జున్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com